సోమవారం
22-12-2025
హైదరాబాద్ ప్రచురణ
సంపుటి : 10, సంచిక : 91
పేజీలు : 8, వెల: రూ.5.00
Simultaneously published from Hyderabad, Vijayawada, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam
www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

మాక్రాన్‌తో చర్చలకు పుతిన్ సిద్ధం

మాస్కో:
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శాంతి చర్చల విషయంలో సానుకూలంగా ఉన్నారని క్రెమ్లిన్ తెలిపింది. పరస్పర రాజకీయ ఉద్దేశం ఉన్నట్లయితే ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో చర్చలకు పుతిన్ సిద్ధమంటూ క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీనిని సానుకూలంగా పరిగణించవచ్చని అన్నారు. అయితే చర్చలకు పుతిన్ ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్లు ఫ్రెంచ్ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది. ఏయే షరతుల ఆధారంగా చర్చలు జరపాలో త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది.

'వీబీజీ రామ్‌జీ'కి రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ:
వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీజీ ఆర్‌ఏఎం జీ) బిల్లు-2025ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. గతంలో 100 రోజుల పనికి హామీ కల్పించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) స్థానంలో వీబీ-జీ ఆర్‌ఏఎం జీని మోదీ

- మిగతా 2 లో

16 ఎప్‌స్టీన్ ఫైళ్లు మాయం!

న్యూయార్క్:
రాజకీయ నాయకులు సహా అనేక మంది ప్రముఖుల గుట్టు బయట పెట్టిన ఎప్‌స్టీన్ ఫైళ్లు అమెరికాను కుదిపివేస్తున్నాయి. వీటిని న్యాయ శాఖ ఇటీవల విడుదల చేసింది. అయితే 16 ఫైళ్లు గుట్టు చప్పుడు కాకుండా మాయమైనట్లు తెలుస్తోంది. ఇదే అంశమై డెమొక్రాట్లు ఆరోపణలు చేశారు. మాయమైన ఫైళ్లలో అధ్యక్షుడు ట్రంప్ ఫోటోలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓ అమ్మాయితో ట్రంప్ ఉన్న ఆ ఫోటోకు సంబంధించిన 468 అనే నంబరుగల ఫైలు అదృశ్యమైనట్లు తెలిపారు. ఇలా

- మిగతా 2 లో

దక్షిణాఫ్రికాలో కాల్పులు... 9 మంది మృతి

జొహన్నెస్‌బర్గ్:
దక్షిణాఫ్రికాలో ఓ సాయుధుడు రెచ్చిపోయాడు. విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 12 మంది గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. రాజధాని జొహన్నెస్‌బర్గ్ శివార్లలోని బెకర్స్‌డాల్ టౌన్‌షిప్‌లో ఈ దారుణం ఆదివారం జరిగింది. కాల్పుల శబ్దాలకు ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ దాడికి కారణం తెలియలేదని పోలీసులు

- మిగతా 2 లో

రైల్వే చార్జీల బాదుడు

26 నుంచి అమల్లోకి

న్యూఢిల్లీ:
అధిక ధరలతో సతమతమవుతున్న పేదలు, మధ్య తరగతి ప్రజలపై మరో భారం మోపేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమైంది. ఆదాయం సముచితంగా లేక, ఖర్చులు పెరిగి, కష్టం మీద బతుకు బండి లాగుతున్న ప్రజల జేబుకు మరో చిల్లు పడబోతోంది. రైల్వే ప్రయాణం సైతం మరింత ప్రియంగా మారిపోతోంది. ఈ ఏడాది జులైలో రైలు టికెట్ ధరలను పెంచిన రైల్వేశాఖ ఇప్పుడు మళ్లీ చార్జీలు పెంచబోతోంది. ఈనెల 26 నుంచి కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయని భారతీయ రైల్వేశాఖ ప్రకటించింది. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని రైల్వే శాఖ పేర్కొంది. అయితే. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీల కంటే తక్కువ దూరానికి చార్జీలు పెంచలేదు. దూరం పెరిగితే కిలోమీటరకు పైసా చొప్పున ఆర్డినరీ క్లాస్ టికెట్ ధరను పెంచింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఏసీ, నాన్-ఏసీ రైళ్ల టికెట్ ధరలపై కిలోమీటరకు రెండు పైసలు చొప్పున పెంచింది. నాన్-ఏసీ రైళ్లలో 500 కి.మీల దూరానికి రూ.10 అదనంగా ప్రయాణికులు చెల్లించాల్సి ఉంటుంది. సబర్బన్ రైళ్ల మంత్రీ సిజన్ టికెట్ల చార్జీలు పెంచడం లేదని రైల్వేశాఖ వెల్లడించింది. ఇలా చార్జీలు పెంచడం ద్వారా 2026, మార్చి 31 నాటికి రైల్వేకు అదనంగా రూ.600 కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జులైలో పెంచిన చార్జీలతో ఇప్పటివరకు రూ.700 కోట్ల ఆదాయం వచ్చిందని రైల్వేశాఖ తెలిపింది. దూర ప్రాంతాల ప్రయాణికులకు తప్ప రోజువారీ, తక్కువ దూరం ప్రయాణికులపై కొత్త చార్జీల ప్రభావం ఉండదని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. కార్యకలాపాల ఖర్చులు బ్యాలెన్స్ చేసుకుంటూ ఎక్కువ మంది ప్రయాణికులకు సరసమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. ఇటీవల కాలంలో నిర్వహణ వ్యయం గణనీయంగా పెరిగిందని, కార్మికశక్తి వ్యయం రూ.1,15 లక్షల కోట్లకు, పింఛన్ వ్యయం రూ.60వేల కోట్లకు చేరుకుందని రైల్వే తెలిపింది. 2024-25లో మొత్తం ఖర్చు రూ.2.63 లక్షలకోట్లు అయిందని వెల్లడించింది.

అణచివేత, అన్యాయం, దోపిడీని

ప్రతిఘటిద్దాం

ప్రజలకు భరోసా ఎర్ర జెండా

సీపీఐ ఎంపీ సంతోశ్ కుమార్

చత్తీస్‌గఢ్‌లో ఘనంగా శతాబ్ది వేడుక

జగదల్‌పూర్‌లో అరుణ ర్యాలీ- బహిరంగ సభ

జగదల్‌పూర్:
'అణచివేతను ప్రతిఘటిద్దాం... దోపిడీని అడ్డుకుందాం... అన్యాయాన్ని ఎదిరిద్దాం' అంటూ చత్తీస్‌గఢ్ వేదికగా సీపీఐ పిలుపునిచ్చింది. ఎప్పుడు ఎక్కడ అన్యాయం జరిగినా ఎర్ర జెండా అండగా నిలుస్తుందని వక్తలు నొక్కిచెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు సీపీఐ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని, నిబద్ధతతో ముందుకు సాగుతోందని వక్కాణించారు. సీపీఐ శతాబ్ది ఉత్సవంలో భాగంగా చత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్ అరుణశోభను సంతరించుకుంది. ఎర్ర జెండాలతో భారీ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ జరిగాయి. సీపీఐ కార్యదర్శి, ఎంపీ పి.సంతోశ్ కుమార్, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కార్యదర్శి కె.సజీతో పాటు అనేక మంది అగ్రస్థాయి నాయకులు ప్రసంగించారు. నక్సలిజంపై పోరు నెపంతో అమాయక గిరిజనులను లక్ష్యం చేసుకుంటున్నారని, ఆపరేషన్ కగార్ పేరిట మారణహోమం సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామిక హక్కులు, జీవనోపాధులు, గౌరవ జీవితానికి ఉన్న హామీని అణచివేస్తుండటంపై రాజీ లేని పోరాటం చేస్తామని ప్రకటించారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సావాన్ని పురస్కారించుకొని జగదల్‌పూర్‌లో అరుణ పతకాలతో సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. గిరిజనులు, గిరిజనయేతరులు భుజం భుజం కలిపి ముందుకు సాగారు. ఎర్ర జెండాలు చేబూని కదం

- మిగతా 2 లో

'మహాలక్ష్మి'తో ఆర్టీసీ లాభాల బాట

- 255 కోట్ల ఉచిత ప్రయాణాలు
- హైదరాబాద్‌కు త్వరలో 2,800 ఎలక్ట్రిక్ బస్‌లు
- మహిళా సాధికారత దిశగా అడుగులు: భట్టి

విశాలాంధ్ర - హైదరాబాద్:
మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ సంస్థ లాభాలబాట పట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో ఆదివారం ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. భట్టి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హాస్టళ్ల విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి బిల్లులను చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ బలోపేతం ... కార్మికులను ఆదుకునేందుకు కీలకమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆడబిడ్డలకు బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లభాల్లోకి వచ్చిందని అన్నారు. బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ ల అభివృద్ధికి మహిళలకు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటి వరకు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు

- మిగతా 2 లో

ప్రాజెక్టులపై ప్రజా ఉద్యమాలు

ప్రభుత్వాల తీరు ఎండగడతాం: కేసీఆర్

విశాలాంధ్ర-హైదరాబాద్:
తెలంగాణ ఏర్పడక ముందు రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి అలాగే వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటే తెలంగాణ, ప్రత్యేకించి పాలమూరు పాలిట పెనుశాపంగా మారిందని అన్నారు. ప్రధాన అజెండాగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ద్రోహంపైనే చర్చ జరిగింది. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరన్నారు. ఆ జిల్లా ప్రాజెక్టులకు 174 టీఎంసీలు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. 'పాలమూరు జిల్లాలో కృష్ణానది 300 కి.మీ ప్రవహిస్తోంది. ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయం వివరించా. బచావత్ ట్రైబ్యునల్ పంప కాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారు. 1974లో బచావత్ ట్రిబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించింది. కానీ, బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టుల పరిస్థితిపై పూర్తి అధ్యయనం చేశాం. పాలమూరు జిల్లాకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం. చంద్రబాబు పెండింగ్ పెట్టిన ప్రాజెక్టుల ను అభివృద్ధి పర్చాం. పాలమూరు జిల్లాలో ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాం. భూ గర్భజలాల ద్వారా మరో లక్షన్నర ఎకరాల ఆయకట్టు వచ్చింది. పాలమూరు జిల్లాకు 170 టీఎంసీలు తీసుకెళ్లాలన్నది బీఆర్ఎస్ సర్కారు వ్యూహం' అని వివరించారు. 'పాలమూరు

- మిగతా 2 లో

మావోయిస్టులను మట్టుబెడితే సిద్ధాంతాలు ఆగిపోవు

- అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుంది
- ఏపూరి బ్రహ్మంను మించిన కమ్యూనిస్టులు అరుదు: కూనంనేని

విశాలాంధ్ర- ఇల్లందు:
సమాజంలో అసమానతలు, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు సిద్ధాంతం బతికే ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పొరేట్ శక్తులకు అటవీ సంపద ధారాదత్తం చేసేందుకు కేంద్రం నడుం బిగించిందని అన్నారు. ఈ లక్ష్యం కోసమే మోదీ ప్రభుత్వం... ఏజెన్సీ ప్రాంతాలు, అడవులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో మావోయిస్టుల ఏరివేత చేపట్టిందన్నారు. వారిని చంపినంతమాత్రాన సిద్ధాంతాన్ని చంపలేరని స్పష్టం చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో ఏపూరి బ్రహ్మంను మించిన కమ్యూనిస్టులు చాలా అరుదుగా ఉంటారని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు నిలబడిన అసలైన కమ్యూనిస్టు

- మిగతా 2 లో

ఇదీ లోకం!

అంటే ఇన్నాళ్ళూ ఈయన మన భూములతోనూ, కోర్పరేట్లతోనూ బిజినెస్ చేసాడా ఏంది?

ఈడురాని అమ్మాయిలపై అఘాయిత్య తబ్సీళ్లు

ఆర్వీ రామారావ్

ఈడు రాని వేలాది మంది అమ్మాయిల లైంగిక పీడనకు కారకుడన ఎపిస్టీన్ ఫైళ్లు విడుదలయ్యాయి. దీనితో అమెరికాలో అల్లకల్లోలం చెలరేగింది. అమెరికా ఆత్మ క్షోభిస్తోంది. ఈడు రాని అమ్మాయిలతో కామకలాపాల వ్యవహారంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు కూడా సంబంధం ఉందన్న వార్తలు గుప్పుమన్నాయి. ట్రంప్ ఎపిస్టీన్ తీసుకొచ్చిన ఈడు రాని అమ్మాయిలతో గంటలకొద్దీ కాలక్షేపం చేశారన్న మాట వినిపిస్తోంది. మన దేశంలోని కొందరు ప్రముఖ నాయకుల పేర్లు కూడా ఈ వ్యవహారంలో ఉన్నాయంటున్నారు.

ఈ లైంగిక కాండకు సంబంధించి అనేక ఫోటోలు బయటకొచ్చాయి. కేవలం ఫోటోలు ఎవరి లైంగిక అపరాధాలకూ రుజువులు కాకపోవచ్చు. కానీ అనుమానాలకు ఆస్కారం మాత్రం ఉంటుంది. ప్రసిద్ధ భాషా శాస్త్రవేత్త నోం చాంస్కీ పేరు కూడా ఎపిస్టీన్ ఫైళ్లలో ఉంది. చాంస్కీ అంతర్జాతీయంగా ప్రఖ్యాతుడైన రాజకీయ విశ్లేషకుడు కూడా.

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు బిల్ గేట్స్ తో పాటు బ్రిటీష్ రాజ కుటుంబంలోని అనేక మంది పేర్లు ఈ నీలి క్రీడతో ముడిపడి ఉన్నాయి. బిల్ గేట్స్ ప్రభుత్వాలకే విరాళాలు ఇచ్చేంత సంపన్నుడు. దాత. ఈ ఆరోపణల గురించి బిల్ గేట్స్ ను అడిగితే ఇప్పటిదాకా ఉలుకూ పలుకూ లేదు.

ఈ అంశంపై అమెరికా పార్లమెంటులో పెద్ద దుమారం రేగింది. ఈ ఫైళ్లను బయటపెట్టాలని ఒత్తిడి చేశారు. ప్రతిపక్ష డెమొక్రాటిక్ పార్లమెంటు సభ్యులే కాకుండా అధికారంలో ఉన్న రిపబ్లికన్ పార్టీ ఎంపీలు కూడా గట్టిగా కోరారు. ఈ అంశంపై అమెరికా పార్లమెంట్ లో ఓటింగ్ జరిగితే 427 మంది ఫైళ్లు

టిప్పణి

బయట పెట్టడానికి అనుకూలంగా ఓట్లు వేశారు. ఒక్కరు మాత్రమే వ్యతిరేకించారు.

ఈ లైంగిక కుంభకోణానికి సంబంధించి తొలి విడతగా 70 ఫొటోలు బయటకొచ్చాయి. వివిధ దేశాల నుంచి అనేకమంది అమ్మాయిలను అపహరించో, బెదరించో, లొంగదీసుకునో ఈ కుంభకోణం నడిపారు. మొత్తం 95 వేల ఫొటోలు ఉన్నాయట. అవీ క్రమంగా విడుదల కావొచ్చు.

ఈ లైంగిక దాడికి గురైన వారి శరీరాల మీద రష్యా రచయిత వ్లాదిమిర్ నొబకోవ్ రాసిన నవలలోని పంక్తులు రాశారు. ఈడు రాని అమ్మాయిని వేధించడం గురించి నొబకోవ్ ఈ నవల రాశారు. రష్యా, మొరాకో, ఇటలీ, దక్షిణాఫ్రికా, ఉక్రేన్, లిథువేనియా నుంచి అపహరణకు గురైన అమ్మాయిల ప్రస్తావన క్రమంగా బయటకొస్తోంది.

గత జులైలో ఎపిస్టీన్ ఫైల్స్ కు సంబంధించి వాల్ స్ట్రీట్ జర్నల్ లో ఈ వార్త ప్రచురితం అయింది. అందులో ట్రంప్ పాత్ర గురించిన సమాచారమూ ఉంది. ట్రంప్ ఆ పత్రికపై పరువు నష్టం దావా కూడా వేశారు.

ఎపిస్టీన్ అప్పులిచ్చే మనిషి, ఆయనకు అత్యంత సంపన్నులతో, వివిధ దేశాల నాయకులతో సంబంధాలు ఉండేవి. ఆయన ఇచ్చే పార్టీలలో చాలా మంది ప్రముఖులు, సంపన్నులు, వివిధ దేశాల నేతలు పాల్గొనే వారు.

పత్రికా రచయిత్రి జూలీ కె.బ్రౌన్ ఏడాది పాటు పరిశోధించి మూడు విడతలుగా ఈ కుంభకోణాన్ని బయట పెట్టారు. తరవాత ఆమె ఈ వార్తా కథనాలను "పెర్వర్షన్ ఆఫ్ జస్టిస్" గ్రంథంగా కూడా ప్రచురించారు. ఆమె కథనాలన్నీ మియామీ హెరాల్డ్ పత్రికలో ప్రచురితం అయినాయి. ఇది 122 ఏళ్ల నాటి పత్రిక. దాదాపు 80 కథనాలను బ్రౌన్ ప్రచురించారు.

ఈ పత్రిక బ్రౌన్ కథనాల మీద లోతైన పరిశోధించి లైంగిక శోషణకు గురైన 80 మంది అమ్మాయిలను, మహిళలను గుర్తించింది. ఇందులో 60 మంది ఎక్కడ ఉంటారో కూడా కనిపెట్టారు. ఇందులో ఎనిమిది మంది తమను ఇంటర్వ్యూ చేయడానికి అంగీకరించారు. ఎపిస్టీన్ పథకంలో

- మిగతా 2 లో

హదీని బంగ్లాదేశ్ మరువదు: యూనస్

ధాకా: బంగ్లాదేశ్ రగిలిపోతోంది. ఇంక్విలాబ్ మంచో నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హదీ హత్య ఆ దేశంలో ఉద్రిక్తతలను మళ్లీ పెంచింది. ఇదే క్రమంలో భారత హై కమిషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. వీసా దరఖాస్తులను తాత్కాలికంగా నిలిపివేశారు. చిత్తాగాంగ్‌లోని అసిస్టెంట్ హై కమిషన్ ఆఫ్ ఇండియా వద్ద అల్లర్ల క్రమంలో ఈ మేరకు నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. హదీ అంత్యక్రియలకు వేలాది మంది హాజరయ్యారు. ఇందుకోసం భారీస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆపద్ధర్మ ప్రభుత్వాధినేత యూనస్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో హదీ పదిలమన్నారు. ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకెళతామని చెప్పారు. తుది వీడ్కోలు పలికేందుకు రాలేదు... బంగ్లాదేశ్ ఉన్నంత వరకు ఇక్కడి ప్రజల గుండెల్లో మీరు (హదీ) ఉంటారు. మీ మాట నెరవేరుస్తామని హామీనిస్తున్నా. బంగ్లాదేశ్ ప్రజలు మీ ఆదర్శాలను కొనసాగిస్తారు' అని యూనస్ తెలిపారు. ప్రపంచం ఎదుట బంగ్లాదేశ్ తలవంచదని తేల్చిచెప్పారు. షేక్ హసీనా ప్రభుత్వం గతేడాది విద్యార్థుల ఆందోళనతో కుప్పకూలింది. ఈ ఆందోళనల్లో హదీ కీలక పాత్ర పోషించాడు. అయితే ఈనెల ఆరంభంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయనపై దాడి చేశారు. చికిత్స పొందుతూ హదీ మరణించారు. దీంతో ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఇది ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం కట్టుదిట్టమైన భద్రత నడుమ హదీ అంత్యక్రియలు జరిగాయి. కాగా, అల్లర్లలో భాగంగా ఓ ఇంటికి నిప్పు పెట్టగా ఏడేళ్ల చిన్నారి సజీవ దహనమైంది. అలాగే మూక హత్యకు గురైన హిందూ కుర్రాడి వ్యవహారంలో ఇప్పటివరకు 10 మంది అరెస్టయ్యారు. వీరిలో ఏడుగురిని రాపిడ్ యాక్షన్ బెటాలియన్ అదుపులోకి తీసుకోగా, మిగతా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా యూనస్ ఒక ప్రకటన చేశారు. అనేక చోట్ల తనిఖీలు జరిపి 19-46 మధ్య వయస్సు ఉన్న 10 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

న్యాయ పోరాటానికి సిద్ధం కండి

దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టండి: ఇమ్రాన్ ఖాన్

ఇస్లామాబాద్: తోషాఖానా అవినీతి కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీకి 17 ఏళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెలువడటం సంచలనంగా మారింది. ఇదే క్రమంలో దేశవ్యాప్త ఆందోళనలకు ఇమ్రాన్ పిలుపునిచ్చారు. న్యాయ పోరాటానికి సిద్ధం కావాలన్నారు. 2023 ఆగస్టు నుంచి ఇమ్రాన్ జైల్లో ఉన్నారు. ఆయనకు 73 ఏళ్లు. మరో 17 ఏళ్ల శిక్ష అంటే ఇమ్రాన్ తన జీవిత కాలంలో జైలు నుంచి బయటకు రాలేరు. తాజా తీర్పు తర్వాత అడియాలా జైల్లో తన న్యాయవాదులతో ఇమ్రాన్ మాట్లాడారు. ఈ తీర్పును వ్యతిరేకించాలని, దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధం కావాలని తన మద్దతుదారులకు ఎక్స్ మాధ్యమంగా పిలుపునిచ్చారు. జైల్లో సామాజిక మాధ్యమాన్ని వినియోగించే అనుమతి లేని క్రమంలో న్యాయవాదులతో ఇమ్రాన్ సంభాషణను ఎవరూ పోస్టు చేశారన్నది చర్చకు దారితీసింది. కాగా, లాయర్లతో ఇమ్రాన్ ఇలా అన్నారు. 'వీధి పోరాటానికి సిద్ధం కావాలంటూ ఖైబర్ పక్తుంఖ్వా సీఎం సొహెయిల్ ఆఫ్రిదీకి సందేశం పంపాను. హక్కుల కోసం పోరాటంలో యావత్ దేశం పాల్గొనాలి. పోరాటం కూడా ఆరాధనే. పాకిస్థాన్‌కు నిజమైన స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం' అని ఇమ్రాన్ అన్నారు. ఇప్పుడు విధించిన శిక్ష తనకు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదని చెప్పారు. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేయాలని తన న్యాయ బృందానికి ఇమ్రాన్ ఖాన్ సూచించారు. గత మూడేళ్లుగా నిరాధార నిర్ణయాలు, శిక్షలు విధిస్తున్నట్లుగానే కొత్త శిక్ష విధించారని వ్యాఖ్యానించారు. ఆధారాలు లేకుండా, న్యాయపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా హడావిడిగా జడ్జి తీర్పు ఇచ్చారన్నారు.

న్యాయ పోరాటం పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ న్యాయవాదుల సంఘం ఇన్సాఫ్ లాయర్స్ ఫోరానికి అవసరమని ఇమ్రాన్ అన్నారు. న్యాయ వ్యవస్థ మాత్రమే ప్రజలను కాపాడగలదని, అది లేకపోతే ఆర్థిక పురోగతి, నైతికాభివృద్ధి అసాధ్యమని తెలిపారు. తన నిర్బంధాన్ని ప్రస్తావిస్తూ సైనిక ఉన్నతాధికారులను ఇమ్రాన్ నిందించారు. సైనికుల మద్దతు తనకున్నదన్నారు. ఏకాంతవాసంలో ఉంచుతూ తనను, తన భార్యను నిరంతరం మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. 'జైల్లో ప్రతి ఖైదీ టీవీ చూడొచ్చు కానీ నాకు, నా భార్యకు అందుకు అనుమతి లేదు. పుస్తకాలను, సమావేశాలను నిషేధించారు' అని ఇమ్రాన్ పేర్కొన్నారు.

మేడారం జాతరకు రండి

రాష్ట్రపతిని ఆహ్వానించిన మంత్రులు

విశాలాంధ్ర - హైదరాబాద్: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు... మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్... ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేడారం మహా జాతరకు రావాలంటూ ఆదివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. జాతర సంప్రదాయాలకు అనుగుణంగా సమ్మక్క తల్లి చీర, కంకణం, కండువ, బంగారాన్ని ఆమెకు అందించారు. సీతక్క ... మేడారం జాతర ఘనత, ఆదివాసీ సంస్కృతిలో అపూర్వ స్థానం, సమ్మక్క సారలమ్మ పోరాట చరిత్ర... త్యాగం, ప్రజల విశ్వాసం, భక్తి, మేడారం అభివృద్ధి పనులు తదితర విషయాలను రాష్ట్రపతికి వివరించారు. స్పందించిన రాష్ట్రపతి... జాతరకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. మంత్రులకు నూతన వస్త్రాలను బహూకరించి, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని రాష్ట్రపతి అభినందించారు .

యోగాతో మానసిక ఒత్తిడి అదుపు: ఉప రాష్ట్రపతి

విశాలాంధ్ర ప్రతినిధి - రంగారెడ్డి: మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం సరైన మార్గమని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ పేర్కొన్నారు. చేగూర్ కన్హా శాంతి వనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ... నేటి జీవనశైలిలో ప్రతిఒక్కరినీ వేధిస్తున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ధ్యానమే ప్రధాన మార్గమని తెలిపారు. ప్రశాంతత, చిత్త ఏకాగ్రత సాధించడంలో ధ్యానం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ధ్యాన సాధనల ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ధృతి శక్తి, స్మరణ శక్తి, మేధాశక్తి వికాసానికి యోగా ప్రక్రియలు ఎంతో ఉపకరిస్తాయని వివరించారు. అనంతరం శంషాబాద్ విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి డి.శ్రీధర్ బాబు, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, అడిషనల్ డీజీపీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్ ఉన్నారు.

గజాలో కొరవడిన ఆహార భద్రత

80 శాతం జనాభాలో పౌష్టికాహార లోపం: ఐరాస

గజాసిటీ: గజాలో ఆహార భద్రత కొరవడింది. 80 శాతం మంది జనాభా పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. ఇజ్రాయిల్ ఆంక్షలతో ఈ సంక్షోభం మరింత ముదిరే ప్రమాదమున్నట్లు ఐక్య రాజ్య సమితి (ఐరాస) హెచ్చరించింది. 2026, అక్టోబర్ నాటికి లక్ష మందికి పైగా పిల్లలు తీవ్రమైన పౌష్టికాహార లోపంతో బాధపడే అవకాశం ఉందని తెలిపింది. మానవతా సాయంపై ఇజ్రాయిల్ ఆంక్షలతో గజా పరిస్థితి మరింత క్షీణించినట్లు ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని నివారించడం కోసం మానవతా సాయాన్ని పెంచుకోవాలని యుఎన్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనా రెఫ్యూజీస్ ఇన్ ది నియర్ ఈస్ట్ కమిషనర్ జనరల్ ఫిలిప్ లాజారిని సూచించారు. సాయం కంటే అవసరాలు పెరుగుతున్నాయని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇది ప్రస్తుత మానవతా సాయ అసమర్థతను ఎత్తి చూపుతోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత పంపిణీలో స్వల్ప మెరుగుదల ఉన్నప్పటికీ, నవంబరులో 67 శాతం గృహాలకు ఆహారం - రొట్టెలు అందాయని, ప్రాథమిక మనుగడ అవసరాలు మాత్రమే తీరే పరిస్థితి ఉన్నదని ఆయన వెల్లడించారు. గజా జనాభాలో పావు వంతు అంటే ఐదు లక్షల మంది కరువు పీడిత ప్రాంతాల్లో ఉన్నట్లు ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ క్లాసిఫికేషన్ (ఐపీసీ) ఆగస్టులో నివేదించింది. ఇజ్రాయిల్ మానవతా ఆంక్షలు, 7,30,000 మంది స్థానభ్రంశం, 96 శాతం వ్యవసాయ భూమి నాశనం కావడం వంటివి ఇందుకు దారితీసినట్లు వెల్లడించింది. వాణిజ్యం, సహకారం లేకపోతే కరువు శాశ్వతమవుతుందని ఐరాసతో పాటు స్వచ్ఛంధ సంస్థలు హెచ్చరికలు చేశాయి.

అణచివేత, అన్యాయం, దోపిడీని ప్రతిఘటిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

తొక్కారు. కేంద్రంతో పాటు రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాలకు సవాల్ విసిరారు. జల్, జంగిల్, జమీన్‌ను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్న చత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ర్యాలీ సందర్భంగా పాలకులపై తమ ఆగ్రహాన్ని, భవిష్యత్‌పై తమ ఆశలు-ఆకాంక్షలను రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేశారు. కాగా, ప్రజల పక్షాన అనేక పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలతో సీపీఐ 100 ఏళ్ల గడిపింది. భవిష్యత్తులోనూ ప్రజా హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగిస్తుందని సీపీఐ నాయకులు ఉద్ఘాటించారు. పార్టీకి గణనీయమైన సేవలు అందించిన సీనియర్లను ఈ సందర్భంగా సన్మానించారు.

'వీబీజీ రామ్‌జీ'కి రాష్ట్రపతి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం తీసుకొచ్చింది. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించినా, నిరసనలు చేపట్టినాగానీ ప్రభుత్వం ఏకపక్షంగా ఈ బిల్లును ఆమోదించింది. ఇప్పుడు రాష్ట్రపతి ఆమోదంతో వీబీ-జీ ఆర్‌ఏఎం జీ చట్ట రూపం దాల్చింది. హడావుడిగా బిల్లు ఆమోదించారని, ఇది అప్రజాస్వామికమని విపక్షాలు అభ్యంతరం తెలిపారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ రద్దు సరికాదన్నారు. పార్లమెంటు లోపల, బయట ఆందోళనలు నిర్వహించారు. లోక్‌సభలో పోడియం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించిపారేశారు. అయినాగానీ కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా ముందుకెళ్లింది. కొత్త బిల్లును సమర్థించుకున్నది. రూ.10-11 లక్షల కోట్లను కూలీ కోసం ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారు చేశామని కేంద్రమంత్రి చౌహాన్ వివరణ ఇచ్చారు. కాగా, గతంలో ఉపాధి హామీకి సంబంధించి కేంద్రమే నిధులు సమకూర్చేది కానీ ఇప్పుడు 60:40 చొప్పున కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకోవాల్సి ఉంటుంది. నీటి భద్రత, కీలక గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి సంబంధిత ఆస్తులు, వాతామరణం వంటి నాలుగు అంశాలు ఆధారంగా ఉపాధిని నిర్ణయించేలా కొత్త చట్టం ఉన్నది. వికసిత్ భారత్-2047 లక్ష్యానికి అనుగుణంగా నూతన చట్టమున్నట్లు సర్కారు చెప్పుకుంటోంది. ఇదిలావుంటే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు అనేక మంది ప్రతిపక్ష నాయకులు మహాత్మా గాంధీ పేరు తొలగింపుతో పాటు ఉపాధి హక్కును నీరుగార్చడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. దీనిని రద్దు చేసేంత వరకు పోరాడతామని తేల్చిచెప్పారు.

16 ఎప్‌స్టీన్ ఫైళ్లు మాయం!

(మొదటిపేజీ తరువాయి)

16 ఫైళ్లు న్యాయశాఖ వెబ్‌పేజీ నుంచి ఎటువంటి వివరణ లేకుండా కనుమరుగయ్యాయని హౌస్ ఓవర్‌సైట్ కమిటీలోని డెమొక్రాట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. 'ఎప్‌స్టీన్ ఫైళ్లలో డొనాల్డ్ ట్రంప్ ఫోటో ఉన్న 468 నంబరు ఫైలు న్యాయశాఖ విడుదల చేసిన తాజా ఫైళ్లలో లేదు. దీనిని ఉద్దేశపూర్వకంగా తొలగించారు' అని డెమొక్రాట్లు ఆరోపించారు. ఇదే అంశమై అటార్నీ జనరల్‌ను ఓవర్‌సైట్ కమిటీ ప్రశ్నించింది. (అటార్నీ జనరల్ పామ్ బాండి) ఇది నిజమేనా? ఇంకా ఏయే విషయాలు దాచిపెట్టారు? అమెరికా ప్రజలకు, మాకు పారదర్శకత అవసరం'అని పేర్కొంది. న్యాయశాఖ తాజా ఫైళ్లలో ఫోటోలు, మెయిల్స్, ఆడియో రికార్డింగ్‌లు, అనేక సంవత్సరాల పరిశీలనలో సేకరించిన దర్యాప్తు సామగ్రి ఉన్నాయి. ఆన్‌లైన్‌లో పెట్టిన 24 గంటల్లోనే 16 ఫైళ్లు మాయమయ్యాయి. ఇందులో ట్రంప్, ఆయన భార్య మెలానియా, ఎప్‌స్టీన్, అతడి సన్నిహితులు గిస్లైన్ మాక్స్‌వెల్‌తో దిగిన ఫోటో ఉంది. అలాగే, మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, వాణిజ్య శాఖ మాజీ మంత్రి ల్యారీ సమ్మర్స్, ఆరోగ్య మంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్, అమెరికాలో బ్రిటన్ మాజీ రాయబారి పీటర్ మాండెల్సన్, ఇజ్రాయిల్ మాజీ ప్రధాని ఎహూద్ బరాక్, న్యూ మెక్సికో గవర్నర్ బిల్ రిచర్డ్‌సన్, అమెరికా సెనేట్ నేత జార్జ్ మిచెల్, కుబేరులు ఎలాన్ మస్క్, బిల్ గేట్స్, రైడ్ హాఫ్‌మన్, పీటర్ థెయిల్ తదితరులున్నారు.

దక్షిణాఫ్రికాలో కాల్పులు... 9 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈనెల 6న ప్రిటోరియా సమీంలో కూడా కాల్పులు చోటు చేసుకొన్నాయి. మూడేళ్ల చిన్నారితో సహా అనేక మంది ప్రాణాలు కోల్పోయారు.

'ఉపాధి' ప్రాథమిక స్వభావం మారిపోయింది

- వీబీ జీ రామ్ జీ బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఆందోళన
- కాంగ్రెస్ నేత జైరాం రమేశ్

న్యూఢిల్లీ: గ్రామీణ పేదలకు ఉపాధి హామీ కల్పించే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కు చెందిన ప్రాథమిక స్వభావం మారిపోయిందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ ఆదివారం తెలిపారు. పార్లమెంటులో ఆమోదించబడిన రోజ్‌గార్, అజీవిక మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ-రామ్-జీ) బిల్లుకు వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాలలో దేశ వ్యాప్తంగా ఉద్యమానికి కార్యాచరణ ప్రణాళికను డిసెంబరు 27న జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఖరారు చేస్తుందని ఆయన ప్రకటించారు. ఏఎన్‌ఐ వార్తా సంస్థతో జైరాం రమేశ్ మాట్లాడుతూ కొత్త చట్టం సమాజంలోని గ్రామీణ, అణగారిన, దోపిడీకి గురైన వర్గాల నుంచి ఉపాధి అవకాశాలను తీసివేసిందని అన్నారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ ప్రాథమిక స్వరూపం మార్చబడిందని తెలిపారు. ఉపాధి కల్పించడం, స్థిరమైన జీవనోపాధిని నిర్ధారించడానికి ఉపాధి ద్వారా స్థానిక మౌలిక సదుపాయాలను సృష్టించడం, గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్ణయం తీసుకోవడం అనే మూడు కీలక సూత్రాలపై ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ ఆధారపడి ఉందని ఆయన వివరించారు. 'గతంలో దీనిని గ్రామ పంచాయతీ నిర్ణయించేది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎవరికి, ఎక్కడ, ఎప్పుడు ఉపాధి కల్పించాలో నిర్ణయిస్తుంది' అని చెప్పారు. బీజేపీ సైద్ధాంతిక పక్షపాతంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. 'వారు మహాత్మా గాంధీ పేరును ద్వేషిస్తారు. కాంగ్రెస్ పాలనలో చేసిన చట్టాలను వారు ద్వేషిస్తారు. వారు దీన్ని ఎందుకు తొందరపడి చేశారో నాకు అర్థం కాలేదు' అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించకుండా చట్టం రూపొందించబడిందని, ఈ చర్య రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీస్తుందని తెలిపారు. 'పార్లమెంటుపై బుల్డోజర్‌ను నడిపారని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ చేసిన ప్రకటన సరైనది' అని అన్నారు. ఇంకా పార్లమెంటరీ ప్రక్రియలో పార్టీ తన అభ్యంతరాలను లేవనెత్తిందని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. 'మేము సమస్యలను లేవనెత్తాము. పార్లమెంటులో ప్రశ్నలు అడిగాము. చర్చలో పాల్గొన్నాము. అభ్యంతరాలను లేవనెత్తాము. మా ఆందోళనలు, అభ్యంతరాలన్నింటినీ మేము వివరంగా సమర్పించాము' అని తెలిపారు. కొత్త బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా ఆందోళనను ప్రారంభించడానికి సిద్ధమవుతోందని జైరాం రమేశ్ పేర్కొంటూ, 27న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుందని, అక్కడ పార్టీ ప్రతిపాదిత ఉద్యమం స్వభావాన్ని చర్చిస్తుందని అన్నారు. 'ఈ అంశంపై ఎలాంటి ప్రజా ఉద్యమం ప్రారంభించబడుతుందో మేము చర్చిస్తాము. ఒక కార్యాచరణ ప్రణాళిక కచ్చితంగా ఉద్భవిస్తుంది. ఇది అన్ని రాష్ట్రాలలో జాతీయ ఉద్యమం అవుతుంది' అని చెప్పారు. 'ఒకవైపు, ప్రధాన మంత్రి గ్రామ పంచాయతీ గురించి మాట్లాడుతారు. కానీ కేంద్రీకరణకు సంబంధించి వారు ఆచరణలో ఏమి చేస్తారు? వారి మాటలకు, వారి చర్యలకు మధ్య చాలా తేడా ఉంది' అని అన్నారు.

ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌ఓలే వెన్నెముక

ఎస్ఐఆర్‌లో తెలంగాణ దేశానికి మార్గదర్శకం: సీఈసీ జ్ఞానేశ్

విశాలాంధ్ర - హైదరాబాద్: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) విషయంలో తెలంగాణ దేశమంతటికి మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. బీహార్‌లో విజయవంతంగా పూర్తయిన ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రమాణంగా తీసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌ఓలే వెన్నెముక అన్నారు. వారి నిబద్ధత, కృషిపైనే ఓటర్ల జాబితా శుద్ధి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రపంచం మొత్తం భారతదేశం ఎన్నికలను ఎలా నిర్వహిస్తుందో తెలుసుకోవాలనే ఆసక్తితో గమనిస్తోందని వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ లోపాలు లేకుండా పూర్తయిందని సీఈసీ తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఈ మొత్తం ప్రక్రియలో ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాకపోవడం, రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం లేకపోవడం విశేషమని చెప్పారు. ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌ఓలను అభినందించారు. సమగ్ర ఓటర్ల జాబితా శుద్ధి పూర్తయిన తర్వాత రాష్ట్రంలో ఎన్నికల పరిపాలన ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని పేర్కొన్నారు. భారతదేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టాల ప్రకారమే నిర్వహించబడుతున్నాయని, ఎన్నికల చట్టాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిందేనని సీఈసీ స్పష్టం చేశారు. దేశంలో 28 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్ర పాలిత ప్రాంతాల్లో కలిపి 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. తొలుత రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి... తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కీలక గణాంకాలను ఆయనకు వివరించారు. మొత్తం ఓటర్ల సంఖ్య, జిల్లాలు, ఎమ్మెల్యే... ఎంపీ నియోజకవర్గాలు తదితర వివరాలను ఆయన ప్రస్తావించారు.అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మహాలక్ష్మి'తో ఆర్టీసీ లాభాల బాట

(మొదటిపేజీ తరువాయి)

జరిగాయన్నారు. మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీలో పీఎఫ్ బకాయిలు రూ. 1,400 కోట్లు ఉండగా... రెండేళ్లలో వాటిని రూ. 660 కోట్లకు తగ్గించినట్లు వివరించారు. సీసీఎస్ బకాయిలు రూ.600 కోట్ల నుంచి రూ.373 కోట్లకు తగ్గించినట్లు తెలిపారు. ఆర్టీసీలో పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని వీటికి చార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. నిజామాబాద్, వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని చెప్పారు. పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫామ్, బుక్స్, షూస్ పంపిణీ చేయాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాను ఆదేశించారు. నాయి బ్రాహ్మణ, రజక సంఘాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్తుకు సంబంధించిన బకాయిలు లేకుండా చూడాలన్నారు. విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, దీనిలో భాగంగానే వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసినట్టు చెప్పారు. గీత వృత్తిదారుల రక్షణకు ఇప్పటి వరకు 30 వేల కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టుల నియామకాలకు అనుమతి ఇవ్వాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. మార్చి, 2026 వరకు 3,233 కండక్టర్ పోస్టులు అవసరం ఉండగా తాత్కాలికంగా నియామకాలు జరపడంతో పాటు 50 శాతం రెగ్యులర్ నియామకాలకు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పోస్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్‌ల జారిలో ఇబ్బందులు తేలెత్తకుండా యూజర్ ఛార్జీలకు అనుమతి ఇవ్వాలన్నారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, సైదులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై ప్రజా ఉద్యమాలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో చెరువుల లెక్కలు తీసి కేంద్రానికి సమర్పించాం. చంద్రబాబు మాటలు విని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. మొదటి నుంచి మాకు శనిలా దాపురించింది. ఎంత చాతగాని ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులను కొనసాగించాలి కదా. రెండేళ్లయినా పాలమూరు ప్రాజెక్టులో తట్టెడు మట్టయినా తీయలేదు. ఎంత సేపూ భూములు అమ్ముకుందామనే యావలోనే ఉంటే ఎలా' అని కేసీఆర్ నిలదీశారు. 'రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని ప్రభుత్వం ఇది. కేవలం 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల మధ్య ఎండగడతాం. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామ గ్రామాన ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం.. సభలకు తానూ వస్తా. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చాం. ఇకపై మౌనంగా ఉండేది లేదు.. పాలమూరుపై కేంద్రాన్ని ఎండగడతాం... పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటే... మేమైనా పూనుకోవాలి కదా. కళ్లముందే ఇంత మోసం జరుగుతుంటే కేసీఆర్ మౌనంగా ఉంటారా... అందుకే తానే స్వయంగా రంగంలోకి దిగాలని నిర్ణయం తీసుకున్నా. తెలంగాణ కోసం ఎందాకైనా పోరాడతాం... కాంగ్రెస్... సర్వభ్రష్ట ప్రభుత్వం' అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

మావోయిస్టులను మట్టుబెడితే సిద్ధాంతాలు ఆగిపోవు

(మొదటిపేజీ తరువాయి)

ఏపూరి అని కొనియాడారు. స్థానిక జేకే కాలనీ వద్ద ఏపూరి మొదటి వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన స్థూపాన్ని ఆదివారం కూనంనేని ఆవిష్కరించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే సారయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు ప్రాంతంలో కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని విస్తరించేందుకు బ్రహ్మం నిరంతర శ్రమ, పట్టుదలతో సైనికుడిలా పని చేశారని గుర్తు చేశారు. ఆయన ఒక స్పష్టమైన లక్ష్యం, పోరాట పటిమ కలిగిన నాయకుడన్నారు. తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతతో పనిచేశారని అన్నారు. కార్మిక వర్గానికి అండగా ఉన్నది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. 2026, మార్చి 31 లోపు మావోయిస్టు లను అంతం చేస్తానని ప్రకటించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా మారాడని విమర్శించారు. కేవలం మావోయిస్టులను మాత్రమే చంపగలరని సిద్ధాంతాలను, మావోయిజాన్ని ఎన్నటికీ చంపలేదని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నప్పుడే కమ్యూనిస్టు ఉనికిని ప్రజల్లో ఉంటుందని కూనంనేని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు మాత్రమే పేద ప్రజల కోసం పోరాడి వారి హక్కులను కాపాడగలన్నారు. ఆదర్శ కమ్యూనిస్టుల పోరాట చరిత్ర యువతరానికి, భావితరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్మికులను మోసం చేస్తుందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో అరాచక శక్తులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సీపీఐ జాతీయ సమితి సభ్యుడు హేమంతరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయ పార్థసారథి, రాష్ట్ర నాయకులు పోటు కళావతి, ఏపూరి లతా దేవి, ముత్యాల విశ్వనాథం, తాటి వెంకటేశ్వరరావు, సింగు నరసింహారావు, మిరియాల రంగయ్య, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాసరావు, నజీర్ అహ్మద్, దాసరి రాజారాం, కమటం చంద్రకళ పాల్గొన్నారు.

ఈడురాని అమ్మాయిలపై అఘాయిత్య తబ్సీళ్లు

(మొదటిపేజీ తరువాయి)

లైంగిక దాడికి గురైన వారిలో ఇప్పుడు కొందరు తల్లులయ్యారు. కొందరు పెళ్లిళ్లు చేసుకున్నారు. కొందరు నర్సులుగా, బార్ టెండర్లుగా, స్థిరాస్తి వ్యాపారులుగా, కేశాలంకార నిపుణులుగా, ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. అందులో ఒకరు హాలీవుడ్ నటిగా ఉన్నారు.

ఈ పీడనకు గురైన వారిలో చాలా మంది భయం గుప్పిట్లో ఉండిపోయారు. కొందరు మానసికంగా కుంగి పోయారు. కొందరు జైలు శిక్షలు కూడా అనుభవించారు. మియామీ హెరాల్డ్ కోర్టు పత్రాలను, కోర్టు కేసులను, సాక్ష్యం చెప్పిన వారిని, ఇటీవలే విడుదలైన ఎఫ్.బి.ఐ. పత్రాలను పరిశీలించి ఈ కథనాలు రాసింది.

ఎపిస్టీన్ ను 2008లో అరెస్టు చేశారు. 2009లో విడుదలయ్యాడు. 2019 జులైలో ఆయనకు ఈడు రాని అమ్మాయిలను లైంగికంగా వేధించినందుకు జైలు శిక్ష పడింది. నెల రోజుల తరవాత ఆయన ఆత్మ హత్య చేసుకున్నాడంటున్నారు. అయితే ఇది ఆత్మ హత్యా లేక హత్యకు గురయ్యాడా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి.

అలెగ్జాండర్ అకోస్టా అనే అమెరికా మంత్రి ఎపిస్టీన్ తో లోపాయికారీ ఒప్పందం కుదురుచుకుని ఆయనను కాపాడే ప్రయత్నం చేశారంటున్నారు. అది నిజమో కాదోగానీ తరవాత అకోస్టా రాజీనామా చేశారు. 2010లో ఎపిస్టీన్ పై అనేక మంది మహిళలు కేసులు దాఖలు చేశారు. సంపద ఉన్న వాడు కనక సునాయాసంగా బయట పడ్డాడు. 2015లో ఆయన మీద మరో కేసు దాఖలైంది.

ట్రంప్ కు ఎలాన్ మస్క్ కు మధ్య స్పర్థలు చెలరేగినప్పుడు ఎపిస్టీన్ ఫైల్స్ ను బయట పెడ్తానని మస్క్ బెదిరించిన అంశం గుర్తుండే ఉంటుంది.

ఎపిస్టీన్ ఫైల్స్ కు సంబంధం లేకపోయినా మన దేశంలో అమ్మాయిలు మాయమై పోవడాన్ని గురించి తెలుసుకోవాల్సి ఉంది. 2023 జనవరి నుంచి జనవరి 2025 మధ్యలో మధ్య ప్రదేశ్ లో 23 వేల మంది అమ్మాయిలు, మహిళలు కనిపించకుండా పోయారు. మధ్యప్రదేశ్ లో ప్రతి రెండు గంటలకు ముగ్గురు మహిళలు ఆచూకీ లేకుండా పోతున్నారు. అంటే సగటున 43 మంది మహిళలు పత్తా లేకుండా పోతున్నారు. 2019 2021 మధ్య 13,078 మంది మహిళలు ఆచూకీ లేకుండా పోయారు. మొత్తం మీద మూడేళ్లలో 13 లక్షల మంది అమ్మాయిలు మాయమయ్యారు.

ఈ సందర్భంగానే తాజాగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా. మోహన్ యాదవ్ జారీ చేసిన ఆదేశాన్ని గమనించాలి. అసత్య ప్రచారం చేసే యూట్యూబర్లపై కఠిన చర్య తీసుకోవాలని ఆయన పోలీసు డైరెక్టర్ జనరల్ ను ఆదేశించారు. అసత్య ప్రచారం చేసే యూట్యూబర్ల మీద చర్య తీసుకోవడం సబబే కావొచ్చు. కానీ నిత్యం అబద్ధాలాడే బడా నాయకులపై ఏం చర్య తీసుకుంటున్నాయి?

చచ్చినా సత్యం గోదీ మీడియా ద్వారా బయటకు పొక్కదు. సత్యాన్ని బయట పెట్టేది యూట్యూబర్లే. అసత్య ప్రచారం చేస్తే ప్రభుత్వాలు ఖండన ఇవ్వొచ్చు. తమ వాదన చెప్పొచ్చు. ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేయడం, తీవ్ర చర్యలు తీసుకోవడం విచిత్రమే.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర ప్రతినిధి–పెద్దపల్లి,సింగరేణి: జనవరి 18న ఖమ్మంలో జరిగే శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రజలను కోరారు. ఆది వారం గోదావరిఖనిలో భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ రామగుండం నగర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు,ప్రజలు తరలి రావాలని ఆయన కోరారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో ఉన్న సమస్యలను తీసుకొని ఆయా డివిజన్లోని ప్రజలను కలుపుకొని పోరాటాల నిర్వహించాలని తద్వారా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల ఆదరణ లభిస్తుందని అన్నారు. ఈ సమావేశం లో సిపిఐ నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్,మద్ది ఎల్లా గౌడ్ ,నగర కార్యదర్శి ,కె కనకరాజ్ లు మాట్లాడారు. తాళ్ళ పెల్లి మల్లయ్య,మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం

విశాలాంధ్ర తొర్రూరు: పంచాయతీ ఎన్నికల్లో రెండేళ్ల ప్రజాపాలనకు పట్టం కడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా తీర్పును ఇచ్చారని డిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా తొర్రూరు మండల ఇన్చార్జ్ ఎర్రం రాజు పార్టీని వీడి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి నాయకులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను రెఫరెండం అన్నారని, మహానగరంలో జరిగిన రెండు ఉపఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని గౌరవించి అధిక స్థానాలు కట్టబెట్టారన్నారు. ప్రజా ప్రభుత్వం.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేర్చడంతో పాటు ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందిస్తోందన్నారు.ఇప్పుడు ఏ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిచి తీరుతుందని స్పష్టం చేశారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పెద్ద సంఖ్యలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డాక్టర్ పి. సోమేశ్వరరావు,గంజి దేవేందర్ రెడ్డి, కంటే పాలెం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోకాటి వెంకన్న, గ్రామ నాయకులు ఉపేందర్, మందపురి కుమారస్వామి, ఎనగందుల శ్రీనివాస్, మస్తాన్, గోనె ప్రవీణ్, మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పశువులు తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

విశాలాంధ్ర–ములుగు జిల్లా బ్యూరో : ఏటూరునాగారం వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముల్లకట్ట వైపు నుండి ఒక బొలెరో ట్రాలీ వాహనం నం TS04UB 7686 వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో నాలుగు ఎద్దులు, మూడు కోడలు పరిమితికి మించి ఒకదానిపై ఒకటి ఎక్కించి, వాటికి నీరు, ఆహారం ఇవ్వకుండా తరలించుచుండగా పశువుల వ్యాపారైన ఎండి సమీర్, ట్రాలీ ఓనర్ తప్పట్ల రఘుపతి, ట్రాలీ డ్రైవర్ బోడా అంజన్ కుమార్‌లపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏటూరునాగారం ఎస్సై తెలిపారు.

నేడు సర్పంచుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని 41 గ్రామపంచాయతీలో జరిగిన స్థానిక ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకు ప్రమాణ స్వీకారాలను ఘనంగా జరిగేటట్టు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు చేశారు. గ్రామపంచాయతీలకు రంగుల అద్ది విద్యుత్ కాంతులతో శోభయమానంగా వెలుగొంది తినడం చూపరులను ఆకర్షించింది.ప్రత్యేక ఆకర్షణగా నేడు జరగబోయే ప్రమాణస్వీకారానికి ఆ గ్రామంలో ఉన్నటువంటి గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తండాలుగా రాబోతున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

24న గట్టమ్మ దేవస్థానం వేలం

విశాలాంధ్ర–ములుగు జిల్లా బ్యూరో: గట్టమ్మ దేవస్థానం, జాకారం గ్రామం, ములుగులో 2026 మేడారం జాతర సందర్భంగా 24న బుధవారం ఉదయం 10:00 గంటలకు కొబ్బరికాయలు, పసుపు కుంకుమ, వివిధ అంశాల పై (వివిధ దుకాణములు నడుపుకోను హక్కు లకు గాను)వేలములు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణం నందు నిర్వహించబడునని దేవస్థానం కార్యనిర్వా హాధికారి బిల్ల శ్రీనివాస్ తెలిపారు. సకాలంలో పాటదారులు పాల్గొనగలరని పేర్కొన్నారు

'మీ డబ్బు , మీ హక్కు' పై ప్రత్యేక అవగాహనా సదస్సు

విశాలాంధ్ర–ములుగు జిల్లా బ్యూరో: 10 సంవత్సరాల నుండి ఆయా ఖాతాలలోనే ఉండి ఇప్పటివరకు విడిపించని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థికపరమైన ఆస్తులు (సొమ్ము) సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమము ఈ నెల 31 వరకు కొనసాగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ తెలిపారు. 10 సంవత్సరాలు ఆ పైన క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, ఇన్సూరెన్స్ ఖాతాలు , తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ , సెబీ,ఐఆర్డిఏ, బాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని,ఇందులో బాగంగా ఈ నెల 23 వ తారీకున (మంగళవారం) జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం నిర్వహించనట్లు ఎల్ డి ఎం తెలిపారు. ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ , భీమా సంస్థని , సంప్రదించి సలహాలు తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కొత్తగూడెం : జిల్లా క్రీడాకారులు సాధించిన పథకాలు, విజయాలు మనకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ చాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తు కొనియాడారు. అలాగే అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహిధర్‌లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. కోచ్ ల నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ (ఎస్ జి ఎఫ్) టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమన్నారు. కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 కుటుంబాలు

విశాలాంధ్ర – చర్ల : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజారాజ్యకపాలనలో సంక్షేమ పథకాలు ప్రజల కష్టాలు తీరుస్తున్నాయని, ఆర్థికంగా జీవితాలలో స్థిరం చేస్తున్నాయని డిసిసి అధ్యక్షురాలు చోట దేవి ప్రసన్న అన్నారు. చర్ల మండల పరిధిలోని సత్యనారాయణ పురం గ్రామం మిల్‌రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 కుటుంబాలకు చెందిన గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఆదివారం తొలి సారి మండలానికి విచ్చేసిన జిల్లా పార్టీ అధ్యక్షురాలు కు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేవి ప్రసన్న నూతనంగా చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు ప్రజలకు చేరు అవుతున్నాయని అందుకే పార్టీ పట్ల అభిమానం పెరిగిందని చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో పొదెం వీరయ్య నాయకత్వంపై ఉన్న విశ్వాసం, నమ్మకంతో గ్రామస్తులంతా స్వఛరేదంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గ్రామస్తులంతా కాంగ్రెస్ కుటుంబంలో భాగమయ్యామని సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామని స్పష్టం చేశారు.

మీ డబ్బు - మీ హక్కుపై అవగాహన

విశాలాంధ్ర,కొమరం భీం : 23న కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో "మీ డబ్బు – మీ హక్కు" పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకులు, భీమా సంస్థలలో క్లెయిమ్ చేయకుండా ఉన్న డిపాజిట్లు, భీమా మొత్తాలను తిరిగి పొందడంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని. ఈ శిబిరంలో రిజర్వ్ బ్యాంక్, బీమా సంస్థల ప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది పాల్గొంటారని, దరఖాస్తు ప్రక్రియపై పూర్తి సమాచారం అందించనున్నారని జిల్లా ప్రజలు తమ ఖాతా వివరాలు, గుర్తింపు పత్రాలతో శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఓడేడు గ్రామ సర్పంచ్‌గా కవిత ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర, మంథని: ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన పోతుపెద్ది కవిత– కిషన్ రెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేపడుతున్నట్లు తెలిపారు.ఓడేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం10:00 గంటలకు సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓడెడ్ గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతామని,ప్రతి ఒక్కరి సహకారంతో ఓడేడు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని సర్పంచ్ పోతుపెద్ది కవిత–కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

బీజేపీది గాడ్సే వారసత్వం : నూతి

విశాలాంధ్ర–బ్యూరో ఖమ్మం : బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని, నేడు బీజేపీ ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ ఆదేశానుసారం ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహం దగ్గర నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ప్రజల కోసం చేసింది ఏమీ లేదన్నారు. గాంధీయ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య విధానాలను బలహీనపరుస్తూ బిజెపి ప్రజా వ్యతిరేక పరిపాలన సాగిస్తోందన్నారు . కాంగ్రెస్ అధికారంలో ఉండగా పేద ప్రజలకు కనీస పని కల్పించడంతోపాటు ఆహార భద్రత చట్టాన్ని తెచ్చి ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందించిన సంగతి దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనాడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని దేశంలో ప్రజలు తిరగబడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాంధీ గారి విగ్రహం దగ్గర బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు,మలీదు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్ తదితరులు పాల్గొన్నారు .

మాంసం వేరు చేసే యంత్రం తయారు

విశాలాంధ్ర, దమ్మపేట : వేగవంతంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని సామాన్యుల కష్టాలను తీర్చేందుకు షేక్ అబ్దుల్ గౌస్ సరికొత్త ఆవిష్కరణ చేసారు. ఆయన రూపొందించిన మాంసం వేరు చేసే యంత్రం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మాంసం దుకాణాల్లో కూలీల కొరత, పెరిగిన ధరల నేపథ్యంలో ఈ యంత్రం ఒక విప్లవాత్మక మార్పుగా నివ్వనుంది. కూలీల భారం తగ్గి ఆర్థిక వెసులుబాటు కూడా వుంటుంది. సాధారణంగా మాంసం దుకాణాల్లో ఎముకల నుండి మాంసాన్ని వేరు చేయడం (డి–బోనింగ్) ఎంతో శ్రమతో కూడుకున్న పని. దీని కోసం నైపుణ్యం కలిగిన పనివాళ్ళు అవసరం ఉంటుంది. ప్రతి పనికి కూలి ధరలు విపరీతంగా పెరిగిన జమాన ఇది. దింతో చిన్న వ్యాపారాలు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అబ్దుల్ గౌస్ రూపొందించిన కొత్త యంత్రంతో ఇప్పుడు చాలా భారం పూర్తిగా తగ్గనుంది. గంటల కొద్దీ పట్టే పనిని ఈ యంత్రం కేవలం నిమిషాల్లోనే పూర్తి చేస్తోందనీ అతను చెప్తున్నారు. ఈ యంత్రం వల్ల అతి తక్కువ సమయంలోనే మాంసం సిద్ధమవుతుంది. మాంసం నలగకుండా ఎముకల నుండి శుభ్రంగా వేరవుతుంది. వినియోగదారుల విలువైన సమయం కూడా ఆదా అవుతోంది. ఈ వినూత్న ప్రయత్నంపై మాంసం ప్రియులు, దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాంసం కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. చిన్నపాటి సాంకేతికతతో సామాన్యుడి సమస్యను పరిష్కరించిన షేక్ అబ్దుల్ గౌస్ కృషికి సర్వత్ర అభినందనలు వ్యక్తం అవుతున్నాయి.

కన్న తండ్రే కాలయుముడు

విశాలాంధ్ర బ్యూరో, మెదక్: కంటికి రెప్పలా కాపాడే తండ్రే కాల యముడయ్యాడు. భార్య మీద అనుమానంతో అభం శుభం తెలియని మూడేళ్ళ బాలుడిని తండ్రి హతమార్చిన ఘటన మెదక్ జిల్లా మెదక్ మండలం పెద్ద బాయి తండాలో ఆదివారం చోటుచేసుకుంది. నడుముకు కట్టుకునే మొలతాడుతో బాలుడిని చెంపేశాడు. సంగాయిగుడి తండాకు చెందిన భాస్కర్, భార్య అమీన మధ్య విభేదాలు తలెత్తాయి. ఈనెల 19న మరోసారి అమీనాను భర్త కొట్టడంతో తల్లి గారింటికి వెళ్ళింది. సాయంత్రం ఇంట్లో నిద్రిస్తున్న కొడుకు తనకు పుట్టలేదని మొలతాడుతో గొంతు వద్ద బిగించి హత్య చేశాడు. బార్య అమీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెదక్ రూరల్ పోలీసులు తెలిపారు.

గాంధీ పేరును రూపుమాపెందుకు బీజేపీ కుట్ర

విశాలాంధ్ర– నిజామాబాద్ : కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చినందుకు నిరసనగా కాంగ్రెస్ ఆదివారం ఆందోళన చేపట్టింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే.నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండ వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెబ్బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కల్పించాలని 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని, దీని ద్వారా ఎంతో మందికి పని దొరికిందని, ఉపాధి హామీ పథకం ద్వారా అనేక తండాల్లో గ్రామాల్లో 40శాతం అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మోదీ రద్దు చేసిన ఉపాధి హామీ పథకం లాగానే మహాత్మా గాంధీ ఫోటో ఉన్న పది రూపాయల నుండి 500 రూపాయల నోట్లను రద్దు చేసి చూపించాలన్నారు. మహాత్మా గాంధీ శాంతియుతంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వ్యక్తి అని బిజెపి కోసం ప్రాణాలు అర్పించిన గాంధీని కాకుండా గాడ్సేను దేవుడుగా పూజిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ జెండాను స్వాతంత్రం వచ్చినంక కూడా అంగీకరించని ఆర్ఎస్ఎస్, బిజెపి దేశానికే ప్రమాదమని విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం 2005 ఆగస్టు 23న చట్టంగా ఆమోదించబడి, 2006 ఫిబ్రవరి 2 నుండి అమలులోకి వచ్చిందనీ, గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 100 రోజుల ఉపాధిని హామీ ఇస్తుందనీ ఆయన అన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం నరేగా స్థానంలో వికసిత్ భారత్– గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ అనే కొత్త పథకం తెచ్చి పేద ప్రజల కడుపు కొడుతుందని అన్నారు. ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోదీ అంశాలకు గాంధీ వింటేనే భయం మొదలవుతుందని, భారత స్వాతంత్ర పోరాటంలో గాంధీ కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. గాంధీ పేరును దేశంలో రూపుమాపడానికి బీజేపీ ఎన్నో కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకం పేరు మార్చి దాన్ని విధానాలను మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర–ములుగు జిల్లా బ్యూరో: తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర, 2026 జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న సందర్భంగా, జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.పాల్గొన్నారు.

లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.. ఒకరు మృతి

విశాలాంధ్ర తిరుమలయపాలెం :ఖమ్మం – వరంగల్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఒక్కరు మృతి చెందగా, బస్సులో ప్రయాణిస్తున్న ముప్పై మందికి స్వల్ప గాయాలయ్యినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా వద్ద లారీ టైరు పంచార్ కావడంతో లారీ క్లీనర్ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో బోధన్ డిపో చెందిన ఆర్టీసీ బస్సు ఒంగోలు నుంచి నిజామాబాద్ వెళ్తూ లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో లారీ టైరు మారుస్తున్న క్లీనర్ నితీష్ కుమార్ రామ్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకుని ఘటన స్థలాన్ని హుటాహుటన చేరుకున్న తిరుమలపాలెం ఎస్సై జగదీష్ గాయపడిన ప్రయాణికులను వైద్యశాలకు, మృతదేహాన్ని మార్చురీకి తరలించి, మృతుడు బీహారు కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

బీజేపీని ప్రజలు క్షమించరు :నిర్మలా జగ్గారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో, సంగారెడ్డి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతి పిత మహాత్మాగాంధీ పేరు తొలగించాలనే కుట్ర చేస్తున్నారని టీజిఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. పనికి ఆహార పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం చర్యను నిరసిస్తూ ఆదివారం సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గంజి మైదాన్‌గాంధీ విగ్రహం వద్ద దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా టీజిఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని ధారపోసిన వ్యక్తి మహాత్ముడు గాంధీని అవమానించిన బీజేపీ ని ప్రజలు క్షేమించరన్నారు. దేశ స్వాతంత్ర్యంలో ఒక్క బీజేపీ నాయకుడు పాల్గొనలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం గాడ్సే ఆశయాలతో ముందుకు సాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు,టీపీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బూచి రాములు,కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, బొంగుల రవి, ప్రవీణ్, నర్సింహారెడ్డి, మహేష్ , తాహిర్,కసిని రాజు,నవాజ్, ఆరిఫ్, బబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని విక్రమ్‌రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర తొర్రూర్ :తొర్రూర్ మండలం అమ్మపురం గ్రామానికి చెందిన రాగి తిరుమలాచారి ఇటీవల అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ధైర్యపరిచి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం 3వేల రూపాయలు,బియ్యం కుటుంబ సభ్యులకు అందచేశారు. పరామర్శలో పలువురు పాల్గొన్నారు.

కబడ్డీ పురుషుల, మహిళల జట్ల ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో, మెదక్: మెదక్ జిల్లా స్థాయి కబడ్డీ పురుషుల, మహిళల జట్ల ఎంపిక గుల్షన్ క్లబ్ ఆవరణలో నిర్వహించారు. 50 మంది పురుషులు, 40 మంది మహిళలు ఎంపిక ప్రక్రియలో పాల్గొనగా 14 మంది పురుషులు, 14 మంది మహిళలను ఎంపిక చేశారు. ఈనెల 25 నుండి కరీంనగర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, ఏఎంసీ మాజీ చైర్మన్ మేడి మధుసూదన్, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పర్యవేక్షకులు కె.శివకుమార్, మెదక్ జిల్లా ఎస్. జి. యఫ్. కార్యదర్శి నాగరాజు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కే. ప్రభు, మెదక్ కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు పి రమేష్, పి.రవి, శ్రీకాంత్, కుమార్, శశి, శివ, శ్రీనివాస్, రంగీలా పీడీలు, పిఈటిలు పాల్గొన్నారు.

విపత్తులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో, మెదక్: ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం తన ఛాంబర్ లో ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం దూప్ సింగ్ తండాలో ఈ నెల 22న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల పై పూర్తి సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. జిల్లాలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి , జిల్లా ఫైర్ ఆఫీసర్ వేణు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాహితి

అక్షరం అభ్యుదయానికి చేదోడు కావాలి!

కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి
సెల్: 9948774243

అహర్నిశలు సమాజాన్ని వివేచిస్తూ, అన్ని కోణాల నుంచీ అధ్యయనం చేసే అక్షరం కావాలిప్పుడు. సమాజంలో ప్రధాన భూమిక పోషిస్తున్న ఆర్థిక వ్యవస్థను, సాంఘీకశక్తుల విధ్వంసక చర్యలను, ప్రపంచీకరణ వికృత చర్యలను పసిగట్టే సాహిత్యం వెలుగు చూడా లిప్పుడు. దోపిడీకి గురిఅవుతున్న శ్రమజీవులను చైతన్య పరిచి, దోపిడీని ప్రశ్నించి, తిరుగుబాటు బావుటా ఎగరేసే భావుకతకు బాసటగా నిలిచే సాహితీవేత్తల సంఘటిత శక్తి కావాలిప్పుడు. సంస్కారశీలమైన వికాసం విజృంభించా లిప్పుడు. అక్షరం సామాజిక అభ్యుదయానికి చేదోడు కావాలి! నూతన సంవత్సరం వస్తుందంటే, గత సంవత్సరంలో కుంటుతూ, కునారిలుతూ, పేలవంగా నిలచిపోయిన అభివృద్ధిని కూలంకషంగా చర్చిస్తూ, గతం తప్పిదం తిరిగి జరగకుండా ఉండే యత్నానికి సత్తువ నిచ్చే సూచనలకు శ్రీకారం చుట్టే సాహిత్య అవసరాన్ని ఆహ్వానించాల్సి ఉంది. మార్క్సిస్టు భావజాలాన్ని పుణికి పుచ్చుకునే అభ్యుదయ భావజాలాన్ని అవలంబించినప్పుడే అట్టడుగు వర్గాల అభ్యున్నతి మూడు పూలు ఆరు కాయలై వికసిస్తుంటుంది. ఈ భావం సాహితీవేత్తల్లో వ్రేళ్లూను కున్నట్లే రాజకీయా ల్లోను, పాలకుల్లోను పొడగట్టాలి.

సామాజిక వికాసానికి, పురోగతి అభ్యుదయ సాహిత్యాన్ని ఒక అమూల్యమైన, అనర్ఘమైన సాధనంగా స్వీకరించాలి. నేడు సమాజంలో రాజకీయనాయకులు అభ్యుదయం పాట పాడుతూనే ఆచరణలో కార్పొరేట్ వ్యవస్థల ఏర్పాటుకు కొమ్ముకాస్తూ, వ్యవస్థాగతమైన అభివృద్ధికి తూట్లు పొడుస్తూ, వ్యక్తిగతాభివృద్ధికి దోహదపడడం చూస్తూనే ఉన్నాం.

కుల, మత సంకుచిత్వాల్లో కూరుకుపోయిన ఆధ్యాత్మిక సాహితీవేత్తల ఆలోచనా విధానాల్ని దుయ్యబడుతూ అభ్యుదయ సాహిత్యం, సార్వజనీనత, సార్వకాలీనమైన భావుకతతో ముందుకు సాగుతుంటోంది. సంఘంలోని అసమానతలు, పీడన, దోపిడీ, ఆకలి, పస్తులు, వస్తువుగా అభ్యుదయ సాహిత్యం సాగుతుంటూంది. వాటి పుట్టుకనే కాదు వాటిని పరిహరించే సూచనలు చేస్తుంటూంది. ఈనాడు చాలామంది అభ్యుదయ సాహిత్యాన్ని రాస్తూనే, ఆత్మవంచన చేసుకుంటూ, ఆర్థిక ప్రలోభాలకు లోనై ఫక్కా రాజకీయ వ్యాపారుల చంకల్లో దూరి వారి అడుగులకు మడుగులొత్తుతూ, అతిగతిలేని నిరుపేదల కష్టాలు కన్నీళ్లు పూర్వజన్మ కర్మలుగాను, చేసుకున్న పాపంగాను నమ్మించే నయ వంచనా ఆధ్యాత్మిక సూక్తులను రాస్తుంటారు. కనికట్టు కహానీలను వినిపిస్తుంటారు. దీన్నే ఫక్కా ప్రజాద్రోహం అంటాము. సమాజంలో నేడు మోసం, దగా, రాజకీయాల



ముసుగుల్లో అధికార దాహంతో, పవర్ పాల్టెక్స్ ప్రేరణతో యధేచ్ఛగా విందులు వినోదాల్లో మునిగి తేలుతున్నాయ్. సామాజిక విలువలు గాని దృక్పథం గాని లేని గాడితప్పిన భావజాలం ప్రజాస్వామ్యాన్ని భంగపాట్లకు గురిచేస్తుంది. ఇప్పుడు విప్లవాలు, ఉద్యమాలు నినాదాల్లో జాస్తిగా ఆచరణలో నాస్తిగా కనిపిస్తున్నాయి.

జీవితాంతం ఏ సాహిత్యకారునిలోనైనా వాఙ్మయ తపస్సు ఒకే ఒక లక్ష్యంతో ఉండడం అసంభవమే అవుతుంది. కాబట్టి కాలానుగుణ్యంగా ఊహాకోణాలు మారుతుంటాయి. ఏదో ఒక లక్ష్యానికి బ్రాండ్ అయిపోయే అవకాశం రచయితల్లో కనిపిస్తుంటూంది. ఆధునిక అభ్యుదయ భావాలకు "బ్రాండ్" గా మారడం, కాలమాన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న అనేకానేక అదృశ్యకోణాల్ని సాదృశ్యం చేయడం రచయిత ప్రతిభకు తార్కాణంగానే భావించాలి. రచయితను తాను అనుసరిస్తున్న "ఇజాన్ని" బట్టి అతని సంకుచిత దృక్కోణాన్ని బట్టి ఛాందసునిగా ముద్ర వేస్తారు. అనర్థక హేతువైన అయోమయంతో అభివ్యక్తితో వ్యక్తీకరణలు చేయడం ఆధునికత అనిపించుకోదు. రచయితకు ఒక విధమైన తత్త్వముండవచ్చు. మరో విధమైన మనస్తత్వముండవచ్చు. అయితే అతని కవిత్వం మాత్రం సమాజాన్ని పట్టి పీడిస్తున్న విధ్వంసక రీతులమీద 'ఫోకస్' అయి ఉండాలి. సమాజాన్ని హేతుబద్ధంగా అభ్యుదయం వైపు నడిపించేదిగా ఉండాలి. సనాతన ధర్మాన్ని తలకెత్తుకొని గతాన్ని గొప్పలు చెప్పడం, పూర్వ జన్మ కర్మల వలన పేదలు, పేదలుగానే మిగిలిపోతున్నారని ఉద్బోధించటం రచయితల అపరిపక్వత, అవగాహన లోపం సమాజం యెడల ఎంతగా వెనుకబడి ఉన్నదో తెలియ జేస్తుంటూంది.

సనాతన వాదాన్ని ఇంకా ప్రోత్సహిస్తున్న "మీడియా" ను ఏ విధంగా అర్థం చేసుకోవాలో అభ్యుదయ వాద బీజాలుపడ్డ జనమే నిర్ణయించుకుంటారు. సమకాలీన చైతన్యాన్ని అందిపుచ్చుకోకుండా, సనాతన అంధకారంలో మునిగి తేలుతున్న అభ్యుదయ నిరోధక రచయిత మనుగడకు కాలంచెల్లే రోజులు రావాలి. నడుస్తున్న కాలాన్ని బట్టి, మారుతున్న నాగరికత విధానాల్ని బట్టి అభ్యుదయ వాదులు కూడా సువిశాల దృక్పథంతో తులనాత్మక పరిశీలన, వారు రాసే రచనల మీద నెరపడం ఎంతైనా అవసరం. ఏ ప్రక్రియలో సాహిత్యాన్ని రాసినా అది ప్రజల నాకర్షించి సమకాలీన సాహితీ రంగంలో ఒక గౌరవప్రదమైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలి. రచయిత తనదైన ముద్రతో గుర్తింపునకు రావాలి.

చాలామంది రచయితల్లో కొన్ని అపోహలు ఆధునిక ఆలోచనా విధానాలుగా స్థిరపడుతున్నాయి. మాతృభాషలో వెలువడుతున్న రచనలు కంటే పాశ్చాత్య భాషల్లో వెలువడే రచనలు మహోత్కృష్టగా ఉంటాయని వాటిని తర్జుమా చేస్తే జన్మ తరిస్తుందని భావిస్తుంటారు. తర్జుమాలు మాత్రమే చదివి అందలి పోకడలే వాళ్ల రచనల్లో రాస్తుంటారు. ఏదో నూతనత్వం అందున్నదని ప్రభుత్వాలు ఇచ్చే అవార్డులు రివార్డులకు ముందు వరుసలో వాటిని పరిగణలోకి తీసుకుంటుంటారు. ఈ విధానం మన మాతృభాషలో వెలువడుతున్న సాహిత్యానికి గొడ్డలిపెట్టుగా తయారవు తుంది. నేడు వెలువడుతున్న అభ్యుదయ సాహిత్యంలో జీవిత సాఫల్యానికి కావలసిన అవకాశాలు ఉన్నాయా లేవా అనే అంశాల్ని పరిగణలోకి తీసుకోవాలి. రచయితల దృక్పథాలు నేడు తలెత్తుతున్న సమస్యలను ఎత్తిచూపేవి గాను పరిష్కార విధానపు ఆలోచనలకు బీజమేసేవిగాను ఉన్నది లేనిది గమనించాలి. ప్రోత్సహించాలి. సాహిత్యంలో వివక్షను అరికట్టినప్పుడే అభ్యుదయం సూర్యోదయమై వెలుగులు విరజిమ్ముతుంది అనడం అతిశయోక్తి కాదు.



నేను రైతునే..!

మట్టితో చెలిమి చేస్తాను
మొక్కలో కలిసిపోతాను
చేను సెలకల్లో ఒదిగిపోతాను
గట్టు పైన గంభీరంగా నిల్చుంటాను
గింజ గింజను గుండెకు హత్తుకుని
గిట్టుబాటు ధరకు నమస్కరిస్తాను

కాలువలో పంట కొట్టుకుపోతుంటే
కన్నీళ్లతో గొంతు తడుపుకుంటాను
ఎరువు లేక చేను సాగిలపడితే
ఓదార్చుతూ ఓ పక్కన ఒరిగిపోతాను
నిలదీసే స్థోమత కాస్తైనా లేనివాన్ని
తట్టుకునే ఓపిక అసలే కరువైనవాన్ని
నేను రైతునే అన్నం పెట్టే రైతునే

కోతకొచ్చిన పంటను
కౌగిలించుకుంటాను
మేతకొచ్చిన పశువును ఆదరిస్తాను
ధాన్యరాశి కుప్పనుచూసి ఆనందిస్తాను
నష్టపోతే సర్కారును బతిమలాడుతాను
పొద్దు ఎరుగని కష్టజీవి నేను
నిద్దరలోను పంటచేలునే కలవరిస్తాను

అరువు బండ నెత్తిన మోస్తూనే
బతుకు బండి మెల్లగా నడిపిస్తాను
ఎండ వాన వాగుతో చేతులు
కలుపుతూ
జీవన వంతెనపై మెల్లగా కదులుతాను
అన్నదాతను మరచిపోయిన నాడు
మెతుకుల కోసం వెంపర్లాడుతుంటే
తిరిగి నేనే బాధపడి మెతుకై
చేరుతాను.

- నరెడ్డుల రాజారెడ్డి
సెల్ : 9666016636

ప్రయాణం

నిన్నటి నుంచి నేటికీ
నేటి నుంచి రేపటికి
గమనమే ప్రయాణం!

చీకటి నుంచి వెలుగులోకి
చెడు నుంచి మంచికి
కదిలిపోవడమే ప్రయాణం!

దూరమెంతో తెలుసుకో
గమ్యమేమిటో నిర్ణయించుకో
దిశ ఏమిటో నిర్దేశించుకో!

జీవనం ఓ సుదీర్ఘ ప్రయాణం
ఎన్నో మలుపులు మజిలీలు
బంధాలు అనుబంధాలు!

అడుగుతో మొదలవుతుంది
వెనుక ఎవరూ లేకున్నా
వెనుకడుగు వేయకుండా సాగిపో!

ఓడిపోతే విజ్ఞాన యాత్ర!
సాగిపోతే విజయ యాత్ర!

జగ్గయ్య.జి,
9849525802

సరిలేరు మీకెవ్వరు

ఉష్ణోగ్రత రెండు డిగ్రీలు తగ్గాయంటే
అరికాల్లోంచి వెన్నులోకి ఒణుకొస్తుంది
శీతలంపై రణభేరి మోగించే సమయమది
స్వెట్టర్లూ మంకీ క్యాపులు కొనేస్తారు
రగ్గులు బయటికి తీసి దుమ్ము దులుపుతారు
చలిమంటలేసి గరం గరం చాయ్‌తో
సందడి చేస్తూ నిశీధిని ఆస్వాదిస్తారు
ఇదంతా సగటు మానవుల కథ!
ఉష్ణోగ్రత మైనస్ డిగ్రీలకు చేరినా
వేళ్లు కొంకర్లుపోతూ ఒళ్లు వంకర్లు తిరిగినా
శత్రువుల నుంచి దేశ రక్షణే వారి విధి

అస్త్రశస్త్రాలతో అణుక్షణం గస్తీ కాస్తూ
తుపాకులు తూటాలతో మోత మోగిస్తారు
ఇల్లూ వాకిలీ వదిలి ఐనోళ్లను మరిచి
నిరంతరం నిద్రలేని రాత్రులు గడుపుతారు
ఇది మనల్ని కాపాడే సైనికుల గాథ!

శర్మ సీహెచ్., 9440587567

విశిష్ట కథన నైపుణ్యం దేశరాజు సొంతం

గ్రంథ సమీక్ష

తెలుగు కథా ప్రపంచంలో నిత్యం మారుతున్నసమస్యలను కొత్త శిల్పంతో పట్టుకుని పాఠకుడి ముందుకు తీసుకువస్తున్న ఆధునిక రచయితల్లో దేశరాజుపేరును ప్రత్యేకంగా ప్రస్తావిం చాల్సిందే. కథకుడిగా, కవిగా, పాత్రికేయుడిగా మూడు రంగాల్లోనూ స్పష్టమైన దృష్టి వున్న రచయిత. నేటి జీవితంపై తన ఆత్మీయ అనుభవాలతో ఆయన రచనలు పాఠకుల మీద గాఢమైన ముద్ర వేస్తాయి. వీరి 'ఆలీబాబా అనేక దొంగలు' కథా సంపుటిలోని కథలని పరిశీలిస్తే ఆధునిక మనిషి జీవితంలో చోటు చేసుకుంటున్న విలాసవంతమైన కోరికలు, భ్రమలు, సాంకేతిక విప్లవం వల్ల వచ్చిన మానసిక ఒత్తిడులు, సామాజిక వ్యవస్థలోని విరుద్ధతలు, మృగ్యమైన మానవ సంబంధాలు దేశరాజు కలంలో ప్రతిఫలిస్తాయి.

మృదువైన కవిత్వ శైలితో కూడిన వాక్యాలను కథా గమనంలో కలిపి, వాస్తవం మన కళ్ల ముందు నిలబెట్టే కళ ఈ రచయితకు గల ప్రత్యేకత. ఈ సంపుటిలోని ఐదు కథలు- 'కుదుపు', 'ఎయిర్ జామ్', 'అంతా మీ కోసం!', 'అబద్ధం', 'అవాంఛితం'- రచయిత శైలిని, మనో వైజ్ఞానిక లోతులను, నిశితమైన పరిశీలనను, పరిశోధనను ప్రతిబింబిస్తాయి. 'కుదుపు'కథలో సాంకేతిక మత్తులో కోల్పోయే మానవత్వం ప్రదర్శితమౌతుంది. ఈ కథలో చూపిన చిన్నారి మరణం కేవలం సంఘటన కాదు. ఒక కాలపు మనోవ్యాధి. మొబైల్ అనే చిన్న పరికరం మన సంబంధాలలో, మన శ్రద్ధలో, మన విలువల్లో ఎంత పెద్ద కుదుపు తెచ్చిందో ఈ కథ గుండె పగిలే సంఘటనలతో మనలో ఆలోచనలను రేకెత్తిస్తుంది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, సాంకేతిక మత్తు, కుటుంబాల్లో పెరుగుతున్న భావోద్వేగ ఖాళీ - అన్నీ ఈ కథలో ఒకే దారంలో నడుస్తూ చివరికి భయంకర వాస్తవంతో ముగుస్తాయి. చిన్న చిన్న మాటలతో సాగిన కథనం లోతైన బాధను గుండెల్లో మిగులుస్తుంది.

ఉత్కంఠ, భయం, ధైర్యం సన్నివేశాల సమ్మేళనం 'ఎయిర్ జామ్' కథ. ఉగ్రవాదం-భద్రత-మనిషి ధైర్యం అనే మూడు కోణాలతో కూడిన ఈ కథ సినిమా కన్నా ఉద్వేగభరితమైన అనుభవాన్ని మనకు పంచుతుంది. విమానంలో అకస్మాత్తుగా సృష్టించిన భయానక వాతావరణం, ప్రతి చిన్న సంఘటనలో దాగిన ఆందోళన, సాధారణ మనిషిలో దాగిన అసాధారణ ధైర్యం అన్నీ ఈ కథను యాక్షన్ సినిమాలా, మనో వైజ్ఞానిక రీతిలోనూ పాఠకులను ఆకర్షిస్తుంది. మాటల క్రమం, సంఘటనల వేగం, భావాల సంక్లిష్టత-అన్నీ గట్టిగా కలిశాయి. వాంఛలు, కలలు, వాస్తవాలు కలబోసిన కథ 'అంతా మీ కోసం'. పల్లెటూరి యువకుని ఆశలు, తన గ్రామానికి తిరిగివచ్చి పొందాలనుకునే కల, ప్రేమ కలిగిన అతని స్వీయ నిర్మిత స్వప్నాలు ఈ కథలో చిన్న నవలంత లోతును ఇస్తాయి.



ఒక చిన్న అపార్థం, ఒక మలుపు కథను వాస్తవానికి తీసుకు వస్తాయి. కల్పనలతో జీవించే యువతరం ఎదుర్కొంటున్న విలాస భ్రమలు, అపనమ్మకాలు, వాస్తవం ఇచ్చే కఠిన పాఠం- ఇవన్నీ కథలో ప్రతిబింబిస్తాయి.

ప్రేమ, భయం, నైతికతల మధ్య నలిగిన మనిషికథే 'అబద్ధం'. భార్య కేన్సర్ పరీక్షా ఫలితాలు మనోధైర్యాన్ని కృంగదీసినా, ఆమెను బాధపెట్టకూడదనే ప్రేమతో "అన్నీ బాగున్నాయి" అనే అబద్ధం చెబుతున్న భర్త. అతడి హృదయంలో జరిగే అంతఃసంఘర్షణ మనమనస్సుల్ని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. నిజం చెప్పి ఆమెను బాధపెట్టాలో, అబద్ధం చెప్పి అనునయించాలో తెలియని అయోమయంలో, కొనాళ్ళపాటైనా ఆమెను మనఃశాంతిగా ఉంచాలన్న ఆలోచనతో ఏర్పడిన ఈ గందరగోళంలో మనిషి నీతిని ఏ పక్క నిలబెడుతుందని కథ ప్రశ్నిస్తుంది. మన చుట్టూ కనిపించే కానిస్టేబుల్, దుకాణదారుడు వంటి పాత్రల ద్వారా నైతికత యొక్క బోసి గీతలను రచయిత అందరికీ దృశ్యమానంచేశారు. ఈ కథ మన భావోద్వేగాల ముసుగులు, మన బలహీనతల సత్యాలను పట్టిచూపించే దర్పణం.

దాంపత్య బంధంలో అజ్ఞాత ఆకాంక్షల మనోవ్యధే 'అవాంఛితం' కథ. సాధారణ దాంపత్య జీవితంలోని సున్నిత విరుద్ధతలను సహజత్వం పోకుండా, సరళమైన భాషలో దేశరాజు మలిచిన కథ ఇది. భార్య చిన్నకోరిక కూడా ఇంట్లో 'అవాంఛితం' అయిపోవడం, జీతాలు, సౌకర్యాలు సమానమైనా స్వేచ్ఛ మాత్రం స్త్రీకి అందని ద్రాక్షగా మారడం, ఏసీ గది ఒక చిన్న హక్కు కాకుండా స్వాతంత్ర్యానికి రూపకంగా మారడం వంటి అంశాలతో ఈ కథ ఆధునికఇళ్లలో కనిపించని బంధనా లను పాఠకుడి ముందుకు గట్టిగా తీసుకువస్తుంది. భావోద్వేగ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో, సంబంధాల్లో ఓపికలేని మాటలెంత నొప్పినిస్తాయో, అణచివేత ఎక్కడ మొదలవుతుందో కథ చెబుతుంది. ఈ కథా శీర్షిక 'అవాంఛితం' కథానాయిక అంతర్మనస్సులోని మౌన అరుపు అనడం అతిశయోక్తి కాదు. అన్ని కథల గురించి చెప్పడం సమంజసం కాదు. అయితే, ఇతరకథలు కూడా సమాజంలోని అంతర్భాగాల ప్రతిధ్వనులే. ఈ సంపుటిలోని 'కాసేపు మనిషి', 'కవిదుర్భేద్య', 'సహజా సహజం', 'ఆలీబాబా అనేక దొంగలు', 'చిలుక', 'తల్లీకూతురు మధ్యలో ఆమె', 'బహురూపి', 'రిక్షావోడు' వంటి కథలన్నీ మధ్య తరగతి జీవితాలను ప్రతిబింబిస్తాయి.

ఇల్లు, ఆఫీస్, సమాజం మధ్య నలిగే మానవ సంబంధా ల్లోని చిన్న చీలికలు, రోజువారీ మనస్తాపాల వెనుక దాగిన పెద్ద వేదనలు, నగరం-పల్లె మధ్య దూరాలు, మనిషి పోరాటాల్లోని గాయాలు-ఇవన్నీ దేశరాజు కథా స్రవంతిలో ప్రత్యేకమైన లయలో ప్రవహిస్తాయి. అవలోకనం, విమర్శ, మానవత్వం మూడు కలిసి ఈ కథల్ని ఓ ప్రత్యేక శ్రేణిలో నిలబెడతాయి. తేలికైన భాషతో, తేటయైన భావాలతో, కవిత్వపు మృదుత్వం కలిగిన వాక్యాలతో కథాశైలి ఉంటుంది. మాటలకంటే భావాలకు ప్రాధాన్యంఇచ్చారు. శిల్పం విషయానికివస్తే సంఘటనల క్రమాన్ని కట్టుదిట్టంగా అమర్చి, చివర్లో తప్పనిసరిగాఆలోచింపజేసే ముగింపుఇచ్చారు రచయిత. ఆధునిక జీవితం, మనుషుల మధ్య సంబంధాల్లోని ఒత్తిడులు, సాంకేతిక ప్రభావాలు, సామాజిక వైరుధ్యాలే ఈ కథల్లోని అంశాలు. ఏసీ గది, మొబైల్, విమానం వంటి వస్తువులను వస్తువులుగా కాకుండా మనస్తత్వాల ప్రతీకలుగా తీసుకున్నారు. అతి సహజంగా మనం తెలిసినవాళ్లే అన్నంత దగ్గరగా ఈ కథాసంపుటిలోని పాత్రలు కళ్ళముందుగోచరమౌతాయి. వీరికి గలపాత్రికేయ దృష్టి వలనప్రతి కథలో 'వాస్తవం' బలంగా నిలబడేలా చేసే శైలి పాఠకుల్ని ఆకట్టుకుంటుంది. మన జీవితాల్లోని చిన్న గొడవలు, పెద్ద ఒత్తిడులు, అణిచివేతలు, దురాశలు, ప్రేమలు, భయాలు ఇవన్నీ కథల రూపంలో మన ముందుకు రావడం ఈ సంపుటిలో కథల విశిష్టత. చివరగా, దేశరాజు కథలలో జడ్జిమెంట్ ఉండదు-మనిషి ఉంటాడు. అభ్యంతరాలు ఉండవు-అనుభవాలు ఉంటాయి. ఇవే ఈ రచయితలోని కథాగమన నైపుణ్యానికి చిహ్నాలని ఖచ్చితంగా చెప్పొచ్చు.

పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, 8179636617

భిన్న అంశాల కవితావేదిక

కవిత్వం పాఠకుల మదిలోకి తొందరగా చొచ్చుకుపోయే రచనా ప్రక్రియగా భావించవచ్చు. ఏ అంశంమీదనైనా చిన్న పదాలతోనే అర్థవంతంగా చెబుతూ చదువరుల్లో ఆ అంశానికి సంబంధించిన విషయాన్ని వారి మనసుల్లో ముద్రిత మయ్యేంత ప్రభావం కలిగిఉంటుంది. అటువంటి కవితల వేదిక ప్రొఫెసర్ కేశవకుమార్‌గారి 'ఆదిమ పౌరుడు'. ఆ ఒక్క క్షణం/ అగ్గిలా కురిసిన కన్నీటిధార/ తెల్ల బోయిన కలల ప్రపంచం/వెలిసిన శ్వేత రాత్రుల్లో/ విరగబూసిన నల్లమల్లెలెల్లె/ వోలే వోలే హల్లే/ తెల్లగుర్రమెక్కిన నల్ల చందమామెల్లె/ నల్ల సముద్రం లోంచి/ పుట్టుకొచ్చిన ఎర్ర సూరీడెల్లె..' అంటూ 'వొలె వొలె హల్లె' కవిత సాగుతూ 'వోలెలె హల్లే/ ఏవడేమనుకున్నా మనమిప్పుడు/తిరగబడ్డ జాతి గుండె చప్పుల్లం/ఆత్మగౌరవ పాటలమై/ఎగిసి పడుతున్న ఫీనిక్సు పక్షులం/ వొలమ్మే హల్లే/ నీ కోసమే/ మోసుకొచ్చిన ఈ ఆటలెల్లడి/అంటరాని ఎన్నెల పాటని అందుకోవే!' అంటూ హాలీవుడ్ నల్లజాతినటి



హల్లె బెర్రికి ఉత్తమనటిగా ఆస్కార్ అవార్డు ప్రకటించిన సందర్భంలో నల్లజాతీయులపై అక్కడి వివక్షలనడుమ నటిగా ఆమెవిజయాన్ని అభినందిస్తూ సాగే కవిత ఇది.ప్రేమ వివాహాల నేపథ్యంలో అనేక గొడవలు జరగడం ప్రేమికులు చనిపోవడం అప్పుడప్పుడు చదువుతునే ఉంటాం. ఎన్నో ప్రేమలకు కులం, డబ్బు, సంబంధిత మనుషుల చేతలు ఇలా ఎన్నో కారణ మవుతాయి. ప్రేమను అందమైన ఆలోచనగా అభివర్ణిస్తూనే ప్రేమికులు ఎదుర్కొనే సంఘర్షణ, ఇబ్బందులను తెలుపుతూ 'ప్రేమి'కులం' కవితలో 'కులం' ప్రేమికులక్రూరత్వాన్ని తెలుపుతారు.

'నాకు ఏ దేశమూ లేదు/సరిహద్దులెరుగని నడక/పాసుపోర్టు లేని దేశం నాది/ఓటర్ లిస్టులో జారిపోయిన పేరు/రేషన్ కార్డు లేని బతుకు రాత/ఊరులేని నిత్య వలస/నా పేరున ఏ సెల్‌ఫోన్‌లోనూ మోగదు/ఆధార్‌లు ఆచ్ఛేదాలు లేని అభద్రమ్!... అంటూ ఆదిమపౌరుడు గురించి తెలుపుతూ ఆకలితో, దాహంతో తానున్నదే తన దేశంగా ముందుకు సాగుతూ ఎడారుల్లో, లోయల్లో, మైదానాల్లో, అడవుల్లో బతుకుపోరాటంగా పడిలేస్తూ పరిగెడుతున్నాడు. కులం నుంచి, మతం నుంచి, రాజ్యబంధనాల విముక్తుడై, భయం లేకుండా, భవిష్యత్‌పై ఊహలేకుండా ముందుకు సాగుతున్నాడు. 'నాకు హద్దుల్లేవిప్పుడు బతుకు పొద్దు గురించి ఆలోచన లేదు' అని తన ఆలోచనను, స్వేచ్ఛను తెలుపుతూ రాజ్యానికి దేశభక్తికి అవతల నుంచున్న ప్రపంచ ప్రథమపౌరుడిని నేను' అంటారు 'ఆదిమపౌరుడు' కవితలో. ఇలా ఇందు లోని 50 కవితలు దేనికదే ప్రత్యేకతను కలిగి పాఠకులను అలరిస్తాయి. ప్రొఫెసర్‌గా అటు విద్యార్థిలోకాన్ని తన బోధనల ద్వారా వారి బాధ్యతలను గుర్తుచేస్తూ మంచిపౌరులుగా తీర్చిదిద్దుతూ, రచయితగా ఇటు సాహితీప్రియులకు తన రచనాపటిమతో మెప్పిస్తూ సాహితీ లోకంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు ఈ ఆదిమపౌరుడు రచయిత కేశవ కుమార్. ఇందలి కవితలతోనే కాదు కవర్‌పై ఫోటోతోనూ దీని ప్రత్యేకతను తెలియజెప్పిన రచయిత, ప్రచురణకర్తలు అభినందనీయులు.

ఆదిమపౌరుడు-కేశవకుమార్, పేజీలు:151, వెల: రూ.150/-

ప్రతులకు: ప్రొ. పి. కేశవకుమార్ సి-8, మౌరిస్ నగర్, ఢిల్లీ యూనివర్శిటీ ఫ్లాట్స్ ఢిల్లీ-110007, నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్. న్యూ విశాలాంధ్ర బుక్‌సెంటర్, హైదరాబాద్.

-కౌశిక

కాంగ్రెస్‌కు పీకే చేదోడు

- ప్రియాంకతో రహస్య భేటీ వెనుక కథేంటి?
- ఇండియా ఐక్య సంఘటనలోకి జన్‌సురాజ్!
- వచ్చే ఏడాది వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ప్రశాంత్ కిశోర్ దృష్టి

న్యూఢిల్లీ: సొంతంగా పార్టీ స్థాపించి ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలిపిన ఎన్నికల వ్యూహకర్త, జన్‌సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ ఇండియా ఐక్యసంఘటనకు చేరువవుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంకాగాంధీతో ఇటీవల ఆయన భేటీ కావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. డిసెంబరు 15న ఢిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఇరువురు నేతలు ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ కొనసాగుతుండగా... బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

మీడియా ప్రశ్నపై ప్రియాంక ఎదురుదాడి...

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిశోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించగా... ఇది కూడా ఒక ప్రశ్నేనా? అని ఆమె బదులిచ్చారు. "కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?" అని ఎదురు ప్రశ్నవేశారు. అయితే ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష ఇండియా ఐక్యసంఘటనలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు అవగాహన ఉంది. ఇటీవలే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి ఓటమి చవిచూడటంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే చర్చ మొదలైంది. ఈ క్రమంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయ పరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చని భావిస్తున్నారు. ఇందుకోసమే ప్రియాంకాగాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు. ఈ అంశంపై జన్ సురాజ్ బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి ఏం చెబుతున్నారంటే... బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ భావిస్తున్నారని...ప్రియాంకతో జరిగిన సమావేశంలో ఇది స్పష్టమవుతోందని చెప్పారు. ఇందులో భాగంగానే ప్రియాంకా గాంధీ, మమతా బెనర్జీ లాంటి నేతలను పీకే కలుస్తున్నారని... బీహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి స్పష్టం చేశారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షపార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది కీలకం.

బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ఓటమికి కారణాలను తెలుసుకుంటున్నామని... వాటిని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేసుకుంటామని భారతి తెలిపారు. 'మేం మా అసెంబ్లీ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించాం. కనీసం రెండున్నర నెలల ముందే అభ్యర్థులను మేం ప్రకటించి ఉంటే, పరిస్థితి భిన్నంగా ఉండేది. మా పార్టీ ఇప్పుడు బీహార్‌లో బ్లాక్ స్థాయిలో బలంగా ఉంది. జన్ సురాజ్ పార్టీకి ఓట్లు వేస్తే ఆర్‌జేడీ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందనే భయాన్ని ఎన్నికల టైంలో వ్యాపింపజేశారు. ఇది మా పార్టీకి ప్రతికూలించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి సరిగ్గా కొన్ని రోజుల ముందు కోట్లాది మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలను నితీశ్ సర్కారు జమచేసింది. తద్వారా ప్రజలను ప్రలోభపెట్టింది. దీనిపై మేం హైకోర్టు,సుప్రీంకోర్టులలో రిట్ పిటిషన్ దాఖలు చేయబోతున్నాం" అని మనోజ్ భారతి పేర్కొన్నారు.

జన్‌సురాజ్ విస్తరణపై త్వరలో నిర్ణయం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పట్నాకు తిరిగి చేరుకున్నారు. ఆయన జనవరి 15 తర్వాత రాష్ట్రంలో మళ్లీ పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. బీహార్‌లోని ప్రతీ బ్లాక్‌ను కవర్ చేస్తూ ఈ యాత్ర ఉంటుందని జన్ సురాజ్ వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలకు పార్టీని ఇప్పుడే విస్తరించాలా వద్దా అనే దానిపైనా జనవరి 15 కంటే పీకే ఒక నిర్ణయాన్ని తీసుకుంటారని సమాచారం.

పీకే, కాంగ్రెస్ మధ్య గ్యాప్ పెంచిన '2022'

కాంగ్రెస్‌కు కలిసిరాని పీకే వ్యూహాలు

ప్రశాంత్ కిశోర్ రాజకీయ వ్యూహకర్తగా విజయవంతమయ్యారు. ఆయన్ను సలహాదారుగా పెట్టుకున్న అనేక ప్రాంతీయ పార్టీలు ఆశించిన ఫలితాలను సాధించాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఆయన ఎన్నికల వ్యూహాలు కలిసి రాలేదు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీలతో పీకే ఏర్పాటు చేయించిన కూటమి విజయవంతం కాలేదు. అయినప్పటికీ ప్రతిపక్ష కూటమిలోని అన్ని పార్టీలతో పీకేకు మంచి సంబంధాలే ఉండేవి. ఈక్రమంలో 2021లో కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమైన పీకే, మొత్తం పార్టీని పునర్ వ్యవస్థీకరణ చేస్తేనే భవిష్యత్ ఎన్నికల్లో గెలవడం సాధ్యమవుతుందని ప్రతిపాదించారు. అనంతరం అనేకమార్లు కాంగ్రెస్ అగ్రనేతలతో దీనిపై ఆయన చర్చించారు. చివరకు 2022 ఏప్రిల్‌లో కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను ప్రియాంకాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో సోనియాగాంధీకి పీకే సమర్పించారు.

అవసరమైతే తాను కూడా కాంగ్రెస్‌లో చేరతానని అప్పట్లో పీకే ప్రతిపాదించారు. కానీ కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను సోనియా తిరస్కరించారు. ఈవిధంగా పీకే, కాంగ్రెస్ పార్టీ మధ్య దూరం ఏర్పడింది. ఈనేపథ్యంలో 2026లో జరగబోయే నాలుగు కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యేక దృష్టితో పీకే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈవిషయంలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలనే ఆసక్తితో ఉన్నారని... ఇందుకోసమే ప్రియాంకాగాంధీ ద్వారా మార్గం సుగమం చేసుకునే ప్రయత్నంలో పీకే ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

మంచు దుప్పట్లో జమ్మూకశ్మీర్

శ్రీనగర్: ఉత్తర భారతదేశం చలికి వణుకుతోంది. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లలో హిమపాతం మొదలైంది. ఎత్తైన భూభాగాల్లో హిమపాతం పెరిగి లోయలోని వివిధ ప్రాంతాల కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఘనీభవన స్థానం కంటే దిగువకు పడిపోయాయి. జలవనరుల ఉపరితల భాగాల్లో పలుచని మంచు పొరలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో సున్నా డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. గుల్‌మార్గ్‌లోని స్కై రిసార్ట్, సోనామార్గ్, దూద్‌పత్రి సహా దక్షిణ, ఉత్తర కశ్మీర్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీగా మంచు కురుస్తుండటంతో ఆ ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. కశ్మీర్ అంతటా పరుచుకున్న మంచు దుప్పటి ఓ వైపు పర్యాటకులను ఆకర్షిస్తుండగా... మరోవైపు భారీగా మంచు పేరుకుపోయి పెద్ద సంఖ్యలో రోడ్లను మూసివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షం కారణంగా వివిధ చోట్ల కొండ చరియలు విరిగిపడటంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. రహదారిపై అడ్డంకులను తొలగించి రాకపోకలను పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మంచు తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శీతాకాల సంసిద్ధతపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో శనివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ హిమపాతాన్ని ఎదుర్కోవడానికి రోడ్ క్లియరెన్స్, నిరంతర విద్యుత్తు సరఫరా, తాగునీటి లభ్యత వంటి వాటిపై దృష్టి సారించినట్లు సీఎం పేర్కొన్నారు.

భూమిపైకి దూసుకొస్తున్న స్టార్‌లింక్ శాటిలైట్

వాషింగ్టన్: ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ప్రాజెక్టులోని శాటిలైట్స్‌లో ఒకటి ఇటీవల అంతరిక్షం నుంచి అదుపుతప్పి భూమివైపు వస్తోంది. ఈ నెల 17న శాటిలైట్ 35956 భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. అది హఠాత్తుగా అక్కడి నుంచి కూలిపోవడం మొదలైంది. దానిపై నియంత్రణను స్పేస్‌ఎక్స్ కోల్పోయింది. ఆ తర్వాత ఆ సంస్థ దీనిపై వివరణ ఇచ్చింది. "హఠాత్తుగా ఉపగ్రహంలో సాంకేతిక లోపం తలెత్తి ప్రొపెల్షన్ ట్యాంక్‌లో గ్యాస్ అత్యంత శక్తిమంతంగా బయటకు వెలువడింది. దీంతో ఒక్కసారిగా అది నాలుగు కిలోమీటర్ల కిందకు దూసుకొచ్చింది. ఆ తర్వాత కొన్ని భాగాలు విడిపోయి మెల్లగా కదలడం మొదలుపెట్టాయి. వారం రోజుల్లోగా భూవాతావరణంలోకి వచ్చి కూలిపోవచ్చు" అని ఎక్స్‌లో పోస్టు చేసింది. శనివారం ఈ ఉపగ్రహ శకలాలు అమెరికాలోని అలాస్కా సమీపంలో గగనతలంలో ప్రయాణిస్తుండగా.. వెంటోర్‌టెక్ సంస్థకు చెందిన వరల్డ్‌వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి హైరిజల్యూషన్ చిత్రాలను తీసింది. ఈ ఉపగ్రహం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి లేదా భూమికి ఎటువంటి ముప్పు లేదని స్పేస్‌ఎక్స్ చెబుతోంది. ప్రస్తుతం అది ఐఎస్ఎస్ కంటే కిందే ఉందని వెల్లడించింది. అది లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో ఉండటంతో... భూగురుత్వాకర్షణ శక్తి దానిని సులువుగా లాగేస్తుందని వెల్లడించింది. ఇవి వాతావరణ ఘర్షణతో కాలిపోయే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం స్టార్‌లింక్ ప్రాజెక్టు కింద 9,000 ఉపగ్రహాలను స్పేస్‌ఎక్స్ అంతరిక్షంలోకి పంపింది. దీంతో భూమిపై మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్‌ను సరఫరా చేయగలుగుతోంది. అమెరికాలోని నాసా, యూఎస్ స్పేస్‌ఫోర్స్‌తో సమన్వయం చేసుకొంటూ పనిచేస్తోంది.

గాయనిపై దాడికి తృణమూల్ నేత యత్నం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఒక గాయనిపై అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) కార్యకర్త దాడికి యత్నించాడు. తూర్పు మిద్నాపూర్‌లో ఒక పాఠశాలలో లైవ్ ప్రదర్శన ఇస్తున్న సమయంలో సెక్యులర్ సాంగ్స్ పాడనందుకు టీఎంసీ స్థానిక నాయకుడు తనను వేధించాడని, శారీరకంగా దాడి చేస్తానని బెదిరించాడని ప్రముఖ బెంగాల్ గాయని లగ్నజిత చక్రవర్తి ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం భగవాన్‌పూర్‌లోని ఒక స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఘటన జరిగింది. ఈ మేరకు చక్రవర్తి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మెహబూబ్ మాలిక్ అనే వ్యక్తి వేదికపైకి ఎక్కి అందరూ చూస్తుండగానే తనపై దాడి చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపించారు. సింగర్ "జాగో మా" అంటూ దుర్గామాత పాట పాడిన తర్వాత ఆమెను అడ్డుకోవాలని ప్రయత్నించాడు. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని ఆమె కోరింది. సెక్యులర్ సాంగ్స్ పాడనందుకే సింగర్‌ను లక్ష్యంగా చేసుకున్నాడని బీజేపీ ఆరోపించడంతో ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. ఈ ఘటనపై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని బీజేపీ నేత శంకుదేబ్ పాండా ఆరోపించారు. కేసు నమోదు చేయడానికి బదులుగా "సారీ" చెప్పించే ప్రయత్నం చేశారని అన్నారు. 48 గంటల్లో మాలిక్‌ను అరెస్ట్ చేయకుంటే నిరసన చేపడుతామని బీజేపీ హెచ్చరించింది.

కాంగ్రెస్ చెడగొట్టిన వ్యవస్థలు సరిచేస్తున్నాం

ప్రధాని నరేంద్ర మోదీ

గుహవతి: కాంగ్రెస్ పార్టీ దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు బంగ్లాదేశ్ పౌరులు భారత్‌లో స్థిరపడేందుకు సాయం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే దిక్కులేదని...తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగఢ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్ 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని... 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. కాంగ్రెస్ పాలిత ఇతర రాష్ట్రాల్లోనూ అనేక యూరియా పరిశ్రమలు మూతపడగా... అప్పుడు రైతులు యూరియా కోసం బార్లు తీరేవారని... యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు శక్తినంతా ఉపయోగిస్తున్నాం... ఎంతచేసినా 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయిందని మోదీ అన్నారు. యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయని... గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక యూరియా ప్లాంట్లను తిరిగి ప్రారంభించామని తెలిపారు. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం కాంగ్రెస్‌కు కావాలి. అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకుందని...అందుకోసమే ఓటర్ జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని మోదీ ఆరోపించారు.

అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని... అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. అంతకుముందు పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ... అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అంతకుముందు బ్రహ్మపుత్ర నదిలో క్రూయిజ్‌లో మోదీ ప్రయాణించారు. క్రూయిజ్‌లోనే 'పరీక్షా పే చర్చ'లో భాగంగా ప్రతిభావంతులైన 25 మంది విద్యార్థులతో మాట్లాడారు.

ఆర్ఎస్ఎస్‌ను రాజకీయ కోణంలో చూడొద్దు: మోహన్ భగవత్

కోల్‌కతా: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ను రాజకీయ కోణంలో చూడటం అతిపెద్ద తప్పు అని, సంఘ్ అధ్యక్షుడు మోహన్ భగవత్ అన్నారు. బీజేపీతో ఆర్ఎస్ఎస్‌ను పోల్చడంతో ప్రజల్లో తరచు అపార్థాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోల్‌కతాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన సంఘ్‌సేవక్‌లను సృష్టించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని, బలమైన దేశాన్ని నిర్మించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి తమ అభిప్రాయం చెప్పే హక్కు దేశంలో ప్రతివ్యక్తికి ఉందని, కానీ అది వాస్తవికత ఆధారంగా ఉండాలని భగవత్ అన్నారు. సంఘ్‌కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని, దేశమే తొలి ప్రాధాన్యం అన్న సిద్ధాంతాన్ని పాటిస్తూ పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు తమ కార్యకర్తలు పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. సంఘ్ చేస్తున్న ఈ కృషితో భారత్ మళ్లీ విశ్వగురువుగా మారుతుందన్న విశ్వాసం వ్యక్తంచేశారు.

శ్రీకృష్ణుడు, హనుమంతుడు గొప్ప దౌత్యవేత్తలు: జైశంకర్

ముంబై: తన దృష్టిలో శ్రీకృష్ణుడు, హనుమంతుడు గొప్ప దౌత్యవేత్తలని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు, పాలనాపరమైన విధానాలు, రాజకీయాలపై ఆదివారం పూణెలోని పుస్తక మహోత్సవంలో దౌత్యవేత్తల విధుల గురించి మాట్లాడారు. భారత్‌కు వ్యూహాత్మక రాజకీయాలు, రాజ్య నిర్వహణ తెలియవని అనేకమంది విదేశీ రచయితలు పుస్తకాలలో రాసిన వ్యాఖ్యలను పదేపదే చదివి విసిగిపోయానని అన్నారు. మనమంతా సంస్కృతీ, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పాటిస్తూ పెరిగామని జై శంకర్ చెప్పారు. ఇవన్నీ విదేశీయులకు తెలియవు కాబట్టి... ఎన్నో ఏళ్లుగా భారత్ పాటిస్తున్న రాజనీతిని ప్రపంచానికి చాటి చెప్పాలనుకుంటున్నట్లు తెలిపారు. రామాయణంలోని ప్రజాపాలన, సంక్లిష్ట పరిస్థితులు, రాజకీయ వ్యూహాలు మన పరిపాలనా విధానాలను తెలియజేస్తాయన్నారు. ఆ సమయంలో హనుమంతుడు దౌత్యవేత్తగా తన విధులను ఎంతో చక్కగా నిర్వహించాడని చెప్పారు. సీతకు సంబంధించిన సమాచారం తీసుకురమ్మని ఒక్క పనిమీద లంకకు పంపితే... అక్కడికి వెళ్లిన హనుమంతుడు పది పనులు చేసుకువచ్చాడని, సీతలో మనోధైర్యాన్ని, రావణుడిలో భయాన్ని నింపాడని జైశంకర్ పేర్కొన్నారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు కూడా కౌరవులు, పాండవుల మధ్య సంధి కోసం ప్రయత్నించాడని, యుద్ధంలో ధర్మంవైపు నిలబడ్డాడని చెప్పారు. అంతకంటే గొప్ప దౌత్యవేత్తలను మనం ఇంకెక్కడ చూడగలమని ప్రశ్నించారు. వారిని ఆదర్శంగా తీసుకుని తాను కూడా ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు వెళు తున్నానని చెప్పారు.

కేంద్ర బడ్జెట్ ఆదివారమా?



న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ 2026-27 కోసం సన్నాహాలు ప్రారంభమవుతున్న తరుణంలో ఒక అసాధారణ పరిస్థితి తలెత్తింది. సాధారణ బడ్జెట్ సమర్పణ తేదీ అయిన ఫిబ్రవరి 1, 2026 ఆదివారం వస్తుంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం బడ్జెట్ తేదీని ఫిబ్రవరి చివరి నుంచి ఫిబ్రవరి 1కి 2017లో మార్చినప్పటి నుంచి ఈ పరిస్థితి ఇంతకు ముందు ఎప్పుడూ చోటుచేసుకోలేదు. ప్రభుత్వం ఆదివారం బడ్జెట్‌ను ప్రవేశపెడుతుందా లేదా ప్రత్యామ్నాయ తేదీని ఎంచుకుంటుందా అనేది ఊహాగానాలకు దారితీసింది. అయితే ప్రభుత్వం ఫిబ్రవరి 1కే కట్టుబడి ఉండే అవకాశం ఉంది. ఒక ఆంగ్ల వార్తా పత్రిక కథనం ప్రకారం... ఫిబ్రవరి 1 సంప్రదాయాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. మరో అంశం ఏమిటంటే గురు రవిదాస్ జయంతి కూడా ఫిబ్రవరి 1, 2026న వస్తుంది. పార్లమెంటరీ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ తగిన సమయంలో తుది నిర్ణయం తీసుకుంటుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు చెప్పారు. కాగా, ప్రత్యేక పరిస్థితులలో గతంలో ఆదివారాల్లో పార్లమెంటు సమావేశమయింది. 2020లో కోవిడ్-19 మహమ్మారి సమయంలో, మే 13, 2012న పార్లమెంటు 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశాలు జరిగాయి. బుద్ధ పూర్ణిమ వంటి ప్రభుత్వ సెలవు దినాలలో కూడా సమావేశాలు జరిగాయి. అయితే సభ్యుల అభ్యంతరాల తర్వాత 1981, 1986లో గురు రవిదాస్ జయంతి నాడు సమావేశాలు రద్దు చేయబడినట్లు రాజ్యసభ రికార్డులు చూపిస్తున్నాయి.

హంపిలో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ముందస్తు 'చింతన్ శిబిరం'

కర్నాటక రాష్ట్రం హంపి సమీపంలోని మలపనగుడిలోని విజయశ్రీ హెరిటేజ్ రిసార్ట్‌లో శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నతాధికారులతో ఒక రోజు పాటు బడ్జెట్ ముందస్తు సమావేశం నిర్వహించారు. 'ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ ప్రాంతాలలో బడ్జెట్‌కు ముందు చింతన్ శిబిరాలు నిర్వహించే సంప్రదాయాన్ని సీతారామన్ అనుసరిస్తున్నారు. ఈసారి ఆ అవకాశం హంపికి వచ్చింది. ఇది కొన్ని ఆశలను రేకెత్తించిందని ఒక ఉన్నతాధికారి చెప్పారు.

బంగ్లాదేశీగా పొరబడి వలస కార్మికుడిపై దాడి

తిరువనంతపురం: కేరళలో వలస కార్మికుడిని "బంగ్లాదేశ్ వ్యక్తి"గా పొరబడి దారుణంగా కొట్టి చంపిన సంఘటన వెలుగులోకి వచ్చింది. చత్తీస్‌గఢ్ శక్తి జిల్లాకు చెందిన 31 ఏళ్ల రామనారాయణ్ బఘేల్ (కేరళ)లో పనిచేస్తున్నాడు. బంగ్లాదేశీగా పొరబడిన కొందరు వ్యక్తులు అతడిని చావ చితకబాదారు. తీవ్రమైన గాయాలతో అతను మృతిచెందాడు. ఈ ఘటన పాలక్కాడ్ జిల్లాలో జరిగింది. డిసెంబర్ 17వ తేదీ సాయంత్రం, వలయార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అట్టపల్లం ప్రాంతంలో, స్థానిక నివాసితులు దొంగతనం చేశాడనే అనుమానంతో అతన్ని అదుపులోకి తీసుకుని అతని గుర్తింపు గురించి ప్రశ్నించారు. ఆ తర్వాత క్రూరంగా దాడి చేశారు. అయితే, అతడి వద్ద ఎలాంటి దొంగిలించిన వస్తువులు లభించలేదని పోలీసులు చెప్పారు. పోస్టుమార్టం నివేదికలో రామ్‌నారాయణ్ శరీరంపై 80కి పైగా గాయాలు ఉన్నట్లు గుర్తించారు. తలపై బలమైన గాయాలు ఉన్నాయి. అతి ఛాతి నుంచి రక్తం కారుతున్నట్లు కనిపించిందని పోలీసులు తెలిపారు. దాడికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ కేసులో అట్టపల్లం గ్రామానికి చెందిన మురళి, ప్రసాద్, అను, బిపిన్, ఆనందన్ అనే ఐదుగురు నిందితులను డిసెంబర్ 18న అరెస్ట్ చేశారు. విచారణలో రామనారాయణకు ఎలాంటి నేర చరిత్ర లేదని తేలిసింది. మృతుడికి ఎనిమిది, పదేళ్ల వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారు.

కిలోన్నర నిమ్మకాయ... 7 కిలోల సొరకాయ

భోపాల్: మధ్యప్రదేశ్ అటవీ శాఖ ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల ప్రదర్శనలో ఆకర్షణీయమైన పండ్లు, కూరగాయలు ప్రజలను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఐదు అడుగుల పొడవున్న సొరకాయ, ఒకటిన్నర కేజీల నిమ్మకాయ, అంగుళం పరిమాణం గల నారింజ పండు, ఏడు కిలోల బరువున్న తెల్ల సొరకాయ, రకరకాల మొక్కలు, పండ్లు, చిరుధాన్యాలు సందర్శకులను ఆకర్షించాయి. ఆయుర్వేద ఔషధాలు, మూలికలు, గిరిజనులు తయారు చేసిన వస్తువులను కూడా ప్రదర్శించారు.

కల్పితం, రాజకీయ ప్రేరేపితం

నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నేత చిదంబరం

చెన్నై : నేషనల్ హెరాల్డ్ కేసును కల్పితం, రాజకీయ ప్రేరేపిత కేసు అని కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరం ఆదివారం అభివర్ణించారు. చెన్నై సత్యమూర్తి భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిందని చిదంబరం విమర్శించారు. డబ్బు జాడ లేనప్పుడు లావాదేవీ చట్టబద్ధమైనదా లేదా చట్టవిరుద్ధమా అని ఎవరైనా ఎలా నిర్ణయించగలరని ఆయన ప్రశ్నించారు. 'ఇది కల్పితం, రాజకీయ ప్రేరేపిత కేసు... ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీవ్రమైన తప్పు చేసింది. వాస్తవానికి, అది చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడింది... డబ్బు లావాదేవీ లేనప్పుడు అది చట్టబద్ధమైనదా లేదా చట్టవిరుద్ధమైనదా అని ఎవరైనా ఎలా క్లెయిమ్ చేయగలరు?. ప్రభుత్వం ఇంకా అభ్యర్థన దాఖలు చేసినట్లు సమాచారం లేదు. వారు అభ్యర్థన ముందుకు సాగితే, అది వివేకం లేకపోవడాన్ని మాత్రమే చూపిస్తుంది' అని చిదంబరం తెలిపారు.

టీటీపై 'జైహో' ముఠా దాదాగిరి

టికెట్ లేకుండానే యూపీ నుంచి రామేశ్వరానికి 300 మంది రాక

చెన్నై: టికెట్టు కొనకుండా ఏకంగా ఉత్తరప్రదేశ్ నుంచి 300 మంది ప్రయాణికులు రామేశ్వరానికి వచ్చారు. వారిని ఓ రైల్వే టీటీ పట్టుకోగా జైహో... జైహో అన్న నినాదాలతో బయటకు పరుగులు తీశారు. వివరాలిలా... ఉత్తరాది రాష్ట్రాల నుంచి నిత్యం రామనాథపురం జిల్లా రామేశ్వరం రైళ్లు వచ్చి వెళ్తుంటాయి. ఉత్తరాది నుంచి వచ్చిన రైళ్లలో దిగిన ప్రయాణికులపై అనుమానాలు నెలకొన్నాయి. ఒక రైలులో పెద్దసంఖ్యలో దిగి వచ్చిన వారంతా నెత్తిన బ్యాగులు, సంచులను పెట్టుకుని దిగి ప్లాట్ ఫాంపైకి చేరారు. వీరి వద్ద టికెట్టు కలెక్టర్ తనిఖీ చేయగా, తామెవ్వరూ టికెట్లు కొనుగోలు చేయలేదంటూ సమాధానం ఇవ్వడంతో షాక్‌కు గురయ్యాడు. వారందరికీ జరిమానా విధించేందుకు టీటీ సిద్ధమయ్యాడు. అలాగే ఇతర సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అయితే వారు వచ్చేలోపు ఈ 300 మంది టీటీపై తిరగబడ్డారు. తమకు టికెట్టు తీసుకునే అలావాటు లేదంటూ గదమాయించడం మొదలెట్టారు. అంతే కాదు జైహో... జైహో అని నినదిస్తూ అందరూ రైల్వే స్టేషన్ బయటకు పరుగులు తీయడంతో టీటీ విస్తుపోయాడు. తాజాగా వీరంతా బయటకు తప్పించుకు వెళ్లినా, తిరుగు ప్రయాణంలో పట్టుకునేందుకు ముందు జాగ్రత్తలలో రామేశ్వరం రైల్వే వర్గాలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. కాగా, ఉత్తరప్రదేశ్ నుంచి ఇంత పెద్ద సంఖ్యలో టికెట్ తీసుకోకుండా ప్రయాణికులు తరలి వస్తుంటే, మార్గం మధ్యలోని ఇతర స్టేషన్లు, ప్రధాన జంక్షన్‌లలో టీటీలు ఎవరూ సోదాలు చేయక పోవడం చర్చనీయాంశంగా మారింది. వారంతా రోజువారీ కూలీలు, పేదలుగా భావిస్తున్నట్లు తెలిసింది.

విశాలాంధ్ర హైదరాబాద్

నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి

విశాలాంధ్ర, పటాన్ చెరువు : నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా ఉపయోగపడు తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ కి చెందిన గొల్లపల్లి శ్రీకాంత్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శ్రీకాంత్ వైద్యానికి మూడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ కు ఎల్‌ఓసి పత్రాలను అందజేశారు.

బండల మల్లన్న జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర, పటాన్ చెరువు : పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో బండల మల్లన్న జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం ఆలయ ప్రాంగణంలో పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. జనవరి 3, 4 తేదీలలో జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు జన్మ త్యాగానికి ప్రతీక

విశాలాంధ్ర, మల్కాజిగిరి : మల్కాజిగిరిలోని జైన్ అపార్ట్మెంట్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి అనేది సర్వమతాల సమ్మేళనంతో 'మినీ ఇండియా'గా ప్రసిద్ధి చెందిందని అన్నారు. కులాలు, మతాలు ఇంటి లోపలే ఉండాలని, ఇంటి బయటకు వచ్చినప్పుడు మనమంతా భారతీయులమనే భావనతో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.యేసు క్రీస్తు జన్మ నుంచే త్యాగానికి ప్రతీకగా నిలిచారని, ప్రజల పాపాలను తొలగించడానికి ముళ్ల కిరీటంతో సిలువను అధిరోహించారని క్రీస్తును కొనియాడారు. ప్రతి ఒక్కరిపై ఆ ప్రభువు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మల్కాజిగిరి పరిధిలో ఎక్కడ క్రిస్మస్ వేడుకలు జరిగినా తాను తప్పకుండా పాల్గొంటానని తెలిపారు. ఈ సందరేగా మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి చేస్తున్న కృషిని, సాధిస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

నిబద్ధతగల కమ్యూనిస్టు కృష్ణ మూర్తి

విశాలాంధ్ర, మల్కాజిగిరి : వినాయక నగర్ సి.పి.ఐ. పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ రొయ్యల క ృష?మూర్తి ప్రథమ వర్ధంతి సభ కే .అశోక్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.పి.ఐ. సీనియర్ నాయకులు సిహెచ్ దశరథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ పాల్గొని మాట్లాడుతూ నిబద్ధతగల కమ్యూనిస్టు యోధుడు రొయ్యల కృష్ణ మూర్తి అని వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఏ పార్టీలో మరణించిన దక్కని గౌరవం కమ్యూనిస్టు పార్టీలో మరణించిన వారికి దక్కుతుందని ఏ కార్యక్రమం చేసిన ముందుగా సంతాప తీర్మానం ప్రవేశపెట్టి వారిని స్మరించుకుంటూ ముందుకెళ్తామన్నారు ఇది అమరవీరులకు ఇచ్చే గౌరవం అని వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాసర్ల నాగరాజు పి. సత్యనారాయణ ఎస్ కే .అజీజ్ సయ్యద్ యూసఫ్ జే. వెంకటరమణ వి .చంద్రయ్య సి.కృష్ణ వి.ప్రభాకరా చారి, మహిళా సంఘం నాయకురాలు రొయ్యల గిరిజ, హైమావతి, స్వరూప. సి.సుగుణ తదితరులు పాల్గొని కృష్ణ మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - హైదరాబాద్ : పాలమూరు రెడ్డి సేవ సమితి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వారిచే రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం మాజీ ఎంపీ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఉదయశ్రీ, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, సభ్యులు పరమేశ్వర రెడ్డి, బెక్కరి అనితారెడ్డి, సలహాదారులు వి.మనోహర్ రెడ్డి, మద్ది అనంత రెడ్డి, మరియు ఏ.పి.మిథున్ రెడ్డి, కిష్టారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి , రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభం

విశాలాంధ్ర, మల్కాజిగిరి : మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వినాయక నగర్ డివిజన్‌లో ఆదివారం కలుషితం లేని శుభ్రమైన మంచినీరు ప్రజలకి అందించాలని, షేక్ ఫరీద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముందుకు వచ్చి తన సొంత ఇంట్లో మినరల్ వాటర్ ప్లాంట్ స్థాపించి స్థానిక శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా వినాయక నగర్ బస్తీ వాసులకి ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. ప్రతిరోజు ఈ యొక్క ఉచిత మినరల్ వాటర్ బస్తీ వాసులు ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని శాసన సభ్యులు పిలుపు నివ్వడం జరిగింది. ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టినందుకు. వినాయక్ నగర్ ప్రజలు హర్షం వక్త్యం చేసారు. ఈ కార్యక్రమానికీ మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బద్దం పరశురాం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గుప్తా, పార్టీ నాయకులు, నాయకురాళ్ళు, బస్తీ వాసులు పాల్గోవడం జరిగింది.

పర్యాటక, సాంస్కృతిక రాయబారులుగా నిలవాలి : మంత్రి జూపల్లి

విశాలాంధ్ర - హైదరాబాద్: హాకీ ఇండియా లీగ్ 2025-26లో పాల్గొంటున్న 'హైదరాబాద్ తూఫాన్స్' హాకీ జట్టు తెలంగాణ రాష్ట్రానికి పర్యాటక, సాంస్కృతిక రాయబారులుగా నిలవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మారియట్ హోటల్‌లో జరిగిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ పర్యాటకశాఖ ఈ జట్టుకు స్పాన్సర్‌గా ఉండటం గర్వకారణమన్నారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని, అవి పర్యాటక రంగాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే సాధనాలని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా 'తెలంగాణ క్రీడా విధానం 2025' ద్వారా రాష్ట్రంలో క్రీడా విప్లవాన్ని తీసుకువస్తున్నామని, త్వరలో ఏర్పాటు కానున్న స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా ఒలింపిక్స్, కామన్వెల్త్, ఏషియన్ గేమ్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై మన జెండా ఎగిరేలా చూస్తామని ధీమా వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వంటి వ్యసనాల బారిన పడకుండా, క్రీడల వైపు మళ్లేలా క్రీడాకారులు స్ఫూర్తిని నింపాలని కోరారు. 'చక్ దే ఇండియా' సినిమాలోని "టీమ్ బనానే కె లియె తాకత్ నహీ... నియత్ చాహియే" అనే డైలాగ్‌ను ఉటంకిస్తూ, సంకల్ప బలమే విజయాన్ని అందిస్తుందని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. హైదరాబాద్ తూఫాన్ హాకీ జట్టు రాణించి తూఫాన్ స ృష్టించాలని అన్నారు..హాకీ మన దేశ సంస్కృతిలో భాగమని తెలంగాణ పర్యాటక అభివ ృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ తుఫాన్ హాకీ జట్టు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక ద ృష్టి సారించారని, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను ప్రోత్సహించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, తెలంగాణ హాకీ అసోసియేషన్ కార్యదర్శి భీమ్‌సింగ్, హైదరాబాద్ టూఫాన్స్ సీఈఓ సాయి ప్రకాష్, ఒలింపియన్ దేవేందర్ వాల్మీకి, అసిస్టెంట్ కోచ్ ఎమిలీ కాల్డెరాన్, హైదరాబాద్ టూఫాన్స్ కెప్టెన్ సుమిత్ వాల్మీకితో పాటు ఆటగాళ్లు అర్షదీప్ సింగ్, అమన్ దీప్ లక్రా, రాజిందర్ సింగ్ పాల్గొన్నారు.

రెండేళ్లలో ఒక్క కొత్త పాలసీ లేదు : కేసీఆర్

- స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ మంచి విజయం సాధించింది
- యూరియా బస్తా కోసం కుటుంబం అంతా క్యూలో నిలబడాల్సిన పరిస్థితి
- రెండేళ్లు ఓపిక పట్టం - రేపటి నుండి తాట తీస్తాం
- టీఆరెస్ ఎల్పీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల్లో ఒక కొత్త పాలసీ తేలేదని బీఆరెస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీ అంతా భూమి రియల్ ఎస్టేట్ కు సంబంధించిందే అయినా రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తది పథకం ఒకటి ప్రకటించకపోగా ఉన్న వాటిని ఆపేసిందని దుయ్యబట్టారు. ఆదివారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన టీఆరెస్ ఎల్పీ, కార్యవర్గ, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముందుగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ మంచి రిజల్ట్స్ సాధించిందని అభిప్రాయపడ్డారు. పార్టీని గెలిపించడం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలైతే బీఆర్ఎస్ సత్తా తెలిసేదన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు. తనను దూషించడం, చనిపోవాలని శాపాలు పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. మనం గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు ఇలాంటి అహంకార పూరిత హింస ప్రయత్నాలు చేయలేదన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మనము ఎట్లా ప్రతిపక్షాలతో వ్యవహరించాలో నేర్పుతున్నదన్నారు. గుడ్లు తీయడం, లాగులో తొండలు ఇడ్చుడు వంటివి ఎట్లా చేయాలో చెబుతుందన్నారు. ఒకప్పుడు యూరియా ఇంటికి, చేను వద్దకు డైరెక్టుగా వచ్చేది కానీ ఈరోజు ఒక్క యూరియా బస్తా కోసం కుటుంబం అంతా లైన్లలో నిలబడే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతసేపు ప్రభుత్వ భూములు అమ్ముకుందామని ఆలోచిస్తోంది తప్ప రాష్ట్రాన్ని ఏ విధంగా అభివ ృద్ధి చేయాలనే ఆలోచన చేయడం లేదన్నారు. ఒక్కోసారి అసలు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా ? అనే అనుమానాలు వస్తున్నాయన్నారు. అదే సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ తెలంగాణకు శనిలా దాపురించిందని ధ్వజమెత్తారు. మొదటి నుండి కూడా తెలంగాణ పై కేంద్రం చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ చంద్రబాబు, నితీష్ కుమార్ లపై ఆధారపడి ఉందన్నారు. చంద్రబాబు మాటలు విని గతంలో కేంద్రం మమ్మల్ని ఇబ్బంది పెట్టిందని, అనేక సార్లు మేము పంపిన డిపిఆర్ లను వెనక్కు పంపిందన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కావడంతో తాను కూడా వారికి కుదురుకునేందుకు రెండేళ్ల సమయం ఇచ్చానని అన్నారు. కానీ రెండేళ్లుగా ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని, రేపటి నుండి ఒక్కొక్కరి తాట తీస్తామని తనదైన శైలిలో అన్నారు. గతంలో కేంద్రం వడ్లు కొనుగోళ్లు చేయమని చెబితే ఢిల్లీ వేదికగా ధర్నాలు చేసి కొనిపించామని పేర్కొన్నారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఓ ప్రాజెక్టు డీపీఆర్ వెనక్కు వస్తే కూడా కనీస స్పందన లేదని దుయ్యబట్టారు.

'ఉపాధి హామీ' నిర్వీర్యం చేసే ప్రయత్నం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, సోనియా గాంధీ చైర్పర్సన్‌గా ఉన్న యూపీఏ ప్రభుత్వం దేశంలోని పేద, గ్రామీణ, శ్రమజీవి ప్రజలకు ఆత్మగౌరవంతో జీవించే హక్కు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో తీసుకువచ్చిన అత్యంత ప్రజాప్రయోజనకరమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎఐసీసీ పిలుపుమేరకు ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షత భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2005లో పార్లమెంటులో చట్టరూపం దాల్చిన ఈ పథకం 2006 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చి, ఇప్పటివరకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 5 వేల కోట్ల పని దినాలను కల్పించిన ఏకైక పథకంగా చరిత్ర సృష్టించిందని తెలిపారు. సుమారు 14 కోట్ల మంది కూలీలు, పేదకుటుంబాలు ఈ పథకం కింద నమోదు చేసుకుని ఉపాధి పొందుతున్నారని, ఇప్పటివరకు గ్రామీణ భారతదేశానికి 11 లక్షల 75 వేల కోట్ల రూపాయలకు పైగా వేతనాలు నేరుగా కూలీల ఖాతాల్లో జమ అయ్యాయని వివరించారు. ఈ పథకం వల్ల దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు గణనీయంగా తగ్గాయని పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కలిగిందని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో జరిగిన అభివృద్ధి చెరువులు, కుంటలు, కాలువలు, రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి లక్షలాది శాశ్వత ఆస్తులు నిర్మించబడ్డాయని ఆయన తెలిపారు. ప్రత్యేకించి కరువు, మహమ్మారి, ఆర్థిక సంక్షోభ సమయాల్లో ఈ పథకం దేశంలోని పేదలకు రక్షణ కవచంలా నిలిచిందని ఆయన చెప్పారు. ఈ పథకం గ్రామీణ ప్రజలకు జీవనాధారంగా మారిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇలాంటి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కు అర్హమైన, పేదల జీవన రేఖగా నిలిచిన పథకాన్ని "మారుస్తాం - మెరుగుపరుస్తాం" అనే నినాదాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వం, వాస్తవంగా మాత్రం నిధులు తగ్గించడం, పనిదినాలు తగ్గించడం, చెల్లింపుల్లో ఆలస్యం చేయడం ద్వారా క్రమంగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, ఈ పథకానికి ప్రాణప్రతిష్ఠ చేసిన మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేయడం అనేది కేవలం పేరు మార్పు కాదని, పేదల హక్కులను, సామాజిక న్యాయ భావనను, గాంధేయ ఆలోచనలను సమూలంగా తొలగించే రాజకీయ దురుద్దేశమని ఆయన మండిపడ్డారు. ఇది దేశంలోని పేద ప్రజలపై, గ్రామీణ శ్రమజీవులపై నేరుగా చేసిన దాడిగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, ఈ రోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ఏకమై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ కేవలం ఒకరోజు వార్తలతో సరిపెట్టకుండా, ఈ పథకం వల్ల ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, ఎన్ని కుటుంబాలకు ఉపాధి లభించిందో, ఎన్ని వలసలు ఆగాయో ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీడియాపై ఉందని సూచించారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జి.మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, ఐఎన్టీయుసి రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర-దుండిగల్: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తు ఎఐసిసి, టీపీసీసీ ఆదేశాల మేరకు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ 'గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే మహాత్మాగాంధీ ఆశయంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనం. పేరుమార్పుపై కాకుండా కూలీలకు కనీస వేతనాలు పెంచడం, పని దినాలను 100 నుంచి 200కు పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ద ృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని, ఇటువంటి నిర?యాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ,డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి,గడ్డం రాజేందర్ రెడ్డి,జక్కుల మల్లేష్ యాదవ్,సిద్ధనోల్ల సంజీవ రెడ్డి,ఆలేటి శ్రీనివాస్ రావు,మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,చిట్ల దివాకర్,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్,కవలి గణేష్,డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు,సోమన్న గారి శ్రీధర్ రెడ్డి,పేరిక శివ,గణేష్, ఎండి జకీర్,ఎండి లయక్,సంతోష్ ముదిరాజ్,ఎస్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,కొలన్ జీవన్ రెడ్డి,ఆకుల హరి కిరణ్ కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాత్ముని పేరు తొలగింపు సరికాదు : మహేష్‌కుమార్‌గౌడ్

విశాలాంధ్ర - మొయినాబాద్ : గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగింపు సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీజీ పేరు తొలగింపుకు నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ మండలం అజీజ్ నగర్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఏ గ్రామానికి వెళ్ళిన గాంధీ మహాత్ముడు దర్శనమిస్తారని తెలిపారు. ఆ నాడు ప్రతి పల్లెల్లో గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను పెట్టుకొని ఆరాధించారని గుర్తు చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసి స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీ ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉపాధి కోసం వలసలు చూసి చలించిపోయి మన్మోహన్ తో చర్చించి ఉపాధి పథకం తీసుకొచ్చారని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కులం మతం పేరిట రాజకీయం చేయడం పరిపాటిగా మారిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అన్నారు ఇప్పటివరకు 24 కోట్ల ఉద్యోగాలు రావాలన్నారు. వచ్చే ఉద్యోగాల మాట దేవుడు ఇరుగు ఉన్న ఉద్యోగాలు ఊడిపోయే పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. దూర దృష్టిగల నాయకుడు జవహర్లాల్ నెహ్రూ అనేక సంస్థలను నెలకొల్పారన్నారు. దేవుడు అందరికీ సమానమే అని కానీ దేవుళ్ళ పేరిట మతాల మధ్య చిచ్చుపెట్టే పరిస్థితి నేడు దేశంలో కొనసాగుతుందన్నారు. 10 సంవత్సరాల పైగా మోడీ వెలగబెట్టింది ఏమీ లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ సెక్రెటరీ జిల్లా వంశీ చంద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఎమ్మెల్యేలు పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు మాజీ ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసిలు పాల్గొన్నారు.

వాట్సాప్ యూజర్లకు సజ్జనార్ హెచ్చరిక

విశాలాంధ్ర - హైదరాబాద్ : హైదరాబాద్ నగర ప్రజలకు, ప్రత్యేకంగా వాట్సాప్ వినియోగదారులకు వరుసగా సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక హెచ్చరిక జారీ చేశారు. వాట్సాప్‌లో Hey...... మీ ఫోటో చూశారా?" అంటూ ఏదైనా సందేశం వస్తే అది ఎవరినుంచి వచ్చినా సరే ఏ పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. సాధారణంగా మనకు తెలిసిన వారి పేరు, డిపి కనిపిస్తే నమ్మేసే మనస్తత్వాన్ని దొంగలు ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. ఈ తరహా లింకులు 'ఘోస్ట్ పేయిరింగ్' స్కామ్ భాగమని సజ్జనార్ వివరించారు. లింక్‌ను ఓపెన్ చేస్తే నకిలీ WhatsApp Web లాగిన్ పేజీ తెరుచుకుంటుంది. అక్కడ వివరాలు ఎంటర్ చేస్తే అకౌంట్ హ్యాకర్ల చేతుల్లో పడిపోతుంది. తర్వాత ఆ హ్యాకర్లు యూజర్ పేరుతో ఇతరులకు మెసేజ్‌లు పంపిస్తూ డబ్బు దోచుకునే మోసాలకు పాల్పడతారు. కావున తెలియని లేదా సందేహాస్పద లింకులు ఎప్పుడూ క్లిక్ చేయవద్దని సూచించారు. తెలిసిన వారి నుంచి వచ్చినా కూడా ముందుగా కాల్ లేదా వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే సైబర్ క్రైమ్‌కు సమాచారమివ్వాలని తెలియజేశారు. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగినకొద్దీ ఇలాంటి మోసాలు మరింత చాకచక్యంగా జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. డిజిటల్ భద్రత ఇప్పుడు వ్యక్తిగత భద్రతంతే కీలకమయింది చిన్న అజాగ్రత్త పెద్ద నష్టానికి దారి తీస్తుందని సజ్జనార్ హెచ్చరికలు గుర్తు చేస్తున్నాయన్నారు.

కన్నుల పండువగా 'తందనాన'

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: అన్నమాచార్య భావన వాహిని ఆధ్వర్యంలో ద్మశ్రీ డా. శోభారాజు నిర్వహించిన తందనాన - గ్రాండ్ ఫైనల్స్ ఘనంగా మరియు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమం ముందుగా విష్ణు సహస్రనామ పారాయణంతో ప్రారంభమై, అనంతరం సన్నాయి, మేళం, వేద పఠనంతో భక్తి వైభవంగా నిర్వహించబడింది. తదుపరి అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులు 'హరి అవతారమీతడు, నడిచే వాత్సల్యం, శ్రీ చిన్నజీయర్ స్వామి' అన్నమాచార్య కీర్తనలను పూజ్యులు శ్రీ చిన్నజీయర్ స్వామి సమక్షంలో ఎంతో భక్తి భావంతో, శ్రద్ధగా ఆలపించారు. అనంతరం గ్రాండ్ ఫైనల్‌కు ఎంపికైనవారు 'సిన్నెక్క రాజీవలోచనాయ, కొండలలో నెలకొన్న, తిరుమల గిరిరాయ' వంటి అన్నమాచార్య సంకీర్తనలతో పాటు మరికొన్ని కీర్తనలను ఆలపించగా, మొత్తం 12 మంది పాల్గొనేవారు ఈ దశలో తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలకు "వందేమాతరం శ్రీనివాస్", ప్రముఖ గాయని 'సునీత' న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి, పాల్గొన్న కళాకారులకు అమూల్యమైన సూచనలు, సలహాలు అందిస్తూ హృదయపూర్వకంగా ప్రోత్సహించి ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ దర్శకులు శేఖర్ కమ్ముల, ప్రముఖ గాయని గాయత్రి హాజరై, కార్యక్రమానికి మరింత గౌరవం చేకూర్చారు. ఈ సందరేగా శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, డా. శోభారాజు పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. ఆమె గాన స్వరం, పాటల లోతు తనను ఎంతో ప్రభావితం చేసిందని పేర్కొంటూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం ప్రముఖ గాయని సునీత మాట్లాడుతూ, పాల్గొన్న ప్రతిభావంతులను ప్రశంసిస్తూ, భక్తి సంగీతం ద్వారా మన సంస్కృతి పరిరక్షణ జరుగుతోందని పేర్కొన్నారు.

ఐఐఐడీ మేనేజింగ్ కమిటీ గీతం సందర్శన

విశాలాంధ్ర, పటాన్ చెరువు : ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ), హైదరాబాదు ప్రాంతీయ చాప్టర్ యొక్క మేనేజింగ్ కమిటీ సభ్యులు అధికారక సందర్శనలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను ఇటీవల సందర్శించారు. సందర్శనలో భాగంగా, ఆర్కిటెక్చర్ స్కూల్ విద్యా వ్యవస్థ, అక్కడి స్థితిగతులు, కీలకమైన మౌలిక సదుపాయాలను కమిటీ సమీక్షించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ వర్క్ ఎగ్జిబిషన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, కమిటీ సభ్యులు అక్కడున్న విద్యార్థులతో నేరుగా సంభాషించారు. ఆవిష్కరణ, డిజైన్ సున్నితత్వం, విద్యాపరమైన కఠోరతను ప్రతిబింబించే విద్యా ప్రాజెక్టుల ప్రత్యేక ప్రదర్శనను కూడా కమిటీ సభ్యులు వీక్షించారు. ట్రిపుల్ ఐడీ ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్. బందన్ కుమార్ మిశ్రా ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ విద్యలో రాణించడానికి సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించడంతో పాటు ట్రిపుల్ ఐడీ హైదరాబాదు చాప్టర్ సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అర్థవంతమైన విద్య, వృత్తిపరమైన సహకారాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్శనను అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నిగ్ధ రాయ్ సమన్వయం చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర, బషీర్ బాగ్: బాలచెలిమి జాతీయ బాలల కథల పురస్కారాల-2025 కార్యక్రమం హిమాయత్‌నగర్ లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా బాలసాహిత్యానికి సేవలందిస్తున్న యువ కథాకారులు, రచయితలను ఈ కార్యక్రమం ఘనంగా సత్కరించారు. మూడు విభాగాల్లోని ఉత్తమ కథల నుంచి మొత్తం 36 మంది విజేతలను ఎంపిక చేసింది. బహుమతుల కారక్రమ ప్రారంభోత్సవానికి గరిపల్లి అశోక్ ఆహ్వానించగా, మణికొండ వేదకుమార్ సభకు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా చైర్మన్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ రియాజ్, అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ డా. రావి శారద, చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, ధనుంజయ, మాడభూషి లలితా దేవి లు విచ్చేశారు. ఈ సందర్భంగా మణికొండ వేదకుమార్ మాట్లాడుతూ నవంబర్ 20న 2019 మొదటి గ్రంథాలయం పోచంపల్లిలో ఏర్పాటు చేశామన్నారు. కరోనా సమయంలో మాస్క్‌తో బాలచెలిమి గ్రంథాలయాలు పనిచేశాయన్నారు. గరిపల్లి అశోక్ కన్వీనర్ గా గ్రంథాలయాలు స్థాపన విస్తృతం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాలకు బాలచెలిమి కన్వీనర్లు, చిత్రకారులు ఉండి బాలచెలిమిని ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారనీ పేర్కొన్నారు.పది జిల్లల బడిపిల్లలకథల, పెద్దలు సాహితీ వేత్తల రాసిన కథల సంకలనాలు వేయడం జరిగిందన్నారు. చిత్రకారుల కృషి మరువలేని దన్నారు. బాలచెలిమి పత్రిక బాలలకు చేరేలా కృషి చేయాలన్నారు. అనంతరం డా.రియాజ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు బాలచెలిమి సంకలనాలు ఎంతగానే తోడ్పడతాయన్నారు. బాలచెలిమి పత్రిక తెలుగుతో పాటుగా వివిధ భాషలలోకి అనువాదం చేసి, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కరీంనగర్ కోటిలింగాల వద్ద లభించిన లిపి రూపం రూపాయిగా మారిందని, కృష్ణ, గోదావరి తీరాల లిపి తెలంగాణలోనే లభించిదని, తెలంగాణ ఉద్యమ సమయంలో దక్కన్ ల్యాండ్ పత్రిక ఎంతగానే సహాయ పడిందన్నారు. పర్యావరణ దృక్పథం వేదకుమార్ లో ఉందన్నారు. అమరవాది నీరజ,పుప్పాల కృష్ణమూర్తి,భీంపల్లి శ్రీకాంత్ ,అమ్మిన శ్రీనివాస రాజు, గిరిజ,వడ్డేపల్లి వెంకటేష్ ,హస్మతుల్లా, బైతి దుర్గయ్య , రాజమౌళి పాల్గొన్నారు.

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 446 / 2024
O.S.No. 226 / 2015
Chittem Ravindranath & another ...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others ...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENT No.51
R51) Doddamareddy Raghu Kumar Reddy, S/o late Eswar Reddy, R/a plot No.201, Shyamala Building, Sree Balaji Residency, Begumpet, Hyderabad-16
Please take notice that the petitioners/plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 30.01.2026 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on 30.01.2026 at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 30.01.2026
By order
B.UDAYA KUMAR
ADVOCATE,
Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 447 / 2024
O.S.No. 226 / 2015
Chittem Ravindranath & another ...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others ...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENT No.51
R51) Doddamareddy Raghu Kumar Reddy, S/o late Eswar Reddy, R/a plot No.201, Shyamala Building, Sree Balaji Residency, Begumpet, Hyderabad-16
Please take notice that the petitioners/plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 30.01.2026 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on 30.01.2026 at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 30.01.2026
By order
B.UDAYA KUMAR
ADVOCATE,
Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

IN THE COURT OF THE 12th ADDITIONAL DISTRICT JUDGE: SRIKALAHASTI
I.A.No. 448 / 2024
O.S.No. 226 / 2015
Chittem Ravindranath & another ...Petitioners/Plaintiffs
Vs.
Chittem Venkataramana & others ...Respondents/Defendants
I.A. NOTICE TO RESPONDENT No.51
R51) Doddamareddy Raghu Kumar Reddy, S/o late Eswar Reddy, R/a plot No.201, Shyamala Building, Sree Balaji Residency, Begumpet, Hyderabad-16
Please take notice that the petitioners/plaintiffs filed the above petition in the Honourable Court and it is posted to 30.01.2026 for you appearance before the above said Court. If you have got any objection, you may appear before above Court on 30.01.2026 at 10-30 A.M either in person or through an Advocate and file your objections. If you fail to do so, the matter will be decided ex parte.
Suit is posted to 30.01.2026
By order
B.UDAYA KUMAR
ADVOCATE,
Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

ఫారం ఐఎన్‌సి-26

(కంపెనీల (ఇన్ కార్పొరేషన్) నిబంధనలు, 2014 నిబంధన 30కి అనుగుణంగా)
రీజియనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారి ముందుకు,
కంపెనీల చట్టం 2013, సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీలు (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 కు సంబంధించిన విషయంలో
మరియు
ఎస్ఇజెడ్-యూనిట్ 2, లెవల్ 7, బిల్డింగ్ నం.హెచ్06, హైటెక్ సిటీ2, ఫీనిక్స్ ఇన్ఫో సిటీ, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500081 నందు రిజిస్టర్డ్ ఆఫీసు కలిగియున్న
ఎం/ఎస్. కోనీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
(సిఐఎన్-యు72200టిజి2007పిటిసి056014) విషయంలో
...పిటిషనర్

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా.. కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసును ఎస్ఇజెడ్-యూనిట్ 2, లెవల్ 7, బిల్డింగ్ నం.హెచ్06, హైటెక్ సిటీ2, ఫీనిక్స్ ఇన్ఫో సిటీ, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500081 నుండి కేజీ 360, ఐటీ బిజినెస్ పార్క్, రెండవ అంతస్తు, ప్లాట్ నెం. 41 నెం. 232/1, డాక్టర్ ఎంజీఆర్ సలై, ఓఎంఆర్ బైపాస్ రోడ్, పెరుంగుడి, చెన్నై-600096, తమిళనాడుకు తరలించేందుకు 03 డిసెంబరు, 2025 నాటి అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానానికి లోబడి కంపెనీ అనుబంధ మెమొరాండంలో సవరణకు ధ్రువీకరణ కోరుతూ కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 13 కింద కేంద్రప్రభుత్వా(రీజియనల్ డైరెక్టర్)నికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ప్రతిపాదించడమైనది.
కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం మార్పు ప్రతిపాదన వల్ల తమ ప్రయోజనాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్న ఏ వ్యక్తి అయినా, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు (14) రోజులలోపు, తమ అభ్యంతరాలను అఫిడవిట్‌తో సహా, తమ ప్రయోజనాల స్వభావాన్ని మరియు వ్యతిరేకతకు గల కారణాలను పేర్కొంటూ, ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in)లో ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారం దాఖలు చేయడం ద్వారా గానీ, లేదా స్వయంగా అందజేయడం ద్వారా గానీ, లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గానీ రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, హైదరాబాద్- 500 068, తెలంగాణ చిరునామాకు పంపవచ్చు. అదే సమయంలో, దరఖాస్తుదారు కంపెనీకి దిగువ పేర్కొన్న చిరునామాలోని దాని రిజిస్టర్డ్ కార్యాలయానికి ఒక నకలును పంపాలి:
"ఎస్ఈజెడ్-యూనిట్ 2, లెవల్ 7, బిల్డింగ్ నం.హెచ్06, హైటెక్ సిటీ2, ఫీనిక్స్ ఇన్ఫో సిటీ, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, హైదరాబాద్ -500081, తెలంగాణ, ఇండియా.

అప్లికెంట్ తరఫున
కోనీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
సం/-
కె విశ్వనాథన్
హోదా: డైరెక్టర్
డిఐఎన్: 01851298

ప్రదేశము : హైదరాబాద్
తేదీ : 15 డిసెంబరు, 2025

వినియోగదారుల నమ్మకమే బ్యాంక్ పురోగాభివృద్ధికి పునాది

విశాలాంధ్ర, హైరాబాద్ : వినియోగదారుల నమ్మకమే బ్యాంక్ పురోగాభివృద్ధికి పునాది అని, ఇందుకు ఉద్యోగులు పారదర్శకతతో సేవలను అందించాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్ అన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ ఆధ్వర్యంలో బ్యాంక్ 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకులు హైదరాబాద్. కోఠి లో ఘనంగా జరిగాయి. జోనల్ హెడ్ కె.ధారాసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా రిటైర్డ్ ఎండి-సిఈఓ ఎం.వి.రావు మాట్లాడుతూ 1911లో సర్ సోరాబ్జీ పోచ్ ఖానావాలా స్థాపించిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేక ఒడుదుడుకులను ఎదుర్కొన్నదని, మొక్కవోని దీక్షతో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని బ్యాంక్ కార్యకలాపాలను విస్తరించుకుంటూ పురోగాభివృద్ధి సాధించడంతో పాటు దేశ అభివృద్ధిలో సైతం కీలక పాత్రను పోషిస్తున్నదన్నారు. వినియోగదారులకు అవసరమైన సేవలను అందిస్తూ వారి అభివృద్ధికి సైతం బాటలు వేసిందన్నారు. ప్రస్తుతం మారుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా బ్యాంక్ సైతం మార్పులతో ముందుకు సాగాలని సూచించారు. వినియోగదారులు ఏమి కోరుకుంటున్నారో ఎప్పటికప్పుడు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పారదర్శకత, బాధ్యతయుత జవాబుదారితనంతో కూడిన సేవలను అందించాలని సూచించారు. ఇది బ్యాంక్ పురోగాభివృద్ధికి బాటలు వేయడమే కాకుండా ఉద్యోగులకు సైతం వ్యక్తిగత జీవితానికి ఎంతో ఉపయోగపడుతాయని ఎం.వి.రావు తెలిపారు. హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్ జోనల్ పరిధిలో రూ.50 వేల కోట్ల లావాదేవీలను లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ఈ గమ్యాన్ని అతిత్వరలో అందుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యాంక్ 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 15 నుంచి వివిధ సేవ కార్యక్రమాలు "గ్రో ఏ ప్లాంట్ - సేవ్ ది ప్లానెట్ "నినాదంతో నాగోల్ బండ్లగూడ సహభావన టౌన్ షిప్‌లో మరియు జీఎస్ఐలో 115 మొక్కలను నాటామని, నాగోల్‌లో స్టే ఫిట్-స్టే హెల్తీ వాక్తన్ నిర్వహించామని, స్వఛతే అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్ హై స్కూల్‌లో స్వచ్ఛ భారత్, స్వస్థ భారత్ పేరుతో శ్రమదానం నిర్వహించామని, సేవాహి సంకల్ప్ అనే పేరుతో హయత్ నగర్ హెల్ప్ ఫర్ గుడ్ అనాథ ఆశ్రమంలో సిఎస్ఆర్ ద్వారా ఫ్రిడ్జ్, రైస్ బాగ్స్, వాటర్ డిస్పెన్సెర్‌లను దానం చేశామని, సైదాబాద్, ప్రిన్స్ టౌన్ హై స్కూల్‌లో క్విజ్ పోటీఏర్పాటు చేసి గెలిచినా విద్యార్థులకు బహుమతులు అందజేశా మని అలాగే జోనల్ కార్యాలయంలో హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 115వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురుని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా బ్యాంక్ వివిధ విభాగాలలోని ఉత్తమ వినియోగదారు లతో పాటు బ్యాంక్ ఉన్నతికి కృషి చేసిన పలువురు రిటైర్డ్ అధికారులను, ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన వివిధ శాఖల అధికారులను హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన పలువురికి బహుమతులను అందజేశారు.

ప్రకృతి విపత్తులపై మాక్ డ్రిల్

విశాలాంధ్ర, హైదరాబాద్ : ప్రకృతి విపత్తులపై హైడ్రాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్ వ్యూ ప్రాంతంలో సోమవారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు డిఆర్ఓ ఈ వెంకటాచారి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమం నిర్వహణపై అగ్నిమాపక, ఎన్ ఆర్ డి ఎఫ్, మెడికల్ ,రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న, హైడ్రా డీఎఫ్ఓ యజ్ఞ నారాయణ, సీఈ విద్యుత్ శాఖ అధికారులతో కలసి మాట్లాడారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు చేపట్టాల్సిన రెస్క్యూ చర్యలు, బాధితుల తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, వైద్య సహాయం అందించే విధానంపై అవగాహన కల్పించడమే ఫుల్ మోక్ ఎక్సర్సైజ్ ముఖ్య ఉద్దేశమని సంబంధిత శాఖ అధికారులకు వివరించారు. ఈ ఈవెంట్ కు జిల్లా ఫైర్ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ వ్యూ ప్రాంతంలో చేపట్టిన ఏర్పాట్లను నిర్దేశించిన సమయానికి పూర్తిచేసి అందుబాటులో ఉంచాలని అలాగే కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు నిర్వహణ విధివిధానాలపై సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీలు రవి, శ్రీనివాస్, ఎన్ఆర్డిఎఫ్ మేనేజర్ భూపేందర్ కుమార్, పోలీస్, రెవిన్యూ, జిహెచ్ఎంసి, విద్యుత్, ఆర్ అండ్ బి, హెచ్ఎండిఏ, ఇరిగేషన్, పశుసంవర్ధక తదితర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'హజ్రత్ సదుల్లా షా ముల్లా హుసేని సర్కార్ దర్గా'లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర,షాద్ నగర్, రూరల్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫారుక్‌నగర్ మండలం చౌలపల్లి గ్రామ శివారులోని దొంతిగుంట తండాలో ఉన్న హజ్రత్ సదుల్లా షా ముల్లా హుసేని సర్కార్ దర్గాలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దొంతిగుంట తండా సర్పంచ్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ ఖాజా ఇద్రిస్ అహ్మద్ హాజరై, నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో దొంతిగుంట తండా సర్పంచ్ రవి నాయక్‌తో పాటు చౌలపల్లి సర్పంచ్ జంగయ్య, మెగిలిగిద్ద సర్పంచ్ కృష?య్య,పీర్ల గూడా సర్పంచ్ కుమారుడు సద్దాం గౌరి, ఉపసర్పంచ్ రాము, నాయకులు మంగులాల్ నాయక్,మాజీ సర్పంచ్ కిషన్, గ్రామపంచాయతీ సభ్యులు, మాజీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు మరియు పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దొంతిగుంట తండా దర్గా భక్తులందరికీ శాంతి, సుఖసమృద్ధులు ప్రసాదించే పవిత్ర స్థలం. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా దర్గాకు వచ్చి ప్రార్థనలు చేయడం మన భారతీయ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనం. ఇక్కడ చేసిన ప్రార్థనలు ప్రజల జీవితాల్లో శుభఫలితాలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అని అన్నారు. ఈ ప్రత్యేక పూజలతో దొంతిగుంట తండా దర్గా పరిసర ప్రాంతాలు భక్తి వాతావరణంతో కనుల పండుగగా మారాయి. గ్రామస్తులు,మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

నీరజ ఫెర్టిలిటీ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ శ్రీరామ్ నగర్ బి బ్లాక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ నీరజ ఫెర్టిలిటీ హాస్పిటల్‌ను శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పీఏసీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నీరజ,కిరణ్, నాయకులు చాంద్ పాషా, అనిల్ యాదవ్, మల్లేష్ యాదవ్ ,మల్లేష్ గౌడ్, పవన్, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి మంజీర డైమండ్ హైట్స్‌లో గో హెల్త్ క్లినిక్స్, ఎన్ఆర్ విజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ రోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సదర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు. పెరుగుతున్న వైద్య ఖర్చుల దృష్ట్యా, కార్పొరేట్ వైద్య సంస్థలు సమాజంపై తమ బాధ్యతను గుర్తించి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తరచూ ఇలాంటి ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకంగా కంటి ఆరోగ్యం, సాధారణ వ్యాధుల పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ వంటి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే సేవా కార్యక్రమాల్లో యువత, స్వఛరేద సంస్థలు, వైద్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అపార్ట్మెంట్ సభ్యులు, వైద్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సైబరాబాద్‌లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 409 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 290 ద్విచక్ర వాహనదారులు, 23 ఆటోలు, 95 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత -2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హెూమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. 15వ తేదీ నుంచి 20 వరకు మొత్తం 756 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 02 మందికి జరిమానా, జైలు శిక్ష, సోషల్ సర్వీస్, 754 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

విపత్తులపై మాక్ ఎక్సర్ సైజ్ ఏర్పాట్లు

విశాలాంధ్ర ప్రతినిధి - రంగారెడ్డి: ప్రకృతి విపత్తులు, పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అవగాహనతో పాటు సన్నద్ధతను మరింత పెంపొందించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో ఈనెల 22న జిల్లాలో ప్రయోగాత్మకంగా నిర్వహించనున్న మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాక్ ఎక్సర్ సైజ్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై ఆదివారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మాక్ డ్రిల్ నిర్వహణకు నిరీ?త ప్రణాళిక, ఆయా శాఖల బాధ్యతలు, అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే చేపట్టాల్సిన తక్షణ చర్యలు, సమన్వయం, సమాచార వ్యవస్థ, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మాక్ డ్రిల్‌ను ఈ నెల 22 సోమవారం నందిగామ మండలం మేకగూడ లోని నాట్కో పరిశ్రమ ఆవరణలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విపత్తులు, వరదలు, ఊహించని రీతిలో ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలా స్పందించాలి, ఆస్తి, ప్రాణనష్టం నివారించేందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, వివిధ శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ఈ మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కలుగుతుందని, విపత్తులను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధత ఏ మేరకు కలిగి ఉన్నామనేది అవగతం అవుతుందని అన్నారు. మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విపత్తుల పై సమాచార సేకరణ, తక్షణమే స్పందించేందుకు వీలుగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెం: 040-23237416, 9849906949 ఏర్పాటు, సమాచార మార్పిడి, ప్రజలను అప్రమత్తం చేయడం తదితర వాటిపై కలెక్టర్ సూచనలు చేశారు. ఇది కేవలం మాక్స్ ఎక్సైజ్ మాత్రమే అని, దీని ద్వారా ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు భయపడకుండా, ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ మాక్ ఎక్సైజ్ ను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి వదంతలను ప్రచారం చేయొద్దని జిల్లా కలెక్టర్ కోరారు.

అయ్యప్పకు మైనంపల్లి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర, మల్కాజిగిరి : గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో లక్ష్మీరాజు స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, గుండా నిరంజన్, వైనాల ప్రవీణ్ సిరిగిరి రాజు పిట్టల శ్రీనివాస్, ఫరీద్, వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్,సయ్యద్ యూసుఫ్ బాయ్,ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికీ కృషి

విశాలాంధ్ర-కుత్బుల్లాపూర్ : సబ్బండ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 53వ జన్మదిన సందర్భంగా ప్రగతి నగర్ వైఎస్ఆర్ విగ్రహమునందు రామకృష్ణారెడ్డి (ఆర్ కే),ఏవీ రెడ్డి,భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఆరే శ్యామల రెడ్డి,కారుమూరి వెంకట్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి అతిథులుగా పాల్గొని వైఎస్ఆర్ విగ్రహముకు పూలమాలలు వేసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, జగన్మోహన్‌రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

విశాలాంధ్ర-దుండిగల్: తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మండిపడ్డారు. దుండిగల్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి అధ్యక్షతన జిహెచ్ఎంసి లో విలీనం అనంతరం కంజర్వేషన్,ఇతర జోన్ ల మార్పిడి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులు గురిచేసే విధానం పై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,లోక్ సత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పాల్గొని రైతు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రజలకోసం ఎన్నుకోబడిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమస్యలు లేకుండా చేయాల్సింది పోయి ప్రజలను పీడించే విదంగా తయారై భూములను అమ్ముకొని,జోన్ల మార్పిడి కోసం కమిషన్ కోసమే పనిచేస్తుందని తెలిపారు.పంచాయతీ నుండి మున్సిపల్,మున్సిపాలిటీ నుండి జిహెచ్ఎంసి లోకి మార్చడం ఎంత సులువు చేశారని, జోన్ల మార్పిడి చేసి కంజర్వేషన్ జోన్లు కూడా ఎత్తివేయాలని మీడియా సమక్షంలో కోరారు.లేని యెడల అన్ని పార్టీలను కలుపుకొని జేఏసీ గా ఉద్యమించాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బౌరంపేట్ ఓఆర్ఆర్ పక్కనే ఎస్ డి జెడ్ లో ఉన్నా కూడా రింగ్ రోడ్డు లో భూమి కోల్పోయిన కానీ ఎదురుగా రోడ్డు ఎక్కడానికి లేదని, కంజర్వేషన్ జోన్ ఉండడం వలన ఇద్దరు కొడుకులున్న కుటుంబం ఒక ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు.వెంటనే జోన్ మార్పిడికి బీజేపీ నాయకులు,పెద్దలు చొరవ తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు,బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి,నల్ల రామచంద్ర రెడ్డి,బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ,రైతులు దర్శన్ రెడ్డి,శంకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,ఆర్ కృష్ణ, ముదిరాజ్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ,అంజిరెడ్డి,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర, పటాన్ చెరువు : తెలంగాణ ప్రాంతంలో నిర్వహించే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించిన మల్లన్న స్వామి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరర్భగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సందీప్, రామకృష్ణ, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో నీటి సదుపాయం ఏర్పాటు

విశాలాంధ్ర, మల్కాజిగిరి : ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్ళ బస్తీ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోర్వెల్ నీటి సదుపాయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక కాలనీవాసులతో కలిసి బోర్వెల్ నీటి సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం అత్యంత అవసరమని, ముఖ్యంగా నీటి సదుపాయం ఉండటం వల్ల ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్మశాన వాటికలో నీటి సదుపాయం కల్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మురుగేష్, కృష్ణ, బాబురావు, వెంకటేష్, రాజేష్, సంతోష్, మురళి నాయుడు, తాళ్ళ బస్తీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర, హైదరాబాద్ : 2025 ఫాల్ సీజన్ అడ్మిషన్లకు మైనారిటీ విద్యార్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. యుఎస్ఏ, యు.కె.ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్ మరియు న్యూజిలాండ్ వంటి దేశాలలోని విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా డాక్టరేట్ కోర్సులను అభ్యసించడానికి ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ / ఆర్థిక సహాయం మంజూరు కోసం అర్హతగల మైనారిటీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ / డాక్టరేట్ కోర్సులలో జూలై 1, 2025 నుండి డిసెంబర్ 31, 2025 వరకు ప్రవేశం పొందిన విద్యార్థులు https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా 20 తేదీ నుంచి జనవరి 19సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థించారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.20 లక్షల వరకు స్కాలర్‌షిప్ పాటు ఒక టికెట్ ఛార్జీ లేదా వాస్తవ రుసుము, ఏది తక్కువైతే అది మంజూరు చేయబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు https://telanganaepass.cgg.gov.in లేదా జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాలయం, హైదరాబాద్, రూమ్ నెం.603, 6వ అంతస్తు, హజ్ హౌస్ భవనం, నాంపల్లి, హైదరాబాద్, 500001, ఫోన్ నెం.040-23240134ని సంప్రదించగలరు.

ఎరుపెక్కిన పుదుచ్చేరి

పుదుచ్చేరి: భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వేడుక పుదుచ్చేరిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించగా, నాయకులతో పాటు వందల సంఖ్యలో పార్టీ అభిమానాలు హాజరయ్యారు. సీపీఐ కార్యదర్శి అనీరాజా, పుదుచ్చేరి కార్యదర్శి ఏఎం సలీంతో పాటు అనేక మంది నాయకులు ప్రసంగించారు. పుదుచ్చేరిలో సీపీఐ ఘన చరిత్రను నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఫ్రెంచ్ వలసవాద పాలన నుంచి నేటి వరకు అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయని తెలిపారు. కార్మిక హక్కులు, సామాజిక న్యాయం కోసం సీపీఐ రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. శ్రామిక వర్గ ప్రయోజనాలు, ప్రజాస్వామిక విలువల పరిరక్షణకు సీపీఐ కట్టుబడి ఉందని అన్నారు. సీపీఐకి లభిస్తున్న ఆదరణ దాని ఘన చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యమని వక్కాణించారు. ఎర్ర జెండా ఎప్పుడు ప్రజల పక్షాన్నే నిలుస్తుందని, అగ్రభాగాన నిలిచి వారి

హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీకి గణనీయమైన తోడ్పాటు అందించిన సీనియర్లను అనీరాజా శాలువా కప్పి సత్కరించారు.

నక్సలిజం ముసుగులో గిరిజనుల హత్య

కేంద్రం ఆదేశాలు పాటిస్తున్న ఎన్నికల సంఘం

సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా

పట్నా: నక్సలిజంపై పోరు నెపంతో గిరిజనులను చంపేస్తున్నారని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. యాంటీ నక్సల్ ఆపరేషన్ల పేరిట ఆదివాసీలపై హింసను పాలకులు సమర్థించుకుంటున్నారని దుయ్యబట్టారు. బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా అమాయక గిరిజనులను హతమారుస్తున్నారని, అంతర్గత భద్రత ముసుగులో మారణహోమాన్ని సమర్థించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బీహార్ రాజధాని పట్నాలో రెండు రోజుల పాటు జరిగిన పార్టీ సమావేశాల్లో భాగంగా దేశ భద్రతా విధానాలతో పాటు ఎన్నికల కమిషన్ పనితీరును డి.రాజా విమర్శించారు. నక్సలిజం అంతమే లక్ష్యమని చెప్పుకుంటూ గిరిజనులపై దురాగతాలను సర్కారు సాగిస్తోందన్నారు. సంస్థాగత వేధింపులు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న వారి చెప్పుచేతుల్లోకి ఎన్నికల సంఘం వెళ్లిందని దుయ్యబట్టారు. 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను నిర్వహించినప్పుడు... అసోంలో ఎందుకు చేపట్టలేదని డి.రాజా ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎస్ఐఆర్ జరుగుతోందని వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం నడుచుకుంటోందని, అధికారంలో ఉన్న వారు ఆడించినట్లు ఆడే కీలుబొమ్మగా రాజ్యాంగబద్ధ వ్యవస్థ మారిందని అన్నారు. ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో రాజకీయ లబ్ధికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రైతులు, కార్మికుల ప్రయోజనాలను పణంగా పెట్టేస్తున్న ప్రభుత్వాలను గద్దె దించాలని రాజా పిలుపునిచ్చారు. సీపీఐ కార్యదర్శులు గిరీశ్ చంద్ర శర్మ, రామకృష్ణ పాండా, అనీరాజా కూడా ప్రసంగించారు. ఈనెల 26న బీహార్‌లో సీపీఐ శతాబ్ది వేడుక ఘనంగా నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో భాగంగా 11 మందితో నూతన రాష్ట్ర కార్యదర్శివర్గం, 31 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బీహార్‌లో పార్టీని మరింతగా బలోపేతం చేసుకోవడమే కాకుండా, క్షేత్రస్థాయి నుంచి రాజకీయ పోరాటాలను తీవ్రతరం చేసేందుకు పునర్వ్యవస్థీకరణ అవసరమని సీపీఐ నాయకులు వెల్లడించారు.

'నల్లూరి' యువతరానికి మార్గదర్శి

రావుల వెంకయ్య

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ప్రముఖ కమ్యూనిస్టు నేత నల్లూరి అంజయ్య... యువతరానికి మార్గదర్శి అని ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య అన్నారు. కొత్తపల్లి పంచాయతీ మారెళ్ళగుంటపాలెం పొత్తూరి సుబ్బమ్మ పేరయ్య కమ్యూనిటీ హాల్లో ఆదివారం సీపీఐ శతవసంతాలు... అంజయ్య శత జయంతి సభ జరిగింది. పార్టీ జిల్లా నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు అధ్యక్షతన జరిగిన సభలో రావుల వెంకయ్య మాట్లాడుతూ... భారతదేశ స్వాతంత్రోద్యమంలోనూ, దేశ పునర్నిర్మాణంలోనూ కమ్యూనిస్టు పార్టీ గర్వించదగిన పాత్ర వహించిందని చెప్పారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడటమే గాకుండా ప్రజా సంఘాలను నిర్మించి స్వాతంత్రోద్య మంలోకి ప్రజలను సమీకరించడంలో కమ్యూనిస్టు పార్టీ విశేష కృషి చేసిందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలకు స్వాతంత్రోద్య మంలో పాల్గొన్న ఆనవాళ్లు లేకపోయినా అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒంగోలు తాలూకా మారెళ్ళ గుంట పాలెంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మించటమే గాక, దళితుల పక్షాన నిలబడి తాగునీరు, వేతనాల పెంపునకు చరిత్రాత్మక పోరాటాలు నిర్మించిన ఘన చరిత్ర అంజయ్యదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలోనూ అజ్ఞాతవాసంలోకి వెళ్లాడని గుర్తు చేశారు. ఆయన జీవితం కమ్యూనిస్టు ఉద్యమానికి దిక్సూచిగా ఉంటుందని చెప్పారు. ప్రసాద్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య ఉద్యమ నాయకులను సహించలేకపోతున్నదని ఆరోపించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.హనుమారెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, ముప్ప రాజు అన్నపూర్ణ ప్రసంగించారు. అనంతరం నల్లూరి వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. అతిథులను ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు పావులూరి అంజయ్య వేదిక మీదకి ఆహ్వానించారు.

పని కాపాడుకుంటూ ఉద్యమించాలి

పాలకుల దుర్మార్గపు ఆలోచనలను తిప్పికొట్టాలి

రావులపల్లి రవీంద్రనాథ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: పాలక ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తూ... కార్మిక లోకాన్ని విస్మరిస్తూ... కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ విమర్శించారు. సాంకేతికత పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పని కాపాడుకుంటూ కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ శ్రీకాకుళం జిల్లా 15 మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక డైమండ్ పార్క్ నుంచి మునిసిపల్ గ్రౌండ్ వరకు కార్మిక శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు టి.తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి పాలకులు వారికి అనుకూలంగా మార్చుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను మార్చేందుకు తీసుకుంటున్న చర్యల పట్ల కార్మిక లోకం ఉద్యమాన్ని తీవ్రతరం చేసి, పాలకుల దుర్మార్గ ఆలోచనలను తిప్పికొట్టేలా ఉద్యమించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరమైతే ప్రభుత్వ ఉద్యోగాలు ఎలా వస్తాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక లోకందేనని అన్నారు. దేశ అభివృద్ధి యువత, కార్మికుల చేతుల్లోనే ఉందన్నారు. కార్మిక లోకం కన్నెర్ర చేస్తే గతంలో ఎన్నో ప్రభుత్వాలు కూలిపోయిన చరిత్ర ఉందని, మరలా ఉద్యమాలతో ఆ చరిత్రను తిరగరాయాలని పిలుపునిచ్చారు. కార్మిక లోకం అభ్యున్నతికి ఏఐటీయూసీ ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని రవీంద్రనాథ్ తెలిపారు.

పరిశ్రమల స్థాపనకు కార్మికుల సహకారం అవసరం : ఎమ్మెల్యే గొండు శంకర్

ఉత్తమ పరిశ్రమల స్థాపనకు కార్మికుల సహకారం ఎంతో అవసరమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఏఐటీయూసీ జిల్లా మహాసభలో ఎ పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వలసల జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు, నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు, యువతకు ఉపాధి కల్పించేందుకు, పరిశ్రమలు వచ్చేందుకు కార్మిక సంఘాలు కూడా సహాయ సహకారాలు అందించాలన్నారు. త్వరలో రూ.వెయ్యి కోట్లతో బీచ్ శాండ్ పరిశ్రమ స్థాపనకు కృషి చేస్తున్నామని తెలిపారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. సామాన్యులకు కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, ఏఐటీయూసీ నాయకులు చిక్కాల గోవిందరావు, శేషు, టి.ముత్యాల రావు, డి.కిరణ్, వై.సూర్యనారాయణ, బి.అప్పలరాజు, లబ్బ రాజు, కె.అప్పలరాజు, పార్థసారధి, వాసుదేవరావు, సునీత, సూర్య కళా, సీతమ్మ, షేక్ భాను, లక్ష్మి, రామ చంద్ర, రసూల్, సురేష్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అదీ త్యాగ రాజకీయమంటే...

అశోక్‌గజపతిరాజుకు సీపీఐ జాతీయ నాయకులు నారాయణ అభినందన



విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుకు చెందిన తన సొంత ఆస్తి నుంచి దాదాపు రూ.1,000 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వానికి విరాళంగా ఇవ్వడం పట్ల సీపీఐ సీనియర్ నాయకులు డాక్టర్ కె.నారాయణ అభినందనలు తెలిపారు. ఇది నేటి పాలకవర్గ రాజకీయాల కుళ్లిపోయిన స్థితిని బయటపెట్టారని, ప్రతిఫలంగా ఒక్క రూపాయి తీసుకోకుండా చేసిన నిర్ణయం నేటి దోపిడీ రాజకీయాలకు గుణపాఠం లాంటిందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో రూపాయి పెట్టుబడి పెట్టి, తద్వారా కోట్ల రూపాయలు సంపాదించే ఆలోచన ఉన్న తరుణంలో కేవలం అశోక్‌గజపతిరాజుకు చెందిన రూ.1,000 కోట్ల విలువైన సొంత భూమిని ఉచితంగా ఇవ్వడం ద్వారా రాజకీయాల్లో ఆదర్శవంతులుగా నిలిచారని తెలిపారు. బూర్జువా రాజకీయ నాయకులు ఎన్నికలను పెట్టుబడులుగా భావిస్తూ, అధికారాన్ని ప్రజా వనరులను దోచుకోవడానికి, భూమిని లాక్కోవడానికి, సహజ సంపదను దోచుకోవడానికి, కార్పొరేట్ యజమానులకు సేవ చేయడానికి ఉపయోగించే ప్రస్తుత కాలంలో అశోక్‌గజపతిరాజు చేసిన దానంతో వారంతా సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. సమాజం అశోక గజపతిరాజును అభినందించాలని కోరారు.

అశోకగజపతిరాజుకు అభినందనలు : సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

గోవా గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోకగజపతిరాజుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అభినందనలు తెలిపారు. విశాఖపట్నం భీమిలీ వద్ద ఏవియేషన్ ఎడ్యూసిటీ ప్రాజెక్టు కోసం రూ.1,000 కోట్ల విలువైన 136.63 ఎకరాల తన స్వంత భూమిని అశోకగజపతిరాజు ప్రభుత్వానికి ఇవ్వడం నేటి రాజకీయాలకు ఆదర్శనీయమని తెలిపారు. ఆయన ముందునుండీ కూడా తనకు ఏనాడూ అవినీతి మరక అంటకుండా విలువలతో కూడిన రాజకీయాలు నడిపారన్నారు. రాజకీయ అవినీతి, అక్రమాలు తారాస్థాయికి చేరిన నేటి పరిస్థితులలో ఆయన రాజకీయ నేపథ్యం అందరికీ అదర్శనీయమని పేర్కొన్నారు. అశోకగజపతిరాజు తండ్రి గారు పీవీజీ రాజు రాజవంశంలో జన్మించినప్పటికీ, సోషలిస్టు పార్టీలో చేరి సోషలిస్టు విధానాలు అవలంభించారని గుర్తు చేశారు. అశోకగజపతిరాజు విజయనగరంలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా అవసరాల కోసం వేల కోట్ల రూపాయల ఆస్తులను ఇచ్చారని తెలిపారు. రాజకీయాల్లో అత్యంత విలువలు పాటించి సమాజానికి అశోకగజపతిరాజు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. అశోకగజపతిరాజుకు సీపీఐ పక్షాన రామకృష్ణ అభినందనలు తెలిపారు.

తొలగించిన వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలి

ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: మెడికల్ విభాగంలో తొలగించిన 50 సంవత్సరాలు నిండిన శానిటేషన్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు జె. రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఈ నిబంధనను ఉపసంహరించుకోవాలంటూ గత నెలలో హైకోర్టును ఆశ్రయించగా తీర్పు అనుకూలంగా వచ్చిందని, దీని ప్రకారం తొలగించిన కార్మికులను తిరిగి నియమించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. కోర్టు తీర్పును స్వాగతించారు. అనంతపురంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజారెడ్డి మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలను కోరారు. ప్రభుత్వ రంగంలో 62 సంవత్సరాల సర్వీసు ఉండేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు ఎస్.రాజేశ్ గౌడ్, కృష్ణుడు, చిరంజీవి, మనోహర్, శోభ, వెంకటేశ్, రామాంజనేయులు, లక్ష్మీదేవి, ఫైమీదా, రాము, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర జాతీయ దినపత్రిక

సీనియర్ జర్నలిస్టులు, ట్రైనీ సబ్ ఎడిటర్లు కావలెను

74 సంవత్సరాల చరిత్ర కలిగిన విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో పని చేయడానికి సీనియర్ జర్నలిస్టులు, ట్రైనీ సబ్ ఎడిటర్లు కావాలి.

సీనియర్ జర్నలిస్టులు

సీనియర్ జర్నలిస్టులకు అనుభవానికి తగిన వేతనం ఇవ్వబడును. ఆసక్తిగలవారు నేరుగా విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం, చంద్రం బిల్డింగ్స్, విజయవాడలో 2025 డిసెంబరు 27వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరుకావలెను. వారికి రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఉంటుంది.

ట్రైనీ సబ్ ఎడిటర్లు

అర్హతలు : తెలుగులో రాయగల నేర్పు, ఆంగ్లభాషపై అవగాహన కలిగి ఉండాలి. లోకజ్ఞానం, వర్తమాన వ్యవహారాలపై పట్టు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలన్న తపన, పాత్రికేయ రంగం పట్ల ఆసక్తి కలిగి ఉండాలి. జనవరి 1, 2026 నాటికి 30 ఏళ్ళ వయసు మించనివారై, డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన వారై ఉండాలి.

ట్రైనీ సబ్‌ఎడిటర్లకు శిక్షణకాలంలో మొదటి సంవత్సరం రూ. 14,000, ఆ తర్వాత ప్రొబేషన్ పీరియడ్‌లో రూ. 15,000 చొప్పున నెలవారీ భృతి ఇవ్వబడును. అనంతరం ప్రతిభ ఆధారంగా వేతనం నిర్ణయించబడును. దరఖాస్తును e-mail : editorvisalaandhra2026@gmail.com మెయిల్‌కు, లేదా ఈ క్రింది చిరునామాకు ఫొటోతో సహా పంపించవలెను.

చిరునామా : ఎడిటర్, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక, చంద్రం బిల్డింగ్స్, చంద్ర రాజేశ్వరరావు రోడ్డు, చుట్టుగుంట, విజయవాడ - 520004,
వివరాలకు ఫోన్ నెంబర్ : 9590952106, 7997014006
e-mail : editorvisalaandhra2026@gmail.com

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No.148108 (TEL TEL/2017/75553), Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.

ఉపసర్పంచ్ కొనయ్యకు నర్సింహులు ఆధ్వర్యంలో సన్మానం

విశాలాంధ్ర-దమ్మపేట : దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికైన కుకలకుంట కోనయ్యను శనివారం ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్కరించారు. పార్టీ రాష్ట్ర రాజకీయ విభాగం (పొలిట్ బ్యూరో) సభ్యులు, రాష్ట్ర ఇన్చార్జి బక్కని నర్సింహులు, జిల్లా పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కట్రం స్వామి దొర, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల అధ్యక్షులు ఎండి వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు : ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

విశాలాంధ్ర - భద్రాచలం : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా క్షమించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. శనివారం భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజు పేట, జగదీశ్ కాలనీల్లో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం చెప్పట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఏఎస్పీ సారథ్యంలో ఈ తనిఖీ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 66 ద్విచక్ర వాహనాలను, 5 ఆటోలను, ఒక ట్రాలీను సీజ్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా 85 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారన్నారు.

అనంతరం కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మట్కాజూదం,కోడిపందాలు, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ సేవలను పొందాలని సూచించారు. ఈ సోదాల్లో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు తిరుపతి, స్వప్న, సతీష్, శ్యామ్, సీఆర్పిఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ జీయస్ పదవి నుండి శివ రామకృష్ణ తొలగింపు : ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హనుమంతరావు

విశాలాంధ్ర - బూర్గంపాడు : ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న జనరల్ సెక్రెటరీ ఎడారి శివరామకృష్ణ ను ఆ పదవి నుంచి తొలగించడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు తెలిపారు. కొన్నాళ్ల నుంచి ఆయన క్లబ్ నిబంధన వాడిని ధిక్కరిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా సొసైటీ అధ్యక్షుడిగా క్లబ్ సభ్యులతో తీర్మానం చేసి ప్రెస్ క్లబ్ జీయస్ గా ఉన్న శివరామకృష్ణ ను గత కొద్ది రోజుల క్రితమే తొలగించడం జరిగిందని శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు మాట్లాడుతూ ఎవరైనా సరే ప్రెస్ క్లబ్ నియమ, నిబంధనలను పాటించాలని కోరారు. ముందస్తుగానే అనుకున్న నిబంధనలు అతిక్రమించి ఉల్లంఘన, నిర్లక్ష్య ధోరణి వల్ల అతన్ని ప్రెస్ క్లబ్ సభ్యుల తీర్మానం తో తొలగించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న తనపై ఇటీవలే సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు చేశాడన్నారు. క్లబ్ కి సంబంధం లేని వ్యక్తులను తీసుకువచ్చి తనే స్వయంగా ప్రెసిడెంట్ అని ప్రకటించుకున్నాడని అలాంటప్పుడు తమ క్లబ్లో ఉండే అర్హత శివరామకృష్ణ కోల్పోయాడని తెలిపారు. ఆ వ్యక్తికి బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా సొసైటీ తో ఇక నుంచి ఎలాంటి సంబంధం లేదని, మండల ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. ఎప్పటిలాగే అందరి సహకారం, ప్రేమాభిమానాలు, తమ క్లబ్ కు ఉండాలని హనుమంతరావు అభ్యర్థించారు.

భద్రాచలంలో 9 అవతారాలలో దర్శనమిచ్చే శ్రీ సీతారామచంద్ర స్వామి

ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు

విశాలాంధ్ర - భద్రాచలం : భూలోక వైకుంఠంగా పిలిచే భద్రాచలంలో శ్రీ సీతా లక్ష్మణ సమేతుడైన రామయ్య కొలువై ఉన్న భద్రాచల దివ్య క్షేత్రంలో 9 అవతారాలలో దర్శనమిచ్చే శ్రీ సీతారామచంద్ర స్వామి ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులకు అలరించడం జరుగుతుందని దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు. శనివారం మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వైకుంఠ అధ్యయనోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఆధ్యాయ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వామివారు మత్స్యావతారంలో దర్శనమిచ్చారు. కొత్తగూడెంలోని అమృత వర్షిని మ్యూజిక్ అకాడమీ కుటుంబ సభ్యులకు సాంస్కృతిక కార్యక్రమాలలో అవకాశం ఇవ్వడంతో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో విధులు నిర్వహించే రాజేష్ ముద్ర లేఖ కుడి పిల్లలు ఆదిత్య, ఉదయశ్రీ, అధ్యయనశ్రీ మిథిలా స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని ఆచార్యుడు భక్తి గీతం ఆలపించారు. చిన్నారులు చక్కటి వంత పలుకుతూ అనుసరించి మధుర భక్తి గీతాలు ఆలపించి భక్తులకు, భద్రాచలం ప్రజలకు కనువిందు చేశారని ఈఓ అన్నారు. మిథిలా స్టేడియంలో అధ్యయనోత్సవాలు ప్రారంభానికి ముందు అమృత వర్షిని మ్యూజిక్ అకాడమీ సభ్యులు అర్ధనారీశ్వర స్వామి దేవాలయం వద్ద నుండి భక్తి గీతాలు ఆలపిస్తూ మిథిలా స్టేడియంలో జరిగే సంస్కృతిక కార్యక్రమంలో వారు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత వర్షిని మ్యూజిక్ అకాడమీ నిర్వాహకుడు ఉదయ భాస్కర్, శ్రీనివాస్, దామెర నరసింహారావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం

రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్

విశాలాంధ్ర, ఇల్లందు: తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఉద్యమం కేవలం ఒక రాజకీయ డిమాండ్ కాదని ఇది రెండున్నర కోట్ల బీసీ ప్రజల హక్కుల కోసం సాగుతున్న న్యాయపోరాటమని

బిసి సంక్షేమ సంఘం యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీలకు ద్రోహం చేయడానికి గతంలోని రాజకీయ పార్టీలు ప్రయత్నించాయని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు కాకుండా మోండికేస్తున్నట్లు ఆరోపించారు. శనివారం ఇల్లందులో బీసీ రిజర్వేషన్ సాధన కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం, రాజ్యాంగబద్ధ హక్కుల కోసం, రాబోయే తరాల బీసీల భవిష్యత్తు కోసం ఈ డిమాండ్ ఇకపై వెనక్కి తగ్గేది కాదని శ్రీనివాస గౌడ్ స్పష్టం చేశారు. కచ్చితంగా బీసీల 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు బిసిల ఐక్యత, సమిష్టి బలం అవసర మన్నారు. ఇల్లందు పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు మడత వెంకట్ గౌడ్ రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికైన తర్వాత మొదటి సారి బి సి రిజర్వేషన్ సాధన సమావేశం ఇల్లందులో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బిసి,ఎస్సీ,ఎస్టీ లు వృత్తులు వేరైన మన రక్తం ఒకటేనని చెప్పారు. అగ్ర వర? కులాల ఆధిపత్యంలో బి సి లు అణగదొక్కపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనం వార్డు కౌన్సిలర్ కావడం వరకె పరిమితమవుతున్నామని,అగ్రవరా?లు మాత్రం అన్ని రంగాలలో ఆధిపత్య స్థాయి పదవులు, ఆర్థిక వనరులు సమకూర్చుకుంటున్నారని వివరించారు. సమాజంలో అధిక శాతం ఓట్లు మనవైతే.. వాళ్ళు పదవులు, ఉద్యోగాల్లో, ఆర్థిక పెట్టుబడుల్లో ఎదుగుతున్నారని విమర్శించారు. అయితే అగ్రవర్ణపేదలకు తమ ఉద్యమం వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఇల్లెందు నుండి మొదలైన అనేక పోరాటాలు, ఆచరణలు విజయవంతం అయ్యాయని అదే స్ఫూర్తి తో నేడు ఇక్కడ జరిగిన బిసి రిజర్వేషన్ యాక్షన్ కమిటీ సమావేశం పోరాట రూప కల్పన విజయవంతం అవుతుందని శ్రీనివాసగౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జిల్లా, రాష్ట్ర నాయకులు, స్థానిక పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడుతాం : ఎమ్మెల్యే కోరం

బిసి సంఘాల ఐక్యవేదిక సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ రిజర్వేషన్లు అమలు కాకూడదని కేంద్ర ప్రభుత్వం అటు పుల్లలు వేస్తున్నట్లు విమర్శించారు. ఇల్లందు ప్రాంత వాసి మడత వెంకట్ గౌడ్ బిసి సంఘాల జెఎసి కన్వీనర్ గా నియమితులు అవ్వడం శుభ పరిణామమన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం అనే నినాదానికి మా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారన్నారని ఎమ్మెల్యే ఈ సందరరేగా గుర్తు చేశారు. ఇల్లందు ప్రాంతం లోని ఎస్టి బిసి ఎస్సి జనాభా కలిసి జీవనం కొనసాగిస్తుంటారనీ గుర్తు చేసారు. ఈ ప్రాంతంలో కులమతాలకు సంబంధం లేకుండా బంధు వరసలతో పిలుచుకుంటు కలిసి మెలిసి ఉంటామన్నారు. ఈ జిల్లాలో మేము షెడ్యూల్ కులాలకు చెందిన ఎమ్మెల్యేలం అయినప్పటికి బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు కేంద్రప్రభుత్వం పై కొట్లాడుతామని హామీ ఇచ్చారు. సదస్సుకు అతిధులుగా వచ్చిన ఎమ్మెల్యే కనకయ్య ను బిసి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ని గజమాలతో జెఏసి నేతలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మడత వెంకట్ గౌడ్, సోమేశ్వర్ గౌడ్, కోటగిరి రాజేందర్, సతీష్, ఎస్ డి. జానీ, మునాఫ్ తదితరులు పాల్గొన్నా

మహాత్మా గాంధీ పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలు తిప్పి కొట్టాలి

ఈనెల 21 ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఆందోళన

ఉపాధి పథకంలో గాంధీ పేరును మోదీ ప్రభుత్వం తొలగించడం కుట్ర పూరితం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న

విశాలాంధ్ర - కొత్తగూడెం అర్బన్ : మహాత్మా గాంధీ పేరును దేశపుటల్లో చెరిపేయాలనే కుట్రలు మోడీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వానికి ఎప్పటికీ సాధ్యం కావని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న స్పష్టం చేశారు. గాంధీయవాదం అనేది దేశ ప్రజల గుండెచప్పుడని అలాంటిది వ్యూహాత్మకంగా మహాత్మా గాంధీ చరిత్రను కూడా నిర్వీర్యం చేయాలనే కుట్రలు దేశ ప్రజలు క్షమించరని ఆమె విమర్శించారు. శనివారం ఆమె ఒక ప్రకటన లో వెల్లడిస్తూ ఆదివారం నాడు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యూపీఏ ప్రభుత్వ హాయంలో 2006న దేశ గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. గాంధీ పై బిజెపి కి ఉన్న ద్వేషంతో ఈ పథకం రద్దు చేస్తూ కేంద్రం పార్లమెంట్లో బిల్లు తీసుకొచ్చిందని, నిధులను తగ్గించడమే కాకా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు, పేదల కడుపు కొట్టేందుకు ఎన్డిఏ ప్రభుత్వ సారధి మోడీ కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో మహాత్మా గాంధీ ఫోటోలు చేబట్టి కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. సాధారణ శాసన ప్రక్రియ కాదని, ఒక చారిత్రాత్మక హక్కుల ప్రజా చట్టాన్ని బలహీనపరచడానికి భారతదేశంలో మహాత్మా గాంధీ పేరును, విలువను తొలగించటానికి ఒక పథకం ప్రకారం మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని విమర్శించారు. ఇలాంటి దుష్ట రాజకీయ ఎత్తుగడలను దేశ ప్రజలు సహించాలని ఏదో ఒక రోజు బిజెపి ప్రభుత్వం దీని మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. అందుకే ఈ పథకాన్ని రక్షించుకునేందుకు అన్ని స్థాయిలలో ఉన్న పార్టీ కార్యకర్తలు, కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పౌర సమాజం, కార్మికులు సాధారణ ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఈ ఆందోళన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని దేవి ప్రసన్న కోరారు.

రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిది

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

విశాలాంధ్ర - కొత్తగూడెం క్రైమ్ : భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత కేవలం న్యాయస్థానాలకు, న్యాయవాదులకు మాత్రమే కాకుండా ప్రతీ పౌరునిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు. సమసమాజ స్థాపన, సమానత్వం, సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ఐ.ఎల్.పీ.ఏ జాతీయ అధ్యక్షురాలు కె.సుజాత చౌదంతి అధ్యక్షతన నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) తెలంగాణ రాష్ట్ర ఐదవ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పాటిల్ వసంత్ మాట్లాడారు. భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాదని, దేశ ప్రజల జీవన విధానాన్ని దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని అన్నారు. దీన్ని ప్రతి భారత పౌరుడు సమగ్రంగా చదవాలని కోరారు. సమాన హక్కులు, మానవగౌరవం, స్వేఛ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రజలందరికీ అందించాలనే సంకల్పంతో రాజ్యాంగం రచించబడిందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పునాదులుగా నిలుస్తున్నాయన్నారు. వాటిని కాపాడే బాధ్యత న్యాయవ్యవస్థతో పాటు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉందని వివరించారు. ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నేటి కాలంలో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని జడ్జి స్పష్టం చేశారు. ఈ దిశగా ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు న్యాయవాదుల మధ్య చర్చకు, ఆలోచనలకు, మార్గదర్శకత్వానికి దోహదపడతాయన్నారు. న్యాయవృత్తిలో నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఈ తరహా సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రాజ్యాంగం, న్యాయస్థానాల విధులు, చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో న్యాయవాదులు గ్రామస్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందని సూచించారు. అలా చేసినప్పుడే నిజమైన న్యాయసమాజం ఆవిష్కృతమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ యూనిట్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ, న్యాయవాదుల హక్కులు, సమస్యలు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

రానున్న రోజుల్లో కూడా ఐ.ఎల్.పీ.ఏ మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టి న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సరిత, న్యాయమూర్తులు కిరణ్ కుమార్ కవిత, రాజేందర్, సుచరిత, రవికుమార్, వినయ్ కుమార్, సూరిరెడ్డి ఎం.రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ఐ.ఎల్.పీ.ఏ తెలంగాణ బాధ్యులు శాంసన్, దేవరాజ్ గౌడ్, లక్ష్మీదేవి, సైనీ నాగేందర్, అదనం కామర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో కొలువుదీరానున్న నూతన పాలకవర్గ

విశాలాంధ్ర, దమ్మపేట :దమ్మపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 22 నుంచి నూతన పాలకవర్గం కొలువుదీరనుంది. ఇటీవల పంచాయతీల్లో మునుపెన్నాడు లేని విధంగా చాలా ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు జరిగాయి. పంచాయితీ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల తర హాలో ప్రచారం, డబ్బు, మద్యం లాంటి ఆర్భాటాలతో గ్రామాలు హోరెత్తాయి. కొన్ని పన్ని పంచాయతీల్లో తీవ్ర పోటీ మధ్య ఉద్రిక్తంగా సాగయి. మండల కేంద్రం దమ్మపేటలో అయితే అధికార విపక్షాల మధ్య ఉత్కంఠ పోరు సాగింది. చాలా ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ మేజర్ పంచాయిలో ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పగడాల రమాదేవి సర్పంచ్ గా విజయం సాధించారు. ఈమె కు మంత్రులు పొంగులేటి

శ్రీనివాసరెడ్డి, ఈ మండలానికి చెందిన తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ల మద్దతు ఆశీర్వాదాలు వున్నాయి. అందుకే మండల కేంద్ర దమ్మపేట మేజర్ పంచాయతీ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఎన్నో ఆశలు చిగురుస్తున్నాయి. కాగా ఎన్నికల్లో తాజాగా విజయం సాధించిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈనెల 22న (సోమవారం) ఉదయం 10:30 గంటలకు అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరిం చనున్నారు. స్థానిక కార్యాలయంలో నిర్వహిం చనున్న తొలి సమావేశంలో సభ్యులందరూ రాజ్యాంగంపై ప్రమాణం చేస్తారు. అనంతరం బాధ్యతల స్వీకరణకు అధికారిక పత్రాలపై సంతకాలు చేయనున్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో పంచాయతీ కార్యాల యాన్ని సుందరంగా తీర్చిదిద్ది ముస్తాబు చేసారు. కార్యాలయానికి రంగులు వేయడంతో పాటు, అవసరమైన చిన్న పాటి మరమ్మతులు, కొత్త ఫర్నిచర్ ఏర్పాటు పనుల్లో సిబ్బంది నిమగ్నమ య్యారు. ఈ వేడుకకు గ్రామ ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని గెలుపొందిన ప్రజాప్రతి నిధులు, పంచాయతీ కార్యదర్శి కోరారు.

సమాచార హక్కు చట్టంపై రెండు రోజుల శిక్షణ పూర్తి

ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

విశాలాంధ్ర - కొత్తగూడెం అర్బన్ : డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (డీఎం సీఆర్ హెచ్ఆర్డీ) ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలను ఐడీఓసీ కార్యాలయలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందికి సమాచార హక్కు చట్టం యొక్క లక్ష్యాలు, ప్రాధాన్యత, చట్టంలోని ముఖ్య నిబంధనలు, పౌరుల హక్కులు, ప్రభుత్వ అధికారుల బాధ్యతలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధానాలు, అప్పీల్స్ ప్రక్రియ తదితర అంశాలపై నిపుణులచే సమగ్ర అవగాహన కల్పించినట్లు చెప్పారు. శిక్షణ కార్యక్రమం రెండో రోజు సందరరేగా సమాచార హక్కు చట్టం అవసరత, పారదర్శకత, బాధ్యతాయుత పాలనలో ఆర్‌టీఐ చట్టం పాత్రపై ప్రత్యేక అవగాహన

కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార హక్కు చట్టం అత్యంత కీలకమని, ప్రజలకు సమయానుకూలంగా సరైన సమాచారం అందించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు చట్టాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని విధి నిర్వహణలో నిబద్ధతతో అమలు చేయాలని ఆయన సూచించారు.

అనంతరం శిక్షణ కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొన్న ఉద్యోగులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వ సేవల నాణ్యతను మెరుగు పరచడంతో పాటు ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ సమా వేశంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ మేనేజర్ ఆనంద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ కొండలరావు, శిక్షకులు మోహన్ కృష్ణతో పాటు వివిధ శాఖలకు చెందినమొత్తం 82మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్‌టెక్‌కు హ్యూలెట్ ప్యాకర్డ్ నుండి టెల్కో సొల్యూషన్స్ కొనుగోలు

నోయిడా: ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ అయిన హెచ్‌సీఎల్‌టెక్, టెలికాం పరిశ్రమలో దాని మార్కెట్-లీడింగ్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తూ హెచ్‌పీఈ టెల్కో సొల్యూషన్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడానికి ఒక ఒప్పందంపై సంతకం చేసింది. 2024లో హెచ్‌పీఈతో మునుపటి లావాదేవీ తర్వాత, హెచ్‌సీఎల్‌టెక్, ఈ కొత్త సముపార్జన ఒప్పందం ద్వారా, పరిశ్రమ-లీడింగ్ మేధో సంపత్తి (ఐపీ), ఉత్పత్తి ఇంజనీరింగ్, ఆర్ అండ్ డీ ప్రతిభను, అగ్రశేణి గ్లోబల్ కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లతో (సీఎస్‌పీలు) క్లయింట్ సంబంధాలను మరింత పొందుతుంది. టెల్కో సొల్యూషన్స్ ప్రపంచవ్యాప్తంగా 200 విస్తరణలలో దాని సొల్యూషన్స్ ద్వారా 1 బిలియన్ కంటే ఎక్కువ పరికరాలకు మద్దతు ఇస్తుంది. ఇది ఆపరేషన్స్ సపోర్ట్ సిస్టమ్స్ (ఓఎస్ఎస్), హోమ్ సబ్‌స్క్రైబర్ సర్వర్ (హెచ్ఎస్ఎస్), 5జీ సబ్‌స్క్రైబర్ డేటా మేనేజ్‌మెంట్ (ఎస్‌డీఎం)లను అధునాతన ఏఐ- నేతృత్వంలోని క్లోజ్డ్-లూప్ నెట్‌వర్క్ ఆటోమేషన్‌తో సజావుగా నెట్‌వర్క్ మానిటైజేషన్ కోసం అనుమతిస్తుంది. టెల్కో సొల్యూషన్స్ గతంలో హెచ్‌పీఈ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ గ్రూప్ (సీటీజీ)లో భాగంగా ఉండేది. దీని నుండి హెచ్‌సీఎల్‌టెక్ 2024లో కొన్ని ఆస్తులను కొనుగోలు చేసింది.

గాంధీ పేరును తొలగించి బిజెపి దేశద్రోహానికి పాల్పడింది..!

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ చౌదరి ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి తుమ్మల

విశాలాంధ్ర బ్యూరో- ఖమ్మం :మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుంచి గాంధీ పేరును మార్చేసిన బిజెపి ప్రభుత్వం దేశ ద్రోహానికి పాల్పడినట్లేనని రాష్ట్ర వ్యవసాయ సహకార జోలి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. శనివారం ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగళ్ల దీపక్ చౌదరి పదవి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగళ్ళ దీపక్ చౌదరి నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్త అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణలతో కలిసి ఆయన దీపక్ చౌదరిని ఘనంగా శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని పార్టీకి నాయకత్వం వహించే జిల్లా నగర అధ్యక్షులు పార్టీలోని అందర్నీ కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తుపాకీ తూటాలకు బలై హే రామ్ అంటూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క గ్రామ పంచాయతీ లో బీజేపీ నీ గెలిపించకుండా తీర్పు ఇచ్చిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు, తెలుపుతున్నాను అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి పదవిలో ఉంటూ కాంగ్రెస్ కు నష్టం చేసే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు, అన్నారు..సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు మద్దతుగా పంచాయితీ ఫలితాలు వచ్చాయన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ పెద్దల సూచనలతో పార్టీని అభివృద్ధి పథ్యంలో నడిపిస్తామని అన్నారు. అదేవిధంగా సన్మాన గ్రహీత నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి ముఖ్యమంత్రికి పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ప్రమాణ స్వీకారోత్సవానికి నగరం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్ని స్థాయిల్లో నీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు మంత్రి తుమ్మల తో పాటు పార్టీ అధినాయకత్వం ఆదేశించిన ప్రకారంగా శక్తి వంచన లేకుండా పని చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గస్థాయి ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు కార్పొరేషన్ కార్పొరేటర్లు డివిజనసాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

మూఢనమ్మకాలను పారదోలుతేనే సమాజ అభివృద్ధి

ప్రిన్సిపాల్ విజయ్ కుమారి తాసిల్దార్ రమేష్

విశాలాంధ్ర కారేపల్లి: పర్యావరణాన్ని కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయకుమారి,తాసిల్దార్ రమేష్ అన్నారు. పేరేపల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి విద్యార్థులతో ఎన్ ఎస్ఎస్ శీతాకాలపు ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని అంతే స్థాయిలో పర్యావరణాన్ని కూడా కాపాడాలని కోరారు.మూఢనమ్మకాలను సమాజం నుండి పారదోలుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అలాగే కుటుంబంలో బడి మానేసిన విద్యార్థులును పాఠశాలలకు పంపాలన్నారు. ఇలాంటి మద్యపానం చేయకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ ను నిరోధించాలని సూచించారు. పేరుపల్లి గ్రామంలో 7 రోజుల పాటు పై విషయాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పేరుపల్లి నూతన సర్పంచ్ బానోతు పద్మావతి, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ అధికారి పి. సుధారాణి,తమ్మిశెట్టి శ్రీనివాస్ ఎంపీఓ రవీంద్రనాద్,సెక్రటరీ సురేష్,వార్డు సభ్యులు బానోతు వీరభద్రం, అనిల్,దుర్గాప్రసాద్, యాకయ్య,లక్ష్మణ్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు ముక్కోటి ఏకాదశి ఉత్సవాల ఆహ్వానం

విశాలాంధ్ర -ఖమ్మం : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్ ఈరోజు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర గారిని మర్యాదపూర్వకంగా కలిసి, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అధికారికంగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజలలో భక్తి, శ్రద్ధ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా, ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోపాభుయిష్టంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ

ప్రచారం ఆర్భాటమే తప్ప సౌకర్యాలు నిల్

విశాలాంధ్ర -ఖమ్మం : విద్యార్థులకు వసతులు కల్పనలో జిల్లా విద్యాశాఖ విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామక ష?స్థానిక పేర్కొన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష? మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ప్రచారం ఆరాటేమే తప్ప సౌకర్యాలు కల్పించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం లోపాలు ఉన్నట్లు కనబడుతున్నాయన్నారు. సైన్స్ ఫెయిర్ వీక్షించేందుకు వచ్చిన విద్యార్థులకు వసతులు కల్పన తీవ్ర ఇబ్బందిగా మారింది అన్నారు . సైన్స్ పేరు కార్యక్రమం మొక్కుబడి కార్యక్రమంగా విద్యాశాఖ నిర్వహిస్తుందని ,విద్యార్థులు ఆయా పాఠశాలలో నుంచి పరిమితికి మించి ఎక్కించి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి తీసుకొచ్చారన్నారు .తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో విద్యార్థులు ట్రాలీ ఆటోలో ఎక్కించడం వలన ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఆయా కుటుంబాలు నష్టపోయే ప్రమాదం ఉంది కావున విద్యార్థులకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయాలని, సౌకర్యాలు లేమితో నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది .సైన్స్ ఫెయిర్ పై మీరు దృష్టి సారించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి శివ నాయక్ గోపి పవన్ నరేందర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చందమామ పోయి 'సెల్ ఫోన్ మామ' వచ్చాడు

మందమర్రి జీ.ఎమ్. రాధాకృష్ణ

విశాలాంధ్ర ప్రతినిధి - మంచిర్యాల జిల్లా: చిన్నపిల్లలకు చందమామను చూపిస్తూ అన్నం తినిపించే ఆత్మీయమైన రోజులు పోయి, సెల్ ఫోన్ చూపిస్తూ ఏడ్పు మాన్పించే రోజులు రావడం దురదృష్టకరమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. శనివారం సింగరేణి ఆవిరావే వేడుకల్లో భాగంగా కేకే-1 డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన వెల్ బేబీ షో ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ, సెల్ ఫోన్ల అతి వినియోగం పిల్లల్లో ఉండే సహజ జ్ఞాన తృష్ణను హరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు ప్రక ృతిని గమనిస్తూ, పరిసరాలను పరిచయం చేసుకుంటూ పెరగాలి. అది వారి మానసిక వికాసానికి ఎంతో మేలు చేస్తుంది. తల్లిదండ్రులు ఈ దిశగా ఆలోచించి పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచాలి అని ఆయన హితవు పలికారు. అనంతరం ఏరియా హాస్పిటల్ డీవైసీఎమ్ఓ డాక్టర్ మధు, మెడికల్ సూపరిండెంట్ కె. నాగేశ్వర్ రావు, పీడియాట్రిషియన్ డాక్టర్ శైలజలు పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కేవలం శారీరక ఎదుగుదల మాత్రమే కాకుండా, మానసిక వికాసం కూడా ముఖ్యమని వారు స్పష్టం చేశారు. ఈ పోటీల్లో సుమారు 40 మంది చిన్నారులు పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 23న సింగరేణి ఆవిరావే దినోత్సవం సందర్భంగా జీఎమ్ కార్యాలయంలో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సేవ అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ డీజీఎమ్ అశోక్, ఏఐటీయూసీ సెక్రటరీ సత్యనారాయణ, పర్సనల్ అధికారి శంకర్, డాక్టర్ శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

మోడీ..బాబు.. రేవంత్‌రెడ్డిల వ్యూహం

హైదరాబాదు కేంద్ర పాలిత ప్రాంతంగా ..దేశ రెండో రాజధానిగా చేసే కుట్ర

విశాలాంధ్ర -ఏదులాపురం మున్సిపాలిటీ : హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతంగా దేశానికి రెండవ రాజధానిగా మార్చేందుకు ప్రధాని మోడీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువ రచన చేస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు బత్తుల సోమయ్య ఆరోపించారు. ఏదోలాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో శనివారం కుక్క సత్యం అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బత్తుల సోమయ్య మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాల పాటు కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరాన్ని మనకు కాకుండా చేసే కుట్ర సంకేతాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు .తెలంగాణ ప్రజలు అప్రపంతంగా ఉండాలని , వీటిని తిప్పి కొట్టేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ఈ అంశంపై బత్తుల సోమయ్య తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా ప్రకటించారు.జి హెచ్ ఎం సి పరిధి విస్తరింప చేసే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట ఉన్న 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం ,ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్ల ఉన్న జిహెచ్ఎంసి ను 2000కు పైగా చదరపు కిలో మీటర్ల విస్తీర?ం చేస్తున్నారన్నారు.ఈ కుట్రలను , కుతంత్రాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు పాలకుర్తి కృష?, తునికిపాటి చారి, జంపాని అంజయ్య అంగడి బిక్షం, అంబాల రామారావు, బాలికొండ పాపయ్య, వల్లోజు వెంకన్న, కాలింగ్ గురవయ్య, పడిత్యా రాజేష్ నాయక్, వడ్డేబోయిన వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, నేలపట్ల వీరబాబు, రామ్మూర్తి నాయక్, బిక్షమా చారి, మంగి లాల్, క ృష?మాచారి, సీతమ్మ, బోనగిరి నరసింహారావు, జయమ్మ, మేరే నాగయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

డ్రైవర్‌కు గాయాలు

నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

శోకసంద్రమైన గిద్దవారిగూడెం

విశాలాంధ్ర - కారేపల్లి: కారేపల్లి మండల పరిధిలోని గిద్దెవారిగూడెంకు చెందిన రైతు కదారి ఉపేందర్ రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.గిద్దెవారిగూడెం గ్రామానికి చెందిన రైతు కదారి ఉపేందర్ (54)శుక్రవారం వరంగల్ వెళ్లి తన పత్తిని అమ్ముకొని బొలెరో వాహనంలో రాత్రి తిరిగి స్వగ్రామం వస్తున్న క్రమంలో మహబూబాబాద్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుండి ట్రాలీ ఢీకొట్టడంతో డ్రైవర్ ప్రక్కనే కూర్చున్న కదారి ఉపేందర్ కు ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మ ృతి చెందారు. డ్రైవర్ కు గాయాలు కావడంతో రోడ్డుపై ఉన్న ప్రయాణికులు వెంటనే అతడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య,ఇద్దరు వివాహితులైన కూతుర్లు ఉన్నారు. ఉపేందర్ గతంలో గ్రామ ఉపసర్పంచిగా పనిచేశారు.ప్రస్తుతం వ్యవసాయం చేస్తూనే,కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.ఉపేందర్ మరణవార్త తెలియగానే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఉపేందర్ పార్థివ దేహంపై కాంగ్రెస్ జెండాను కప్పి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉపేందర్ కుటుంబానికి తాను, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నిత్యం గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే రైతు ఉపేందర్ మ ృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.చూసిన ప్రతి ఒక్కరు కన్నీటి అంతమయ్యారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల,మాజీ ఎంపీపీ బానోత్ దేవలనాయక్, నాయకులు బానోతు రామమూర్తి,అడ్డగోడ ఐలయ్య,న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు,పెద్దబోయిన ఉమా శంకర్,గ్రామ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు,కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్, స్థానిక నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన తుమ్మల

విశాలాంధ్ర -ఖమ్మం : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో నిర్మాణం పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను గౌరవ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఈరోజు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను, నిర్మాణ పనుల పురోగతిని, ఎదురవుతున్న సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలను సంబంధిత అధికారుల నుండి మంత్రి వివరంగా తెలుసుకున్నారు. ఈ డబుల్ బెడ్రూం ఇండ్లు పేద ప్రజల అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమంలో భాగమని పేర్కొన్న మంత్రి గారు, పనులు ఆలస్యం కావడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితి పునరావ ృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని, అలాగే ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ గారిని తక్షణమే ఈ అసంపూర్తి డబుల్ బెడ్రూం ఇండ్లను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఉన్న లోపాలు, నిధుల సమస్యలు, కాంట్రాక్టర్ సంబంధిత అంశాలు తదితర విషయాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ గారితో చర్చించి తగు నిరయాలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, అవసరమైన చోట అదనపు నిధులు, సాంకేతిక సహాయం లేదా పరిపాలనా అనుమతులు అవసరమైతే వెంటనే ప్రభుత్వం ద ృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని మంత్రి గారు సూచించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి గారు అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా మంత్రి గారు భరోసా ఇచ్చారు.

రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

విశాలాంధ్ర ప్రతినిధి - మంచిర్యాల జిల్లా: రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, రవాణా శాఖ, రోడ్ల భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డి.జి.పి. మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కానరేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.టి.సి., రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా క ృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు, ఇన్రాస్ట్రక్చర్ అభివ ృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాల వల్ల రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలనుపాటించేలాచర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో ప్రమాద ప్రాం తాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రతా నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, కొత్త సంవత్సర వేడుకలు ద ృష్ట్యా డిసెంబర్ 31 రోజున స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సీనియర్ అకౌంటెంట్‌గా ఎంపికైన గడ్డమీది లెనిన్ కుమార్

విశాలాంధ్ర -ఖమ్మం : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన గడ్డిమీది లేనిన్ కుమార్ సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక అయ్యారు. గడ్డిమీది లెనిన్ కుమార్ ప్రస్తుతం గ్రూప్ 4 అధికారి జూనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వ హిస్తున్నారు. గతంలో కారేపల్లిలో ఫారెస్ట్ బీట్ అధి కారిగా విధులు నిర్వహించారు. ఫారెస్ట్ బీట్ అధికా రిగా గ్రూప్ 4 జూనియర్ అకౌంటెంట్ గా పరీక్షల్లో ఎంపికైన లెనిన్ కుమార్ నేడు గ్రూప్ 3 ఫలితాల్లో ఉత్తీర?త సాధించి, సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక కావడం జరిగింది.

ఆలయానికి విరాళం

పెనుబల్లి- విశాలాంధ్ర : పెనుబల్లి మండలం వంగ ముత్యాల బంజర్ లో పునర్నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామ చంద్ర ఆలయ నిర్మాణానికి బంగారు భూమి డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంగా రవిశంకర్ రూ.2.లక్షలు విరాళం అందజేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వతం గంగులు, గంధం దుర్గయ్య ,కిన్నెర ప్రసాద్ ,చార్ల సారయ్య ,పస్తం సంజీవ, కిన్నెర బాలాజీ, పర్తం సంజీవ, మోటం సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల అభినందన సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

నియోజకవర్గంలో ఫ్యాక్షన్ పాలన సాగుతోంది

విశాలాంధ్ర -సత్తుపల్లి: నియోజకవర్గంలో ఫ్యాక్షన్ పాలన సాగుతోందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. సత్తుపల్లి ,వేంసూరు మండలాల్లో భారత రాష్ట్ర సమితి బలపరచగా గెలిచిన సర్పంచులను శనివారం సత్తుపల్లి లో జరిగిన సభలో అభినందించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ గెలిచిన సర్పంచిలు అందరూ రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవకులుగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ వ్యవస్థ కుళ్ళి పోయిందని ఆ వ్యవస్థను మళ్ళీ బలోపేతం

చేయడం మనందరి బాధ్యత అన్నారు. నియోజకవర్గంలో 85 పంచాయతీల్లో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులు పోటీ చేయగా 41 గ్రామపంచాయతీలో అభ్యర్థులు విజయం సాధించినట్లు సండ్ర స్పష్టం చేశారు. రెబల్ అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన వారిని కూడా తమ ఖాతాలో చూపటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలనంటే ఇదేనా అంటూ సండ్ర ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయోత్సాహంతో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి విజయం సాధించేందుకు క ృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు బొడ్డు శివ బాబు, బుగ్గపాడు సర్పంచి బొడ్డు రోజా లక్ష్మి, మోరంపూడి ప్రసాద్ మోరంపూడి ప్రభాకర్, దుద్దెపూడి సర్పంచి మోరంపూడి శ్రీధర్ ,పగుట్ల వెంకటేశ్వరరావు, కిష్టాపురం సర్పంచి భాను ప్రకాష్, కిష్టారం మాజీ ఎంపీటీసీ రాజు సత్తుపల్లి వేంసూరు మండలాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ తుమ్మలపల్లి శ్రీహరి

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర -సత్తుపల్లి: డిసెంబర్ 31, సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి ఎస్ హెచ్ ఓ తుమ్మలపల్లి శ్రీహరి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శ్రీహరి మాట్లాడుతూ కోడి పందేలనిర్వహణ, జూదం శిబిరాల ఏర్పాటు, కోళ్ల పందాల నిర్వహణ సందర్భంగా కోళ్లకు కత్తులు కట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పోలీస్ స్టేషన్ నందు వారిపై ప్రత్యేక నిఘా షీట్లు ఓపెన్ చేయడంతో పాటు వారిని బైండోవర్ చేస్తామని తెలిపారు. అలాగే రానున్న పండుగల వేళ సెలవులు ఉన్నందున దూర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమా చారం ఇవ్వడంతోపాటు ఇండ్లలో విలువైన ఆభరణాలు పెట్టకుండా పగడ్బందీగా తాళాలు వేసి సరైనజాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గురుకులాల సమయసారనినీ త్వరలో మార్పిస్తాం : ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

విశాలాంధ్ర- ఖమ్మం : ఖమ్మం : ఎస్ఎఫ్ఎస్ బల్లేపల్లిలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ కార్యక్రమం ప్రారంభానికి అతిథిగా వచ్చిన సింగల్ శ్రీపాల్ రెడ్డి కి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు . సైన్స్ ఫెయిర్ ప్రారంభ అనంతరం ఖమ్మం లోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు . పాఠశాల ప్రిన్సిపాల్ తుమ్మల దుర్గా నాయకత్వంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీశ్రీపాల్ రెడ్డి గురుకుల సాంప్రదాయం ప్రకారంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ముఖ్యంగా సమయసారని మార్చడం కోసం త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు . అదేవిధంగా ఉపాధ్యాయులు తరగతి గదికే పరిమితం కావాలని బోధనేతర పనులకు ఉపాధ్యాయులకు సంబంధం ఉండకూడదని వారు కోరారు . జీరో వన్ జీరో ద్వారా వేతనాలు ఇప్పిస్తామని హాస్టళ్లకు కేర్ టేకర్లను నియమించేందుకు కృషి చేస్తానని వారు పేర్కొన్నారు . వారి వెంట పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు , మాజీ అధ్యక్షులు వై వి ఇతర నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు , రెబ్బ శ్రీనివాసరావు , లింగం సతీష్ , జ సోమల పెన్షనర్ల సంఘం నాయకులు కందుల వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మల విజయదుర్గ , ఉపాధ్యాయులు కిరణ్మయి , సుమతి , జ్యోతి లు పాల్గొన్నారు .

దుబాయ్‌లో క్రిస్మస్ రుచులు

ముంబయి: క్రిస్మస్ వేడుకలకు దుబాయ్ సిద్ధమైంది. ఈ పండుగ కోసం నగరంలోని అత్యుత్తమ హోటళ్లు కూడా సిద్ధమయ్యాయి. క్లాసిక్ క్రిస్మస్ బ్రంచ్‌ల నుండి కళాత్మక క్యూరేటెడ్ పండుగ బఫేల వరకు, ఈ సెలవు సీజన్‌లో దుబాయ్‌లో క్రిస్మస్ నిజమైన రుచులను మీరు ఆస్వాదించగల కొన్ని ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. సెయింట్ రెగిస్ డౌన్‌టౌన్ దుబాయ్‌లో బస్తా!, గినోరి టెర్రస్‌లో పండుగ ఇటాలియన్ వేడుకలు: డిసెంబర్ 4 నుండి 30 వరకు, బస్తా! పాస్తాలు, రోస్టెడ్ మీట్, పండుగ స్పెషల్స్ వంటి రోజువారీ అ లా కార్టే ఇటాలియన్ రుచులను అందిస్తుంది. బస్తా ! గినోరి టెర్రస్‌లో క్రిస్మస్ బ్రంచ్‌ను ఆస్వాదించవచ్చు. ఇందులో లైవ్ స్టేషన్లు, ఇటాలియన్ క్లాసిక్‌లు కూడా లభ్యమవుతాయి. రాయల్ మన్సోర్ మర్రాకేష్ విషయంలో లా గ్యాస్ట్రోనమీ లా గ్రాండే టేబుల్ మారోకైన్‌లో నక్షత్రాల కింద భోజనం, లా గ్రాండే బ్రాస్సేరీలో ఫ్రెంచ్ క్లాసిక్‌లను ఆస్వాదించండి లేదా సెసామోలో ఇటాలియన్‌ను ఆస్వాదించవచ్చు. సీల్ దుబాయ్ మెరీనాలో ఈస్ట్ 14లో క్రిస్మస్ ఈవ్ డిన్నర్, పలాజ్జో వెర్సేస్ దుబాయ్‌లో క్రిస్మస్ ఈవ్, క్రిస్మస్ డే గియార్డినోలో విందు, అర్మానీ హోటల్‌లో అర్మానీ/మెడిటెర్రేనియోలో క్రిస్మస్ ఈవ్ బఫే, రిక్సోస్ ప్రీమియం సాదియత్ఐల్యాండ్‌లో క్రిస్మస్ఈవ్ డిన్నర్, క్రిస్మస్ డే బ్రంచ్ ఆస్వాదించవచ్చు.